ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారము, మార్చి 10, 2010

13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- III నంబరు --5

శక సంవత్సరము – 1931, ఫాల్గుణం – 19

**WEDNESDAY, THE 10th MARCH, 2010**

**13 L.A. IV SESSION, VOL—III No. - 5**

**19 - Phalgun, 1931 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**

**(4వ సమావేశము : 17 వ రోజు)**

**బుధవారము, మార్చి 10, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

# విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

ప్రశ్న నెం.163 (1837) (కొనసాగింపు)

5. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

ప్రశ్న నెం.163 (1837) (కొనసాగింపు)

6. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

7. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

ప్రశ్న నెం.163 (1837) (కొనసాగింపు)

8. వివరణ

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పరిస్థితిపై ముఖ్యమంత్రి తరపున భారీ, మధ్య తరహా నీటిపారుదల శాఖామాత్యులు చేయు వివరణ

--------

**(Mr Speaker in the Chair)**

....

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR.SPEAKER: Adjournment Motion given notice by Sri Erraballi Dayakar Rao garu and others regarding non-issuance of hall tickets to students due to loss of attendance on account of agitations and bundhs is disallowed.

Adjournment Motion given notice by Smt. Vanga Geetha garu and others regarding non-issuance of hall tickets to students due to shortage of attendance is disallowed.

Adjournment Motion given notice by Sri G. Mallesh garu and others regarding the loss of academic year to Intermediate students because of non-issuance of hall tickets due to lack of 60% attendance is disallowed.

Adjournment Motion given notice by Sri G. Kishan Reddy garu regarding the suicides, migration and hardships of rural artisans is disallowed.

Adjournment Motion given notice by Sri Julakanti Ranga Reddy garu regarding the problems of building construction workers and their welfare measures is disallowed.

Now, let us go on to Question Hour.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావుగారు(పాలకుర్తి), శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్(పిఠాపురం), శ్రీ డి.నరేంద్ర కుమార్(పొన్నూరు), శ్రీ ఎం.నర్సింహులు(తుంగతుర్తి) వారి స్థానాల వద్ద నిలబడి తాము ఇచ్చిన అడ్జార్న్‌మెంట్ మోషన్లపై చర్చకు అనుమతించాలని గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు)

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు : విద్యార్థులకు హాల్-టికెట్స్ ఇవ్వడం లేదు సార్.. విద్యార్థులు ఎగ్జామ్స్ రాయడం లేదు సార్..

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ : సార్.. చాలా మంది పేద వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నారు సార్.. డైరెక్షన్స్ ఇప్పించి విద్యార్థులకు హాల్-టికెట్స్ ఇప్పించండి సార్..

MR. SPEAKER: Please resume your seats.

(INTERRUPTIONS)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## నల్గొండ జిల్లాలో ఎస్.ఎల్.బి.సి. నుండి వరద నీటి కాలువ

ప్రశ్న నెం.161 (1576)

SRI JULAKANTI RANGA REDDY (MIRYALAGUDA)- Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

a) whether it is a fact that construction of flood flow canal from S.L.B.C. has abruptly been stopped in Nalgonda District and if so, the reasons therefor;
b) whether the Government will consider to expedite completing the same in view of its long pendency; and
c) the present stage of the construction and the amount and time required for completion of the balance work?

MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALLA LAKSHMAIAH):

a) No, Sir.
b) Does not arise
c) The work of Low Level Canal is almost completed upto Km. 27.000 and form Km. 27.000 to Km. 63.000 including distributary system approximately 96% is completed. Further, the Low Level Canal from Km. 63.000 to Km. 85,300 (Tail end) including Distributary system and construction of Pumping Station is in progress.

   The work is scheduled to be completed by Kharif 2011 for which Rs. 95.13 crore (approximately) is required.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

(INTERRUTPTIONS CONTINUED)

MR. SPEAKER: Please resume your seats. Let us go on to Question Hour. You come in some other way. I will allow.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు సార్..

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా..

MR. SPEAKER: Please meet the Minister in Tea Break. He will sort it out.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావుగారు, శ్రీమతి వంగా గీత విశ్వనాద్, శ్రీ డి.నరేంద్ర కుమార్, శ్రీ ఎం.నర్సింహులు వారి స్థానాలలో నిలబడటం వలన సభకు అంతరాయం కలిగింది, సదరు అంతరాయం వలన గౌరవ సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డిగారు తమ స్థానంలో నిలచి మాట్లాడుటకు ప్రయత్నించసాగారు)

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకర్ ః అడ్జార్న్‌మెంట్ మోషన్లో చేప్పేదేమి ఉండదు. టీ బ్రేక్‌లో ఒకసారి కలవండి, He will sort it out. Please express your concern to him. రంగారెడ్డి గారూ..

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః మీరు కొంచెం చెప్పండి సార్.. హాల్-టికెక్స్ దొరకకపోవడం వలన విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు సార్.. మంత్రిగారిని చెప్పమనండి సార్..

MR. SPEAKER: Yes. Rangareddy garu.. I am going to the next Question:

శ్రీ జూలకంటి రంగారావు ః అంతరాయం లేకపోతే నేను మాట్లాడతాను సార్..

MR. SPEAKER: You carry on your duty. I have given you mike. Use your mike or resume your seat.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ః విద్యార్థులతో అడుకోవద్దు సార్.. విద్యార్థులు ఉద్యమాలకు వెళ్లడం వల్ల వాళ్లకు హాల్-టికెట్లు ఇవ్వడం లేదు. విద్యార్థుల జీవితాలను దృష్టిలో పెట్టుకొని హాల్ టికెట్స్ ఇవ్వమని చెప్పండి సార్..

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః రాజకీయాలు కాదు సార్.. విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం సార్.. ఒక్క అవకాశమివ్వండి సార్..

(అంతరాయం కొనసాగడం వలన గౌరవ సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డిగారు తమ స్థానంలో నిలచి మాట్లాడుటకు ప్రయత్నించసాగారు)

MR. SPEAKER: You meet the Minister in Tea Break. What he has to say he will say. I request you kindly resume your seats.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః హాల్ టికెట్స్ ఇప్పిస్తామని మీరు చెప్పినా కూర్చుంటాం సార్..

MR. SPEAKER: I request you to kindly resume your seats.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ః విద్యార్థుల జీవితాలకు సంబంధించిన విషయం సార్.. మీరు మంత్రిగారికి ఆదేశాలిచ్చి, మంత్రిగారి ద్వారా హాల్-టికెట్స్ ఇప్పించమని చెప్పండి సార్..

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః మంత్రిగారిని ఒక్క మాట మాట్లాడమని చెప్పండి సార్.. ఒక్క మాట చెప్పమనండి సార్.. విద్యార్థుల జీవితాలు ఖరాబౌతాయి సార్..

MR. SPEAKER: Pleasure resume your seat. టీ బ్రేక్‌లో మంత్రిగారిని కలవండి. Minister will sort it out.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : ఈలోపు ఎగ్జామ్ అయిపోదుంది సార్.. ఎగ్జాం అయిపోయిన తరువాత ప్రయోజనం ఏముంటుంది.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : చిన్నదానికి పెద్దదానికి విద్యార్థులను వేదిస్తున్నారు సార్..

MR. SPEAKER: Please resume your seat.

Ranga Reddy garu, I have given you mike. What can I do?

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సభ్యులు కూర్చోకుండా నేను ఎట్లా మాట్లాడమంటారు సార్?

MR. SPEAKER: They resume seats. You carry on. You start your Question.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : హాల్ టికెట్స్ రాలేదని ఆందోళన చెందుతున్నారు. హాల్ టికెట్స్ ఇప్పించమని మంత్రిగారికి చెప్పండి సార్..

MR. SPEAKER: Please meet the Minister in Tea Break. He will sort it out. You can't go on like this. Every day you are deviating from the procedure. We can't do like this. Please resume your seat. Yes Ranga Reddy garu.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సభ్యులు కూర్చోకుండా నేను ఎట్లా మాట్లాడమంటారు సార్?

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : హాల్ టికెట్స్ ఇప్పించమని మంత్రిగారికి చెప్పండి సార్..

MR. SPEAKER: In Tea Break you go and meet the Minister.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : అన్ని నియోజక వర్గాలలో విద్యార్థులున్నారు సార్.. ఒక నిమిషం సార్.. మంత్రిగారు మాట్లడటానికి రెడీగా ఉన్నారు సార్..

(INTERRUPTIONS)

MR. SPEAKER: Every day, you are making this habit of disturbing the House. This is not proper. This is not proper.

(INTERRUPTIONS)

మనకు ప్రొసీజర్స్ ఉన్నాయ్.. రూల్స్ ఉనాయ్.. అన్ని ఉన్నప్పటికీ.. every day you are violating. It is not proper. Let us not waste valuable time. I request you to resume your seats. Let us go on to Question Hour. Yes. Ranga Reddy garu.

(At that juncture, Sri J. Ranga Reddy was making gestures towards the Hon'ble Speaker meaning to bring the House in order so that he would be able to speak)

MR. SPEAKER: I have given you mike. Please use the mike.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : ఒక్క మాట మంత్రిగారి చేత చెప్పించండి సార్.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Six or seven Adjournment Motions are being given every day. 6,7 అడ్జార్న్‌మెంట్ మోషన్స్ ఉన్నప్పుడు ఒక్కొక్క మంత్రి సమాధానం చెప్పాలంటే ఎట్లాగండి. It is not proper. Yes Ranga Reddyg garu

ఉ.9.10

(INTERRUPTIONS)

MR.SPEAKER: We are going to the next question. I cannot help it.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: సార్, నేను బాధ్యుడినా?

MR.SPEAKER: You ask whatever you want. Your mike is on. మీకు మైకు ఉన్నది. మీరు మాట్లాడండి.

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: In Tea Break you sit down with the Minister and get the issue sorted out అని క్లియర్ డైరెక్షన్ ఇచ్చాను.

(టి.డి.పి సభ్యులు ఓ.కె సార్ అని కూర్చున్నారు)

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, నల్గొంగ జిల్లా కరవు జిల్లా. వెనుకబడిన ప్రాంతాలకు త్రాగునీరు, సాగునీరు అందించాలన్న ఉద్దేశ్యంతో 2004 సంవత్సరంలో SLBC వరద కాల్వను ప్రారంభించడం జరిగింది. ప్రాజెక్టు కాస్టు రూ.2,813 కోట్లు అవుతాయని అంచనా వేశారు. వరద కాలువ 85 కిలో మీటర్ల పొడవు ఉంటుంది. పద్నాలుగు మండలాలలో యాభై వేల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు 212 గ్రామాలకు త్రాగునీరు అందించే ఉద్దేశ్యంతో ఈ ప్రాజెక్టును శాంక్షన్ చేయడం జరిగింది. మూడు నియోజక వర్గాలైన మిర్యాలగూడ, నాగార్జునసాగర్, నల్గొండలోని కొన్ని గ్రామాలకు త్రాగునీరు, సాగునీరు అందించే కార్యక్రమం. అయితే, AMRPలో అంతర్భాగంగా 2009-2010 నాటికి 5,693 కోట్ల రూపాయలంటే అన్ని కలిపి అంటే వరద కాల్వలు, టన్నెలు, ఉదయ సముద్రం ప్రాజెక్టులతో కలిపి 5,6.93 కోట్లు అవుతుందని అంచనా వేయడం జరిగింది. నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో 572 ఫీట్ల వాటర్ లెవల్ ఉన్నప్పుడు పెదమూరు దగ్గర పుట్టిచెలిమి అనే గ్రామం వద్ద ఫ్లో అవుతుంది. అంటే నీరు బాగా ఉన్నప్పుడు మూడు మాసాల వరకు నీరు వరద కాల్వల నుంచి పోవడం జరుగుతుంది. మూడు టి.యం.సిల నీరు యాభై వేల ఎకరాలకు ఇవ్వాలన్నది వారి ఉద్దేశ్యం. అయితే, వాటర్ లెవల్ తగ్గినప్పుడు అక్కడి నుంచి లిఫ్టు ద్వారా నీళ్లు తీసుకోవాలన్నది స్కీమ్ ఉద్దేశ్యం. దీనిని మూడు కంపెనీలకు ఇచ్చారు. వారు ఎవరు కూడా పనులు చేయడం లేదు. ఇప్పటి వరకు 27 కిలో మీటర్లు మాత్రమే పనులు చేశారు, అక్కడక్కడ మళ్లీ కొన్ని కిలోమీటర్లు మెయిన్ కెనాల్ తవ్వడం జరిగింది. మిగతా పిల్ల కాల్వల పని జరగలేదు. ముఖ్యంగా పంపింగ్ చేయడానికి (లిఫ్టు) చేసే మోటర్లు గాని ఇతర పరికరాలు గాని ఇంకా ఫిట్ చేయలేదు, అక్కడ ఏ మాత్రం పని జరగడం లేదు. 2009 సంవత్సరం నాటికే పనులు పూర్తి చేస్తామని చెప్పారు. కాని ఇప్పటి వరకు సగం డబ్బులు ఖర్చు చేయలేదు,

సగం పనులు కూడా పూర్తి కాలేదు. ఎప్పటివరకు ఈ పని పూర్తి చేస్తారని రైతాంగమంతా చాలా ఆందోళనగా ఉన్నారు. 2010-2011 బడ్జెట్‌లో రూ.419.63 కోట్లు సంబంధిత పనుల కొరకు కేటాయించారు. దీంట్లో రూ.150 కోట్లు పాత బకాయిలున్నాయి. టన్నల్ పనులు చేసే వారికి వంద కోట్లు, ఇతర పనులు చేసేవారికి యాభై కోట్లు బకాయిలే ఉన్నారు. రూ.150 కోట్లు పాత బకాయిలకు చెల్లించగా మిగిలిన డబ్బుతో ప్రాజెక్టులను ఎట్లా పూర్తి చేస్తారు, వరద కాల్వకు ఎంత డబ్బును కేటాయిస్తున్నారు? ప్రత్యేకంగా వరద కాల్వకు ఇంత డబ్బును కేటాయిస్తున్నామని మాత్రం ఎక్కడా పేర్కొనలేదు. ఇది చాలా ముఖ్యమైన ప్రాజెక్టు కాబట్టి ఈ ప్రాజెక్టును, మిగతా మెయిన్ కెనాల్ పనులు, కాల్వల పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు. వరద కాల్వలకు ప్రత్యేకంగా బడ్జెట్‌లో ఎంత కేటాయిస్తున్నారనేది తెలియజేయాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః అధ్యక్షా, 2009 సంవత్సరం నాటికే వరద కాల్వలను పూర్తి చేస్తామని చెప్పారు. కాని, ఇప్పటి వరకు నిధులు కేటాయించ లేదు, పనులు పూర్తి కాలేదు. ప్రభుత్వం వారు మాటలు చెప్పేదానికంటే నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలన్నది మా అభిప్రాయం. 2009 నాటికి పూర్తి చేస్తామని చెప్పిన పనులను మంత్రిగారు 2011 సంవత్సరం నాటికి పూర్తి చేస్తామని ఇప్పుడు చెబుతున్నారు. ప్రాజెక్టులు పూర్తి చేయడానికి సరిపోయే నిధులను కేటాయించారా లేదా అనేది మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, లో లెవల్ కెనాల్‌కు సంబంధించిన ప్రశ్న మీద అడిగిన వివరాలు ఏమిటంటే ఇప్పటివరకు NON-EBC వర్క్స్‌లో 27 కిలో మీటర్లు, మొత్తం వ్యాల్యూ ఆఫ్ వర్క్ 41.99 కోట్లు అయితే పూర్తి స్థాయిలో నూటికి నూరు శాతం పూర్తయింది. ప్యాకేజ్ 81 లో 70.87 కోట్లు అయితే 68.15 కోట్లు కేవలం 2 కోట్ల 72 లక్షల పనులు మిగిలున్నాయి. ప్యాకేజ్ 110 లో 34 కోట్ల పనికి 15 కోట్ల 38 లక్షలు ఖర్చు అయింది. ఇంకా 18 కోట్ల 62 లక్షల పని మిగిలి ఉన్నది.

ఎలక్ట్రో మెకానికల్ పంపింగ్ స్టేషన్ కోసం పంపింగ్ వచ్చిన తర్వాత పేమెంట్ ఇచ్చే అవకాశం ఉంది. మొత్తం 95 కోట్ల రూపాయలు సంబంధిత ప్రాజెక్టు గురించి ఖర్చు పెట్టాల్సిన అవసరమున్నది. దీని గురించి మొత్తం 254 కోట్ల 95 లక్షలకు గాను 159 కోట్ల 82 లక్షల రూపాయలు ఇప్పటికే ఖర్చు చేయడం జరిగింది. మెయిన్ కెనాల్ 85.3 కిలో మీటర్లకు గాను 83.4 కిలో మీటర్లు అంటే కేవలం 1.90 కిలో మీటర్లు మాత్రమే పూర్తి చేయాల్సి వుంది.

అదే విధంగా, డిస్ట్రిబ్యూటీస్‌లో 235 కిలో మీటర్లకు గాను 190 కిలో మీటర్లు పూర్తి చేసి దాదాపు 30 వేల ఎకరాల ఆయకట్టుకు ఫీల్డ్ ఛానల్స్ పూర్తి చేయడం జరిగింది. ఇందులో స్ట్రక్చర్స్ ఏవైతే ఉన్నాయో 123 స్ట్రక్చర్లకు గాను 98 పూర్తి చేయడం జరిగింది. ఇంకా 25 పూర్తి చేయాల్సి ఉంది. అట్లాగే, మిగతా స్ట్రక్చర్లు కూడా పురోగతిలో ఉన్నాయి. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని 2011 నాటికి పూర్తి స్థాయిలో వరద కాలువ మరియు ఎత్తిపోతలు రెండూ కలిసున్న ప్రాజెక్టుగా యాభై వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం తప్పనిసరిగా ప్రభుత్వం గుర్తిస్తున్నది.

అదే విధంగా, AMRP లో నీటి సరఫరా గురించి చెప్పాలంటే చాలా విషయాలు చెప్పవచ్చు. ఇప్పటికే, 2001-2002 సంవత్సరం నుంచి నీటిని ఎత్తిపోతల ద్వారా సరఫరా చేయడమవుతున్నది. 2001-2002, 2002-2003, 2003-2004 సంవత్సరాలలో హైదరాబాద్ నగరంలో నీటి సరఫరా కోసం మాత్రమే చేయగలిగాం. 2004-2005 సంవత్సరంలో మెయిన్ కెనాల్‌కి నీళ్లనిచ్చి ఆయకట్టుకు నీళ్లు అందే విధంగా చేయడం జరిగింది. 2005-2006 సంవ్సరంలో 35 వేల ఎకరాలకు అందే విధంగా చేశాము.

అదే విధంగా, చెరువులు, కుంటలు నింపడానికి 17 టి.యం.సిల నీటిని విడుదల చేయడం జరిగింది. 2006-2007 సంవత్సరంలో 85 వేల ఎకరాలకు ఖరీఫ్ సీజన్‌లోనూ, 25 వేల ఎకరాలకు రబీలోనూ అంటే దాదాపుగా 1 లక్ష 10 వేల ఎకరాలకు 28.14 టి.యం.సిల నీళ్లను హైదరాబాదు నగర నీటితోపాటు, చెరువులు, కుంటలు నింపడంతోపాటు నీటిని సరఫరా చేయడం జరిగింది. 2006-2007 సంవత్సరానికి గాను మొత్తం 31.3 టి.యం.సిల నీటిని 1 లక్ష 57 వేల ఎకరాలతోపాటు హైదరాబాదు నగరానికి నీటి సరఫరా చేయడం జరిగింది. 2008-2009 సంవత్సరంలో దాదాపు 1 లక్ష 92 వేల 3 వందల ఎకరాలకు గాను 35 టి.యం.సిల నీటిని హైదరాబాదుకు నీటిని సరఫరా చేయడం జరిగింది. 2009-2010 సంవత్సరంలో 1 లక్ష 97 వేల ఎకరాలకు గాను ఇప్పటి వరకు 28 టి.యం.సిల నీళ్లను హైదరాబాదు నగరానికి సరఫరా చేయబడుతున్నది. నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదల కార్యక్రమం నేను అసంబద్ధంగా, ఊహాజనితంగా చెప్పేది కాదు. పనులు కొంచెం ఆలస్యమైన మాట వాస్తవం. 2011 సంవత్సరం నాటికి తప్పనిసరిగా వరద కాల్వల నిర్మాణం ఎత్తిపోతల ద్వారా యాభై వేల ఎకరాలకు నీటినిచ్చే అవసరంతోపాటు ప్రస్తుతం నాగార్జునసాగర్ ఎడమ కాలువ మీద ఉన్న ఇరవై వేల లిఫ్ట్ ఇరిగేషన్‌లకు ముప్పై వేల ఎకరాలకు కూడా ఈ స్కీమ్ నుంచి ఇచ్చే విధంగా ప్రతిపాదనలు రూపొందించబడ్డాయి. ఈ విధంగా ప్రభుత్వం కార్యక్రమాలను చేస్తున్నది.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, గౌరవ మంత్రిగారిని వరద కాల్వలకు సంబంధించి పనులు జరగడం లేదు, అవి ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడిగితే హైదరాబాదు నగరానికి అందించే మంచి నీళ్ల గురించి చెప్పారు. అదే విధంగా AM RP ప్రాజెక్టు నుంచి 1,97,144 ఎకరాలకు నీళ్లను అందిస్తామని చెబుతున్నారు. ఇది చాలా సత్యదూరమైనది. యాభై, అరవై వేల ఎకరాలకంటే ఎక్కువ నీరు పారడం లేదు. కావాలంటే గౌరవ మంత్రిగారిని వచ్చి చూడమనండి. మంత్రిగారు నివేదికలో ఎప్పుడూ ఇవే విషయాలు చెబుతున్నారు. ఇప్పటి వరకు చేసిన టన్నల్ పనులు గాని ఇంకా ఇతర రకాలైన పనులకు సంబంధించి 150 కోట్ల రూపాయలు బకాయిలున్నారు. 150 కోట్ల రూపాయలు బకాయిలున్న మాట వాస్తవమా కాదా అన్నది మంత్రిగారు చెప్పాలి. బడ్జెట్‌లో కేవలం 419 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఉదయ సముద్రం, వరద కాలువ, టన్నల్ పనులు మరియు మిగతా కాలువ పనులు ఎట్లా పూర్తి చేస్తారన్నది మాకైతే అర్థం కాని విషయం. ఈ పద్ధతిలో మీరు బడ్జెట్ కేటాయించి ఈ విధంగా చేస్తే ఇంకొక ఇరవై సంవతరాలైనా ప్రాజెక్టులు పూర్తయ్యే పరిస్థితులు లేవు. మీరు ప్రాధాన్యతా క్రమంలో వెనుకబడిన ప్రాంతాలలో ఉన్న ప్రాజెక్టులకు తగిన ప్రాధాన్యతనిచ్చి, వాటికి ఎక్కువ బడ్జెట్‌ను కేటాయించి చిత్త శుద్ధితో పూర్తి చేస్తే న్యాయం జరుగుతుంది. ఆ విధంగా కాకుండా మీరు అక్కడొక పది రూపాయలు, అక్కడొక పది రూపాయలు పెడితే డబ్బు ఖర్చవుతుంది గాని ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి కాదు.

ఉ.9.20

డబ్బు ఖర్చవుతుంది గానీ, నిర్మాణం పూర్తికావడం లేదు. అందరినీ ఇబ్బందులు పెడుతున్నారు.

దయచేసి, ఇప్పుడు మీరు కేటాయించిన డబ్బుతో ప్రాజెక్టులు పూర్తిచేయలేరు. అదనంగా బడ్జెట్‌ను కేటాయించి మీరు నిర్ణయించిన కాలపరిమితిలోపల సగం కంటే ఎక్కువగా నిర్మాణం పనిని ప్రభుత్వం చేయలేక పోయింది. అలాటప్పుడు, మిగితా సగం పనులను ఏ విధంగా పూర్తిచేస్తారు. రాష్ట్రంలోని రైతాంగం, ప్రజలు ఈనాడు ఆందోళన చెందుతున్నారు. మంత్రిగారిని మీద్వారా నేను అడిగేదేమిటంటే, వాస్తవానికి దగ్గరగా, అంటే క్షేత్రస్థాయిలో జరుగుతున్నటువంటి పనులనుగానీ, అక్కడ నీళ్లు ప్రాజెక్టుల ద్వారా ఎన్ని ఎకరాలకు నీరు అందించగల్గుతున్నారనే వాస్తవ దృష్టితో సమాధానం చెప్పవలసిందిగా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(మైలవరం): దయచేసి అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని నేను రెండొ సారి అడుగుతున్నాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీళ్లున్నాయి. నాగార్జునసాగర్ లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ క్రింద, మైన్ కాలువ ద్వారా, కృష్ణా జిల్లాలోని నందిగామ, మైలవరం, తిరువూరు, నూజివీడు, గన్నవరం తదితర ప్రాంతాల్లో రెండు లక్షల ఎకరాల్లో వరి పంటకానివ్వండి, అదే విధంగా మిర్చి, మామిడి మరియు మొక్కజొన్న పంటలు కానివ్వండి, నీళ్లలేక ఎండిపోతున్నాయి. దయచేసి మంత్రిగారినైనా కాలువ మీదకు రమ్మనండి. మైలవరం బ్రాంచ్ కెనాల్ మీద, నూజివీడు బ్రాంట్ కెనాల్ మీద ఆధారపడి పంటలు వేసుకున్నటువంటి రైతాంగం ఎంతగానో ప్రాధేయపడుతున్నారు. రెండు వందల కోట్ల రూపాయల విలువచేసే రెండు లక్షల ఎక రాల్లో వేసినటువంటి పంటలు నీళ్లు రాక ఎండిపోతున్నాయి. కానీ, ప్రాజెక్టులో నీళ్లు వున్నాయి. మంత్రిగారు పర్యవేక్షణ చేసి, మానిటర్ చేసి, ఇరిగేషన్ శాఖ కార్యదర్శినైనా కాలువ మీదకు పంపించండి. గ్రామాల్లోని రైతాంగం కన్నీళ్లుపెట్టుకుని ప్రాధేయపడుతున్నారు. దయచేసి పంటలను కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఈ లోలెవెల్ కెనాల్‌లో పనులు జర గడం లేదు, ఇంకా చాలా పనులు జరగవల్సివుందని చెబుతున్నారు. నేను చాలా వివరంగా ఇక్కడ చెప్పాను. నాన్ ఇ.పి.సి. వర్క్స్ 100% పూర్తయినాయి. ప్యాకేజి నెంబర్ 81లో రూ.70.00 కోట్ల పనులకు గానూ, రూ.68.00 కోట్ల పనులు పూర్తయినాయి. కేవలం రూ.2.00 కోట్ల పనులు మాత్రమే పూర్తికావల్సివుంది. ఇందులో స్ట్రక్చర్స్ పనులను మాత్రం ఇంకా పూర్తిచేయాల్సిన అవసరం వుంది. అదేవిధంగా ప్యాకేజి నెంబర్ 110లో రూ.34.00 కోట్ల పనులకు గానూ, రూ. 15.38 కోట్ల పనులు పూర్తిఅయినాయి. అదేవిధంగా పంపింగ్ స్టేషన్స్ విషయాన్ని కూడా చెప్పాను. మొత్తం 254 స్టేషన్స్‌కు గాను, 159 స్టేషన్స్ పూర్తయినాయి. 2011వ సంవత్సరం నాటికి తప్పనిసరిగా పంపింగ్ స్టేషన్స్ పనులను పూర్తిచేయడంతోపాటు, వాటిద్వారా నీటినిచ్చే అవకాశాలున్నాయి. ఇందులో ఇప్పటికే యాభై వేల ఎకరాలకుగాను ముప్పైనాలుగున్నర వేల ఎకరాలకు ఫీల్డ్ ఛానల్స్‌ను కూడా త్రవ్వడ ం జరిగిందనే విషయాన్ని కూడా వారి దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా నేను నీటి సరఫరా చేసిన విష యాన్ని ఎ.ఎం.ఆర్.పి.లో చాలా స్పష్టంగా చెప్పాను. ఇప్పటికే 2009-10లో 28 టి.ఎం.సి.ల నీటిని ఇచ్చాం. అదేవిధంగా 2008-09లో 35 టి.ఎం.సి.ల నీరు, 2007-08లో 31 టి.ఎం.సి.ల నీరు, 2006-07లో 28 టి.ఎం.సి.లనీరు, 2005-06లో 17 టి.ఎం.సి.లు, 2004-05లో 16 టి.ఎం.సి.లు, 2003-04లో కేవలం హైదరా బాదు నగరానికే ఇచ్చాం కాబట్టి అవి చాలా తక్కువగా వున్నాయి. అంటే కేవలం మూడు లేక నాలుగు టి.ఎం.సి.ల నీరు మాత్రమే వుంది. ఇన్ని నీళ్లను వాడుకోలేదనే విషయం మాత్రం వాస్తవం కాదు. ఏదైనా పొరపాటు ఇక్కడో, అక్కడో వుంటే తెలుసుకోవచ్చుగానీ, ఇన్ని నీళ్లను వృద్ధాగా పోనిచ్చామనంటే మాత్రం అది వాస్తవం కాదు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: వరద కాలువల గురించి చెప్పండి సార్.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: వరద కాలువల గురించే చెబుతున్నాను. ఇంతవరకు వరద కాలువల గురించే చెప్పాను కదా! ఏమిటంటే, ఇంకా ఐదో, పది శాతం పనులు మాత్రమే మిగిలివున్నాయి. వాటిని త్వరలోనే పూర్తి చేస్తామని, అలాగే పంపింగ్ స్టేషన్స్ పనులను పూర్తిచేస్తామని ఇదివరకే చెప్పాను కదా!

తరువాత ఎ.ఎం.ఆర్.పి.లో హై లెవెల్ కెనాల్‌లో 2,20,000 ఎకరాలకు, 1,20,632 ఎకరాలకు ఫీల్డ్ ఛానల్స్ పనులు కూడా పూర్తయినాయి. అదేవిధంగా 1,95,000 ఎకరాలకు సంబంధించి సబ్ మైనర్ వర్క్స్ పనులు పూర్తయినాయి. కేవలం 37,000 ఎకరాలకు ఫీల్డ్ ఛానల్స్ తీయాల్సివుంది. అయినప్పటికి కూడా నీటిని సరఫరా చేస్తూ, ఈ కార్యక్రమాల్ని కొనసాగించే ఏర్పాట్లను చేస్తున్నాం. ఏది ఏమైనప్పటికి కూడా, 2011వ సంవత్సరం నాటికి తప్పనిసరిగా ఈ ప్రాజెక్టు పనులను పూర్తిచేసి, వరద కాలంలో వరద నీటిని, ఆ తరువాత ఎత్తిపోతల ద్వారా, ఈ యాభై వేల ఎకరాలకు నిర్దేశించినవిధంగానే గాకుండ నాగార్జునసాగర్ ఆయకట్టు ఎడమ కాలువ క్రింద వున్న ఎత్తిపోతల పథకంలో భాగంగా వున్న మొత్తం 21 ఎత్తిపోతల పథకాలకు 30,000 ఎకరాలకు ఈ రకంగా సాగునీటిని సరఫరా చేసేందుకు ఉద్దేశింపబడింది. తప్పనిసరిగా ఆ కార్యక్రమాలను చేస్తామని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు, శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారు కృష్ణాజిల్లాలోని తిరువూరు, నూజివీడు, మైలవరం, గన్నవరం, నందిగామ బ్రాంచ్ కెనాల్స్ గురించి ప్రస్తావించారు. తప్పనిసరిగా మరోసారి, ఇప్పుడే, ఈ ప్రశ్నా సమయం అయిపోయిన తరువాత వారితోపాటుగా అధికారులతో చర్చించి, ఇంకా అవసరమైతే ఒక ప్రత్యేక అధికారిని కూడా పనులను పర్యవేక్షించడానికి ఆ, యా ప్రాంతాలకు పంపించి, నీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండే విధంగా ఏర్పాట్లను చేయించి, పంటలను కాపాడేవిధంగా ఈ ఇరిగేషన్ శాఖ మరియు ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటుందని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు ఈ వరద కాలువ పనులు పూర్తిచేయడానికి ప్రభుత్వం మూడు కంపెనీలకు అప్పజెప్పింది. ఈ మూడు కంపెనీల వాళ్లు కూడా నిధులు లేవనే నెపంతో పనులను చేయడం లేదు. ఇది వాస్తవమా, కాదా? ఇది ఒకటి. రెండవదేమిటంటే, వరద కాలువల పనులను 2011వ సంవత్సరం నాటికి పూర్తిచేస్తామని మంత్రిగారు చెప్పారు. సగం పనులు కూడా ఇప్పటివరకు పూర్తికాలేదు. మరి గౌరవ మంత్రి గారి మాటలైతే, వరదల విషయమేమోగానీ, వరద లాగే వారి మాటలుంటాయి. ఆ వరద కాలువల ద్వారా నీళ్లు వచ్చేదేమోగానీ, మీ మాటలు మాత్రం వరదలాగానే వుంటాయి.

మిస్టర్ స్పీకర్: పర్సనల్‌గా వారి జోలికి వెళ్లొద్దు రంగారెడ్డి గారు, త్వరగా కంప్లీట్ చేయండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: కాబట్టి కరువు జిల్లా, వెనుకబడినటువంటి జిల్లా అయిన నల్లగొండ జిల్లాలో త్రాగునీరు, సాగునీరు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పనులు పూర్తిచేసిన బిల్లులను ప్రభుత్వం చెల్లించేవిధంగా చర్యలు తీసుకోండి. పెండింగ్ పనులను పూర్తిచేసేందుకు అవసరమైన నిధులను కేటాయించండి. ఇంకా జిల్లాలో ఉదయ సముద్రం కూడా ఉదయం నుంచి సాయంత్రంవరకు నిధుల మంజూరు గురించి ఎదురుచూస్తోంది. దానికి నిధులు లేవు. కాబట్టి మీరు నిర్ధిష్టమైన ప్రణాళికతో ఉదయ సముద్రం ప్రాజె

క్టుకు బడ్జెట్‌లో నిధులను ప్రత్యేకంగా కేటాయించి, పనులు జరిగేటట్టు చూడవలసిందిగా, మరియు సత్వర చర్యలు తీసుకోవలసిందిగా నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, నేను - I stand by my statement whatever I made on this Floor of the House. ఎవరికి, ఎటువంటి apprehensions వుండాల్సినటువంటి అవసరం లేదు. మనం ఇప్పటికే జిల్లాలవారీగా సమీక్షాసమావేశాలు జరుపుకుంటున్నాం. తప్పనిసరిగా నల్లగొండ జిల్లా సమీక్షాసమావేశం వచ్చే వారంలో జరపాలని అనుకుంటున్నాం. ఆ సమావేశంలో మిగితా వివరాలు తృప్తికరంగా లేక ఒకవేళ ప్రభుత్వ వైఫల్యంగానీ, నేను చెప్పినదాంట్లో పొరపాట్లుగానీ వుంటే, తప్పనిసరిగా అధికారులచేత ఎటువంటి పొర పాట్లు లేకుండా ఈ కార్యక్రమాలను నిర్విఘ్నంగా 2011వ సంవత్సరం నాటికి పూర్తిచేయించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుదనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా గౌరవ సభ్యులు పెండింగ్ బిల్స్ విషయాన్ని మరియు అడిషినల్ నిధుల గురించి ప్రస్తావించారు. అందుకే వాటి నన్నింటిని దృష్టిలో వుంచుకుని, 2011వ సంవత్సరం నాటికి తప్పనిసరిగా ఈ లోలెవెల్ కెనాల్ అలాగే ఫ్లడ్ ఫ్లో కెనాల్, ఈ రెండు కెనాల్స్ పనులను దృష్టిలోవుంచుకుని పూర్తిచేస్తామని తెలియజేస్తున్నాను మరియు ఉదయ సముద్రం గురించి కూడా సభ్యులు ప్రస్తావించారు. నల్లగొండ జిల్లా సమీక్షాసమావేశంలో వీటి వివరాలతో పాటు, భవిష్యత్తులో కార్యాచరణ కార్యక్రమం గురించి కూడా చర్చించి, వారి సూచనలు కూడా పరిగణనలోకి తీసుకుని, దానికనుగుణంగా చర్యలను గైకొంటామని మీద్వారా గౌరవ సభ్యులందరికి తెలియజేస్తున్నాను.

## ఆర్.టి.సి. బస్ స్టేషన్లలో సరైన పారిశుధ్ద్య పరిస్థితులు

ప్రశ్న నెంబర్. 162 (1466)

సర్వశ్రీ జి.రవికుమార్(అద్దంకి), ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు రూరల్), ఎం.మహీధర్‌రెడ్డి(కందుకూరు), ఎం.చంద్రశేఖర్‌రెడ్డి(ఉదయగిరి), ఎం.ఉగ్రనరసింహారెడ్డి(కనిగిరి), కె. వెంకటరామిరెడిరి(ధర్మవరం) మరియు ఎం.శ్రీధర కృష్ణారెడ్డి (నెల్లూరుసిటీ)– గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని ఆర్.టి.సి. బస్ స్టేషన్లలో సరైన పారిశుధ్ద్య పరిస్థితులు లేని మూలంగా ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, పారిశుధ్ద్య పరిస్థితులను మెరుగుపరచడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

**రవాణాశాఖమంత్రి గారి (శ్రీ శతృచర్ల విజయ రామరాజు):**

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం మొదటి ప్రశ్నకు ''లేదండి'' అని ఇచ్చారండి. వాస్తవానికి ఈ ప్రశ్నను వేయడంలోనే మేము కొద్దిగా పొరపాటు చేశాం.

మేము కనుక బస్‌స్టేషన్స్‌లో పారిశుధ్యపరిస్థితులు బాగున్నాయని అడిగివుంటే, ఆయన ''లేదండి'' అని ఇచ్చినటువంటి సమాధానం కరెక్టుగా సరిపోయేది. కనుక మేము ప్రశ్నను అడగడంలో పొరపాటు చేశాం.

అధ్యక్షా, ప్రకాశం జిల్లాలోని కందుకూరు బస్ స్టేషన్ వున్నటువంటి ప్రదేశాన్ని చూస్తే, బహుశా మంత్రి గారి దృష్టికి ఆ విషయం వచ్చివుండదు. ఆ బస్ స్టేషన్‌లో పారిశుధ్యపనుల విషయం దేవుడెరుగు గానీ, అసలు మొదట అక్కడున్నటువంటి బాత్‌రూమ్స్ వైపు వెళ్లేందుకు కూడా ఎవరు సాహసించరు. కనీసం అక్కడ పనిచేస్తు న్నటువంటి ఆర్.టి.సి. సిబ్బంది కూడా ఆ బాత్‌రూమ్స్‌ను ఉపయోగిస్తున్నటువంటి పరిస్థితులు అక్కడ లేని మాట వాస్తవమా, కాదా? ఆ విషయం మంత్రి గారిని పరిశీలించమని మేము కోరుతున్నాం.

రెండవ విషయమేమిటంటే, నా నియోజకవర్గమైన కందుకూరు పరిధిలోని ఉలవపాడు మండల కేంద్రంలో వున్న ఆర్.టి.సి.బస్ స్టేషన్‌ను ఊరికి ఒక కిలో మీటర్ దూరంలో నిర్మించారు. ఇప్పటివరకు, ఈరోజు వరకు ఏ ఒక్క ఆర్.టి.సి. బస్సు కూడా ఆ బస్ స్టేషన్‌లోకి వెళ్లడం లేదు. పారిశుధ్యం కొరకు ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల వద్ద మాత్రం చిల్లకంప వేసి, మరుగుదొడ్లల్లోకి ఎవరు పోకుండా, వాటిని మూసివేసిన మాట వాస్తవం కాదా?

అలాగే, సింగరాయకొండలో వున్నటువంటి ఆర్.టి.సి. బస్ స్టేషన్‌లో, వర్షాకాలంలో కనీసం ప్రయాణి కులు బస్ స్టేషన్‌కు పోవాలంటే పద్మవ్యూహాన్ని చేదించుకుని వేళ్లేటట్టుగా పోవాల్సివుంది. మరి ముఖ్యంగా ప్రధానంగా వున్న జిల్లా కేంద్రమైన ఒంగోలు బస్ స్టేషన్ అయితే, ప్రధాన కూడలి. రోజుకు సుమారు వందల కొలది బస్‌లు రాష్ట్రం నలుమూలల నుంచి నిత్యం అక్కడకు వస్తుంటాయి. కానీ, అలాంటి బస్ స్టేషన్‌లో కూడా ఈరోజున పారిశుధ్యమనేది అసలు కనుచూపుమేరలో కూడా కనిపించని మాట వాస్తవం. ఇలాగా ఒకే జిల్లాలో వున్నటువంటి నాలుగైదు ఆర్.టి.సి. బస్ స్టేషన్లలో ఎక్కడ కూడా పూర్తి స్థాయిలో ఈ పారిశుధ్య నిర్వాహణ లేకుండా వుంటే, ప్రయాణికులు చాలా ఇబ్బందులకు ఈరోజున గురౌతున్నారు. మగవాళ్లైతే ఏదో ఒక విధంగా సర్దుకుంటారు. మహిళా ప్రయాణికులైతే, ఆర్.టి.సి. బస్ స్టేషన్లల్లో పారిశుధ్యం వల్ల చాలా అగచాట్లు పడు తున్న విషయాలు వివిధ పత్రికల్లో కొన్ని వందల సార్లు వస్తున్నప్పటికి కూడా, మంత్రిగారు చాలా తేలికగా, తమాషాగా సమాధానం చెప్పారంటే, ఇది నిజంగా ఎంతో శోచనీయమైంది. ఇప్పటికైనా కూడా మేము ఉదహ రించినటువంటి బస్ స్టేషన్స్‌లో పారిశుధ్యపనులను ప్రభుత్వం సక్రమంగా నెరవేరుస్తారా లేదా? అలాగే, కందు కూరు, ఉలవపాడు రెండు బస్ స్టేషన్స్ పరిసర ప్రాంతాల్లో పందులు సైర్య విహారం చేస్తున్నాయి. ఎక్కడ కూడా ప్రయాణికులు ఈ యొక్క పారిశుధ్యం లోపాల వల్ల అక్కడ వుండే మరుగుదొడ్లకు వెళ్లితే వారు జబ్బులబారిన పడడమే వారికి శరణ్యంగా కనుబడుతోంది. వీటిమీద ఇకమీదటైనా ప్రభుత్వం దృష్టిని కేంద్రికరించి పరిష్కారా నికి సత్వరమైన చర్యలను తీసుకుంటుందా, లేదా తెలియజేయవలసిందిగా నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఇకమీదటైనా మీరు స్పెసిఫిక్ క్వశ్చన్స్ జనరల్‌గా వేస్తే బాగుంటుంది. ఇది జనరల్ ప్రొసీ జర్.
శ్రీధరకృష్ణారెడ్డి గారు మీ ప్రశ్న అడగండి.

ఉ.9.30

శ్రీ ఎమ్. శ్రీధర్ కృష్ణా రెడ్డిః అధ్యక్షా, బస్ స్టేషన్‌లలో పారిశుద్ధ్యం పనులు ఎవరి ద్వారా మీరు చేయిస్తున్నారు? కొన్ని ముఖ్యమైన బస్ స్టేషన్‌లలో పారిశుద్ధ్య పనులకు వారు ఇష్టం వచ్చినట్లుగా డబ్బులు వసూలు చేస్తున్నారు, ఇది వాస్తవమా, కాదా? అదేవిధంగా మండల బస్ స్టేషన్‌లలో మంచి నీటిని టాయిలెట్స్‌కు ఉపయోగించడానికి ఏర్పాటు చేస్తున్నారా, లేదా? ఈ రెండు నేను మీ ద్వారా మంత్రి గారిని సమాధానం కోరుతున్నాను.

డా.బి. చంద్రావతి(వైరా)ః Thank you speaker sir, బస్ స్టేషన్‌లలో పారిశుద్ధ్య పనులకు కాంట్రాక్ట్ వ్యక్తులకు అప్పగించడం జరుగుతోంది. వారు కేవలం అక్కడికి వచ్చినటువంటి ప్రయాణీకుల నుంచి డబ్బులు అధికంగా వసూలు చేసే దాని మీదే వారు concentration చేస్తున్నారు. కాని, అక్క డ neatness పాటించే విషయములో మాత్రం చాలా fail అవుతున్నారు. అక్కడికి వచ్చేటటువంట ఎక్కువ మంది ప్రయాణీకులలో ఆడ వారు కూడా ఇబ్బంది పడుతున్న పరిస్థిని కూడా మనం చూస్తున్నాం. కాబట్టి నేను మీ ద్వారా గవర్నమెంట్‌ను అడిగేది ఒకే ఒక క్వశ్చన్ సులభ్ సంస్థలను మనం చూస్తున్నాం. వాళ్లు చాలా చక్కగా ఇలాంటివి నిర్వహిస్తున్నారు. కాబట్టి సులభ్ సంస్థలకు ఇవి అప్పగేంచే అవకాశం ఉందా, ఉంటే ఎప్పటికల్లా చేస్తారు?

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి(ఆళ్లగడ్డ)ః అధ్యక్షా, ఈ రోజు ఆర్‌టిసి బస్ స్టేషన్‌లలో ప్రాథమిక వసతులు లేకుండా ప్రయాణీకులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ఆళ్లగడ బస్ స్టేషన్‌లో కంపౌండ్ వాల్ కూడా లేదు, బస్ స్టేషన్ హై వేలో ఉంటుంది. బస్సులో అర్ధరాత్రి వస్తుంటే మహిళలకు రక్షణ లేక చాలాసార్లు దొంగతనాలు జరగడం కానివ్వండీ, రాత్రి పదిన్నర, పదకొండు గంటలకు మహిళలు ఎన్నోసార్లు మాకు ఫోన్ చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆళ్లగడ్డ బస్ స్టేషన్‌కే కాకుండా రాష్ట్రంలో ఉన్న అన్ని బస్ స్టేషన్‌లకు కాంపౌండ్ వాల్ లేకపోతే మహిళలకు రక్షణ రాత్రిపూట ఉండదు. కాబట్టి, రాష్ట్రంలో ఉన్న అన్ని బస్ స్టేషన్‌లకు కాంపౌండ్ వాల్ కట్టించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేకాకుండా ఆళ్లగడ్డ బస్ స్టేషన్‌లో సిసి రోడ్ కూడా లేదు. తాలుక స్థాయిలో ఉన్న బస్ స్టేషన్‌కు సిసి రోడ్ లేకపోవడం వల్ల వర్షం వస్తే బస్సులో ఉన్న వారు క్రిందికి దిగాలంటే ఇబ్బందిపడుతున్నారు. వర్ష కాలం కాకుండా మిగతా టైమ్‌లో దిగాలంటే విపరీతమైన దుమ్ములేస్తున్నది. మరి ఆ విధంగా సిసి రోడ్ వేయించే ఏర్పాటు ప్రభుత్వానికి ఆలోచన ఉందా, లేదా? లేకపోతే దానిని వెంటనే అమలు చేయాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి(అంబర్‌పేట)ః అధ్యక్షా, ఆర్‌టిసి బస్ స్టేషన్‌లలో టాయిలెట్స్ కాని, బాత్ రూములు కాని, అదేవిధంగా sanitation కాని, లేకపోతే beautification కాని, డ్రింకింగ్ వాటర్ కాని, అక్కడ ఉన్నటువంటి restaurants కాని దీని పైన ఆర్‌టిసి ఖచ్చితంగా ఖర్చు పెట్టవల్సి ఉంది. ఎందుకంటే ఇవి passenger యొక్క rights. అక్కడ సౌకర్యాలు కల్పించే బాధ్యత ఆర్‌టిసి మీద ఉన్నది. కాబట్టి, ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని బస్ స్టేషన్‌లలో కనీస సౌకర్యాలు ఉండే విధంగా చూడాలి. అదేవిధంగా బస్ స్టేషన్‌లలో ఉదయం ఏదో ఒకసారి ఊడుస్తారు, సాయం కాలం వరకు ఊడ్చనే ఊడ్చరు. కాబట్టి బస్ స్టేషన్‌లో ప్రయాణీకులు నిలబడే ప్రాంగణం అంతా కూడా పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి.వి.ఎస్.ఆర్. ఆంజనేయులు( వినుకొండ): అధ్యక్షా, వినుకొండ బస్ స్టేషన్‌లో పారిశుద్ధ్యం సరిగా లేదు. అతేకాకుండా కనీసం మంచి నీటి సదుపాయం కూడా లేదు. ఈ విధంగా రాష్ట్రంలో ఉన్న అన్ని బస్ స్టేషన్‌లలో మంచి నీటి సౌకర్యం కూడా లేకపోవడం, పారిశుద్ధ్యం సరిగా లేనందు వలన ప్రయాణీకులందరూ చాలా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా మహిళ ప్రయాణీకులకు చాలా ఇబ్బందికరంగా ఉంది. సభ్యులు కోరినట్లు సులబ్ కాంప్లెక్స్ వారికి ఇస్తే ఇది maintenance బాగుంటుందని చెప్పి నేను కోరుతున్నాను. అలాగే నేను మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు చాలా frequent గా బస్సులను లాభాలు వచ్చే రూట్లలో నడుపుతున్నారు. అనేక గ్రామాలకు బస్ సౌకర్యం లేక ప్రయాణీకులు చాలా ఇబ్బందిపడుతున్నారు. ఆర్‌టిసి లాభాపేక్ష లేకుండా ప్రజల యొక్క సౌకర్యం గురించి ఆలోచించాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri, Charminar Constituency): جناب اسپیکر صاحب! بس اسٹیشنوں پر بس شیلٹرس جہاں ڈالے گئے ہیں، وہاں کا maintenance نہیں کے برابر ہے، خصوصاً مہدی پٹنم اور فلک نماء کے پاس جو بس اسٹیشنس بنائے گئے ہیں، وہاں پر نہ کوئی maintenance کا کام ہے، نہ latrines ہیں، نہ پانی کا انتظام ہے، اور نہ کسی قسم کی سہولت ہے۔ اسی طرح سے حیدرآباد کا جو سب سے بڑا بس ڈپو ہے، یعنی املی بن بس ڈپو، وہاں پر بھی کئی مسائل ہیں۔ وہاں پر سب سے بڑا مسئلہ security کا مسئلہ ہے، وہاں پر کسی قسم کی safety نہیں ہے، وہاں پر کوئی انتظام برابر نہیں ہے، ہر تھوڑے دن کو وہاں پر کچھ نہ کچھ حادثے ہوتے رہتے ہیں۔ اسی طرح سے فلک نماء کے پاس جو بس اسٹیشن ہے، وہاں پر عوام کو کسی قسم کی سہولت نہیں ہے۔ آخر میں میں آپ کے ذریعہ یہ بھی کہنا چاہتا ہوں کہ بس اسٹیشنوں اور بسوں پر براہِ کرم منسٹر صاحب اس پر خصوصی توجہ دیں کہ جہاں پر تلگو میں نام ہوتے ہیں، وہاں پر اردو کو بھی شامل کیا جائے، کیونکہ اردو ہماری ریاست کی دوسری سرکاری زبان ہے۔ پورے آندھرا پردیش میں جہاں کہیں بھی بس اسٹیشنس ہیں، جہاں بھی بسیں جاتی ہیں، وہاں تلگو کے ساتھ اردو کو بھی شامل کیا جائے تو مہربانی ہوگی۔

శ్రీమతి కొండా సురేఖ(పరకాల):అధ్యక్షా, ఈ బస్ స్టేషన్స్ విషయానికి వచ్చినప్పుడు ముఖ్యంగా మూడు అంశాల గురించి దృష్టిసారించవల్సి ఉంది 1. కనీస వసతులు 2. పారిశుద్ధ్యం 3. అభివృద్ధి. నిజంగానే ఈ రోజు మండల హెడ్ క్వార్టర్స్‌లో ఉన్నటువంటి ఈ బస్ స్టాండ్స్‌లో చాలా వరకు అభివృద్ధి లోపించడమే కాకుండా, పారిశుద్ధ్యం కూడా లోపించింది. ఈ రోజు మా పరకాల హెడ్ క్వార్టర్స్‌లో ఉన్నటువంటి బస్ స్టేషన్ విషయంలో కూడా అదే విధంగా జరుగుతుంది. చుట్టూ పండ్లు అమ్మడం కాని, ఆ బండ్లలలో చెత్తవేయడం కాని, ఈ విధంగా ప్రయాణీకులు సరిగా maintain చేయకపోవడం వల్ల పారిశుద్ధ్య లోపం కొట్టు వచ్చినట్లు కనిపిస్తోంది. దానితో అనారోగ్యాలు పెరిగే పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం అన్ని జిల్లాల నుండి అన్ని డిపోల యొక్క రిపోర్ట్స్‌ను తెప్పించుకొని, ముఖ్యంగా శోభా నాగిరెడ్డి గారు చెప్పినట్లుగా ప్రతి బస్ స్టేషన్‌లో కూడా సిసి రోడ్ వేయించడమే కాకుండా, కాంపౌండ్ వాల్స్ లేని చోట కాంపౌడ్స్ వాల్స్ నిర్మించేటప్పుడు షాపింగ్ కాంప్లెక్స్‌లకు ప్రాధాన్యత ఇస్తే బాగుంటుంది. అక్కడ బిజినెస్ పరంగా వాళ్లు కూడా పని చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. దానికి కాంపౌడ్స్ వాల్ కూడా ఉండే అవకాశం ఉంటుంది. కాబట్టి సి సి రోడ్, కాంపౌండ్ వాల్ అదేవిధంగా ప్రైవేట్ ఏజెన్సీకి ఈ యొక్క పరిశుభ్రత మెయిన్‌టెనెన్స్ కోసం అప్పజేప్పితే బాగుంటుందనేది నా యొక్క ఉద్దేశం. దాని మీద concentration చేయవల్సిందిగా నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయరామ రాజు : అధ్యక్షా, ఈ బస్ కాంప్లెక్స్, బస్ స్టేషన్‌లలో పారిశుధ్య లోపం వుందంటూ వివిధ సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. ఇప్పుడు ఆర్‌టిసి లో ఈ బస్ స్టేషన్స్ నాలుగు రకాలుగా ఉన్నాయి. That is 1. Major, 2. A-Class, 3.B-Class, 4.C-Class ముఖ్యంగా ఈ పారిశుధ్య నిర్వహణ అనేటటువంటిది international గా reputed companies ఏవైతే ఉన్నాయో సులభ్ ఇంటర్నేషనల్, నిర్మల్ ఫౌండేషన్ , sanitation, Promotion and Development ఇటువంటి కంపెనీలకు మేము ఇస్తాం. వీటిని మేము టెండర్ ప్రక్రియ ద్వారా ఇవ్వడం జరుగుతుంది. నెలా వారి ఆదాయం వచ్చే దాని మీద మేము వీటిని డివైడ్ చేయడం జరుగుతుంది. ఇప్పుడు వీరు చెప్పారే కందుకూరుకు సంబంధించి తర్వాత మిగతా సభ్యులందరు కూడా C-Class out of stations గురించి చెప్పారు. ఇక్కడ వారు ఎవరూ రారు అధ్యక్షా. ఆర్‌టిసి వాళ్లే స్వయంగా ఎవ్వరూ రాకపోయిన మేమే మెయిన్‌టెనెన్సెస్ చార్జీలు ఇస్తాం చేయండని చెప్పి మరి బ్రతిమిలాడి చేయించడం కూడా జరుగుతుంది. ఇప్పటికి ఎక్కడెక్కడ అయితే ఈ పారిశుధ్య నిర్వహణలో మెయిన్‌టెనెన్స్ సరిగా లేదో వాటిని చేయడం లేదో అటువంటివి గుర్తించి మేము వెయ్యి రూపాయల దాక ఫెనాల్టీని కూడా వేయడం జరిగింది. అలాగే ఒక నాలుగు, అయిదు చోట్ల వాటని క్యాన్సిల్ కూడా చేయడం జరిగింది.

ఉ.9.40

ఒంగోలు జిల్లాలో అయితే కందుకూరు బస్సు స్టేషను గురించి చెబుతున్నారు వారు ప్రధానంగా. దీనిలో టాయిలెట్సు రిపేరుకి ఉన్నాయి. రిపేర్లు కూడా చేస్తున్నాం. గతంలో ఇదే ప్రశ్న వచ్చింది. చాలా మంది సభ్యులు చెప్పేరు. వారు చెప్పినవి కూడా స్వయంగా ఆదేశాలిచ్చి రెక్టిఫై చేయడం జరిగింది. అట్లాగే వంగా గీత గారు కూడా పిఠాపురంలో ఒక సమస్య గురించి చెబితే దానిని కూడా రెక్టిఫై చేయడం జరిగింది. ముఖ్యంగా ఈ సి-క్లాస్ బస్సు స్టేషన్సు లో మీరు చెప్పినవి నోట్ చేసుకున్నాము. మా అధికారులతో మాట్లాడి, ఒక నెల రోజుల లో మీరు చెప్పినవి రెక్టిఫై చేస్తాము. ఆ తర్వాత మీరు తప్పకుండా వచ్చి థేంక్స్ చెబుతారు.

శ్రీ మానుగుంటి మహీధర రెడ్డి : అధ్యక్షా, గతంలో నేను అడిగింది, నాణ్యతా ప్రమాణాలు లేని మంచి నీళ్ల ప్యాకెట్లు, అశ్లీల పుస్తకాలు అక్కడ దొరుకుతున్నాయని. మేము అడిగేక, మంచినీళ్ల ప్యాకెట్సు ఎంఆర్‌పి మీద రూ.2 పెంచడం జరిగింది. మేము అడిగేక. కందుకూరు బస్సు స్టేషనును సి-క్లాస్ చేస్తామన్నారు. మునిసిపల్ ఏరియాలలో సులభ్ కాంప్లెక్సు వాళ్లే కట్టి, మెయిన్‌టైన్ చేస్తున్నారు. అట్లాగే ధనుష్ వాళ్లున్నారు. మా కందుకూరులోనే ఈ ధనుష్ వాళ్లు సుమారు 5-6 ప్లేసెస్‌లో మెయిన్‌టైన్ చేస్తున్నారు. మీరు మెయిన్‌టైన్ చేయలేకపోతే అటువంటి వాళ్లకివ్వండి. మీరు దొరకలేదంటున్నారు, మీకు పంపించమంటే మేము పంపిస్తాము. కనీసం మీరు వాటిని చూడకుండా రిపేర్లో వుందంటున్నారు. అధికారులు గాని, మంత్రి గారు గాని వచ్చి పరిశీలించినప్పటికీ ఈ రోజుకు కూడా దానికి చిల్లకంప అడ్డం వేసి వుంచిన మాట వాస్తవమా కాదా? ఇంత వరకూ రిపేర్ల కార్యక్రమం మొదలు పెట్టలేదు.

రెండవది, ఉలవపాడు బస్సు స్టేషనుకు సంబంధించి శాశ్వతంగా గత 6 సంవత్సరాల నుంచి మూత వేసి వున్న మాట వాస్తవమా కాదా? ఎవరైనా దారి తప్పిన ప్రయాణీకుడు అక్కడ నిలబడితే రాత్రిపూట లైటు

ఉండదు, పైన శ్లాబ్ నుంచి సిమెంట్ పెళ్లలు పడుతూ వుంటాయి, బస్సు మాత్రం రాదు. ఇటువంటి మెయింటె నెన్సు మీరు చేస్తూ, పరిశుభ్రతగా ఆర్టీసీలో వుంటుందని చెప్పడంలో అర్థం లేదు అధ్యక్షా.

రెండవది, మీరెప్పుడన్నా ఆర్టీసీ క్యాంటీన్‌లోకి వెళ్లి చూడమనండి అధ్యక్షా. టేబుల్సు అన్నీ అమీబా షేపులో వుంటాయి. అవన్నీ పూర్తిగా నాశనం అయిపోయాయి. అమీబా ఎలా వుంటుందో అలా వుంటాయి ఆ టేబుల్సు షేపులు. ఇలాంటి మెయింటెనెన్సు చేస్తూ, అధిక ధరలు ఒక పక్క పెట్టి, ప్రయాణీకుల్ని దోచుకుంటూ, కనీస సౌకర్యాలు కూడా కల్పించాలన్న బాధ్యత లేకపోతే ఎలా అధ్యక్షా?

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : మహీధర రెడ్డి గారెప్పుడూ ఇంతేనండి, రివర్సు గేరులో మాట్లాడటం వారికి అలవాటు. Always he speaks in reverse gear. నేను మనవి చేశాను, సి- క్లాసులో ఈ ఇబ్బందు లున్నాయి. వారు చెప్పిన రెప్యూటెడ్ కంపెనీస్ ఈ సులభ్ కాంప్లెక్సు వంటి వాళ్లు ముందుకు రావడం లేదు. వస్తే వాళ్లకే ఇస్తాం. వారిప్పుడు చెప్పారు. ఎస్. నేను సిద్ధంగా వున్నాను. వారు చెప్పారు ఏదో కంపెనీ పేరు. ఇచ్చేస్తామండి. తప్పకుండా ఇచ్చేస్తాం వారికి. చేసుకోనివ్వండి. మీరు చెప్పినటువంటివి immediately we will take care of repairs and such things.

## బ్రహ్మణి స్టీల్సుకు భూమి కేటాయింపు

ప్రశ్న నెం. 163 (1837)

సర్వశ్రీ నాగం జనార్దనరెడ్డి(నాగర్ కర్నూలు), ఎ. రేవంత్ రెడ్డి(కొడంగల్), ఎం. లింగారెడ్డి(ప్రొద్దుటూ రు), కె. వెంకటప్రసాద్(కదిరి), పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి)- గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. బ్రహ్మణి స్టీల్సుకు రాష్ట్రంలో కేప్టివ్ మైనింగ్‌ను కేటాయించిన విషయం వాస్తవమేనా;

ఆ. బ్రహ్మణి స్టీల్సుకు ఎన్ని హెక్టార్ల భూమిని కేటాయించడమయింది;

ఇ. ఇప్పటి వరకూ వెలికి తీసిన ఐరన్ ఓర్ పరిమాణం ఎంత ;

ఈ. అయితే, ఐరన్ ఓర్‌ను స్టీలు తయారీలో ఉపయోగిస్తున్నారా లేదా ఎగుమతి చేస్తున్నారా?

**గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి) :**

అ. లేదండీ.

అయితే, బ్రహ్మణి స్టీల్సు అనుబంధ సంస్థ అయిన ఓబులాపురం మైనింగ్ కంపెనీకి 18-6-2007 తేదీ గల పరిశ్రమలు, వాణిజ్య (గనులు) శాఖ, జిఓఎంఎస్ నెం.151, జిఓఎంఎస్ నెం.152 ద్వారా 68.50 హెక్టార్ల విస్తీర్ణం, 39.81 హెక్టార్ల విస్తీర్ణం మేరకు మైనింగ్ లీజులను మంజూరు చేయడమయింది. ఆ సమ యంలో బళ్లారిలో ఐరన్ ఓర్ ప్లాంటును ఏర్పాటు చేస్తున్నట్లు ఆ కంపెనీ సూచించింది. ఆ తర్వాత, 2007 సంవత్సరంలో మెసర్స్ బ్రహ్మణి పరిశ్రమల పేరుతో కడప జిల్లాలో ఒక ప్లాంటును ఏర్పాటు చేయాడానికి ముందుకు వచ్చింది. రూ.20,000 కోట్ల భారీ పెట్టుబడులను పరిగణనలోకి తీసుకుని దశల వారీగా పెట్టుబడి పెడతామని ఆ కంపెనీ ప్రతిపాదించిన పిదప మైనింగ్ లీజులను మంజూరు చేయడమయింది.

ఆ. పరిశ్రమను నెలకొల్పడం కోసం 8-6-2007 తేదీ గల రెవిన్యూ (అసైన్.4) శాఖ, జిఓఎంఎస్ నెం. 785 ద్వారా 10,760.77 ఎకరాల భూమిని కేటాయించడమయింది.

ఇ. మెసర్స్ ఓబులాపురం మైనింగ్ కంపెనీ ప్రయివేటు లిమిటెడు పై రెండు లీజుల నుండి 5.46 మిలియన్ టన్నుల ఐరన్ ఓర్‌ను వెలికి తీసింది.

ఈ. ప్రస్తుతం ఇప్పటికే రూ.1300 కోట్ల పెట్టుబడితో స్టీలు ప్లాంటు నిర్మాణం జరుగుతున్నది. ప్రస్తుతం,

బులాపురం మైనింగ్ కంపెనీ ప్రయివేటు లిమిటెడు ఐరన్ ఓర్‌ను స్థానికంగా విక్రయిస్తున్నది, ఎగు

మతి చేస్తున్నది.

డా. నాగం జనార్దన రెడ్డి : అధ్యక్షా, ఇది క్యాప్టివ్ మైనింగా అంటే ' నో సర్ ' అన్నారు మంత్రి గారు. మళ్లీ కింద బ్రహ్మణి స్టీల్స్ కోసం దానికి అనుబంధం గానే ఈ యొక్క మొత్తం లీజులన్నీ శాంక్షను చేయడం జరిగిందని చెబుతున్నారు. ఏది వాస్తవం? ఆన్సర్ A లో 'నో 'అంటున్నారు. లాస్ట్ పేరాగ్రాఫ్‌లో బళ్లారిలో ఐరన్ ఓర్ ప్లాంటును ఏర్పాటు చేస్తున్నట్లు ఆ కంపెనీ సూచించింది. ఆ తర్వాత, 2007 సంవత్సరంలో మెసర్స్ బ్రహ్మణి పరిశ్రమల పేరుతో కడప జిల్లాలో ఒక ప్లాంటును ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది, రూ.20,000 కోట్ల భారీ పెట్టుబడులను పరిగణనలోకి తీసుకుని దశల వారీగా పెట్టుబడి పెడతామని ఆ కంపెనీ ప్రతిపాదించిన పిదప మైనింగు లీజులను మంజూరు చేయడమయింది అన్నారు.

అంటే లీజులోనే వీళ్లు రూ.20 వేల కోట్లు అడ్వాన్సు పెట్టుబడి పెట్టి స్టీల్ ఇండస్ట్రీ పెడతామంటే ఇచ్చామంటారు అది క్యాప్టివ్ మైనింగ్ కదా అధ్యక్షా. మరి ఎందుకు లేదని చెబుతున్నారో మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను.

అలాగే C ప్రశ్నలో 5.46 మిలియన్ టన్నుల ఐరన్ ఓర్ మాత్రమే తీశామంటున్నారు. కాని ఇది సత్య దూరం అధ్యక్షా. ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు ఒక పత్రికా ప్రకటన ఇస్తూ రూ.1500 కోట్లు ఈ ఐరవ్ ఓర్‌ను అమ్మడం వల్ల మేము ఆ వచ్చిన డబ్బును బ్రహ్మణి స్టీల్సులో పెట్టడం జరిగిందని హైదరాబాదులో చెప్పడం జరిగింది.

అధ్యక్షా నేను ఒక లెటర్ నెంబరిస్తాను, నెం.491/M/3 (1207-1) తేది 18-1-2007 లో ఇది క్యాప్టివ్ మైనింగ్ అని క్లియర్‌గా తెలిసిపోతోంది. క్యాప్టివ్ మైనింగ్ అని చెప్పేక ఎక్స్‌పోర్టు చేయడానికి ఎట్లా పర్మిషన్ తీసుకున్నారధ్యక్షా? దానిని క్యాప్టివ్ మైనింగ్ అని వారు సమాధానంలోనే ఒకవైపు ఒప్పుకుంటున్నపుడు వందల వేల కోట్ల విలువైన ఖనిజాన్ని ఎక్స్‌పోర్టు చేసుకోడానికి, తద్వారా వచ్చిన డబ్బును నేను ఇన్వెస్టు చేస్తానని చెప్పడం వాస్తవమా? రెండవది, తేది 18-1-2007 నాటి లెటర్లో ఇచ్చినపుడే దీనిలో 7 అప్లికేషన్సు ఉన్నాయి అధ్యక్షా. ఆ ఏడింటిలో మరి ఏ కారణాల వల్లనో ఇద్దరిని సునీల్ గారిని, సురేష్‌బాబు గార్ల అప్లికేషన్సును రిటర్న్ తీసుకున్న పరిస్థితి వాస్తవమా?

MR. SPEAKER: Confine yourself to subject please.

డా. నాగం జనార్దన రెడ్డి : ఇవి వారిచ్చినవే సర్. వేరే దానికి పోవడం లేదు. మన సెక్రటరీ ఇండస్ట్రీస్ కేంద్ర ప్రభుత్వంలో అక్కడి ఇండస్ట్రీస్ సెక్రటరీకి పంపింది. దీనిలో కంపేరిటివ్ టేబుల్ వేశారు సార్. దానిలో కూడా ఓబులాపురం మైనింగ్ కంపెనీకి, వినాయక మైనింగ్ కంపెనీకి కంపేర్ చేస్తూ – the Company is ready to invest 20 కోట్లు. మరి ఈ రూ.20,000 కోట్లు ఎక్కడ నుంచి వచ్చాయో, ఫైనాన్షియల్ కేపబిలిటీ ఈ రూ.20,000 కోట్లకు ఎట్లా ఎసెట్స్ చేశారనేది మంత్రి గారిని తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. రూ.20 కోట్ల నుంచి రూ.20,000 కోట్లకు మీరే విధంగా వచ్చారు? చట్టం క్లియర్‌గా చెబుతోంది first come first served అని. అటువంటపుడు మీరు ఏ ఆధారంతో ఈ ఓఎంసికి కట్టబెట్టారు? క్యాప్టివ్ మైనింగ్ చేస్తున్నారని మిగిలిన అన్నింటి మీద మీరు ప్రయారిటీ తీసుకుని ఓఎంసికి మైనింగ్ లీజులు ఇచ్చింది వాస్తవమా కాదా?

ఉ.9.50

అది వాస్తవమైతే, ఎక్స్‌పోర్ట్ చేయడానికి ఎందుకు పర్మిట్ చేశారు. మంత్రి గారు సమాధానం చెప్పాలి. ఇదే సభలో 24.7.2007లో ఆనాడు ఉన్న మంత్రి, ముఖ్యమంత్రి గారు క్లియర్‌గా చెప్పారు. 'ఇది రూ. 450 కోట్ల పెట్టుబడితో స్టీల్ ఫ్యాక్టరీ పెడతామని అన్నందుకే, మేము ఈ ధరఖాస్తుని ప్రాసెస్ చేసి, అన్నిటికంటే దీనికి ఇంపార్టెన్స్ ఇచ్చి, మైనింగ్ లీజ్ ఇవ్వడం జరిగింది' అని చెప్పారు. వీరు ఎక్స్‌పోర్టు చేసిన దానికి పర్ మెట్రిక్ టన్ విలువ ఎంత? అసలు మార్కెట్‌లో దాని విలువ ఎంత ఉంది? ట్రిప్ షీట్‌లో పంపించినప్పుడు దాని విలువ ఎంత ఉంది? ఎంత ఇన్‌కం వచ్చింది? ఆ ఆదాయాన్ని ఎక్కడ పెట్టారు? అక్కడ కేవలం కాంపౌండ్ వాల్, ఆఫీస్ బిల్డింగ్‌లనే కట్టారు. అంతకు మించి అక్కడ ఎలాంటి పనులు జరగలేదు. అక్కడ పరిశ్రమ అసలు ముందుకు సాగడం లేదు. అక్కడ కేవలం 20,30 కోట్ల రూపాయలకు మించి ఇన్‌వెస్ట్‌మెంట్ లేదు. ఈ విషయం వాస్తవమా కాదా, మంత్రి గారు చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ : రేవంత్‌రెడ్డి.

డా. నాగం జనార్ధనరెడ్డి : వద్దు సార్. ముందు నేను అడిగిన ప్రశ్నలకు మంత్రి గారితో సమాధానం చెప్పించండి. వాటి విషయంలో క్లారిటీ వచ్చిన తరువాత...

(అంతరాయం)

శ్రీ కురసాల కన్నబాబు (కాకినాడ రూరల్) :అధ్యక్షా, బ్రాహ్మణీ స్టీల్స్‌పై చర్చ రాకుండా, ఇంతవరకు ఈ సమావేశాలు జరుగుతున్న పరిస్థితి కనిపించడం లేదు.

(అంతరాయం)

డా. నాగం జనార్ధనరెడ్డి : మొదటి క్వశ్చన్ వేసింది నేను. మాకు సమాధానం వచ్చిన తరువాత వేరే సభ్యులకు మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వడం కరెక్ట్.

MR. SPEAKER : Do not tell how to run the House. Please resume your seat. This House cannot run upon your dictates.

(అంతరాయం)

I cannot take Janardhan Reddy's question separately and put a different rule for that. Ranga Reddy's question was also there, but I have given to others also.

(అంతరాయం)

డా. నాగం జనార్ధనరెడ్డి : కొత్తగా సభలోకి వచ్చి కూర్చున్నామా?

MR.SPEAKER : Please mind your language when you are talking to the Chair.

శ్రీ ఎనుమల రేవంత్‌రెడ్డి : అధ్యక్షా, ఈ మైనింగ్‌కి సంబంధంచి, అనంతపురం జిల్లా మైనింగ్ డిపార్ట్‌మెంట్, తపాల తిమ్మప్ప పేరు మీద ఉన్న మల్పన గుడి గ్రామంలో సర్వే నెంబరు 1 & 2 కి సంబంధించిన231 ఎకరాలు, 2004వ సంవత్సరంలో re-grant notification ఇవ్వడం జరిగింది. ఈ నోటిఫికేషన్‌పై వచ్చిన అప్లికేషన్స్ అన్నింటిని తిరస్కరించి, ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి 18.6.2007న జి.ఓ. నెం.51 ద్వారా 68.9 హెక్టార్ల భూమిని కేటాయించడం జరిగింది. అయితే, ఆ రోజు వచ్చిన అప్లికేషన్స్ అన్నిటినీ తిరస్కరించి, ఈ ఓ.ఎమ్.సి.కి ఇవ్వడంపై కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం చాలా స్పష్టంగా చెప్పింది. '20వేల కోట్ల రూపాయలతో వీరు స్టీల్ ఫ్యాక్టరీ పెడుతున్నారు కాబట్టి, మిగతా అప్లికేషన్స్ అన్నిటిని తిరిస్కరించి ప్రాధాన్యతా క్రమంలో ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి ఇస్తున్నాము' అని కేంద్ర ప్రభుత్వానికి వ్రాశారు. ఆయితే, అప్పటికి ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి స్టీల్ ఫ్యాక్టరీకి సంబంధించిన అనుభవం లేదు. ఆర్థికంగా కూడా అంతకంటే లేదు. వారికి అధికారంలో ఉన్న పెద్దల అండదండలు మాత్రమే ఆరోజు ఉన్నాయి. నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా అడిగేది ఏమంటే, ఎవరైనా షుగర్ ఫ్యాక్టరీ కట్టుకొంటామని ప్రభుత్వం దగ్గరకు వస్తే, బ్రౌన్ షుగర్ అమ్ముకొని, సంపాదించుకొని ఫ్యాక్టరీ కట్టుకోడానికి అనుమతి....

MR. SPEAKER : Chandrababu Naidu garu.

(అంతరాయం)

What is he talking ? He is talking about drugs. Please sit down. He is talking about drugs, this is not correct. Please resume your seats.

శ్రీ కురసాల కన్నబాబు : అధ్యక్షా, బ్రాహ్మణీ స్టీల్స్ శంకుస్థాపన చేసి మూడు సంవత్సరాలైంది.

(అంతరాయం)

MR. SPEAKER : I have given the mike to Chandrababu Naidu, I will give it to you.

(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం) : అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్న un related కాదు. ఎందుకంటే...

(కాంగ్రేస్ పార్టీ సభ్యులు తమ తమ స్థానాల్లో నిలుచుని అంతరాయం కల్పించారు)

(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబునాయుడు : మీరు సభని ఆర్డర్‌లో పెట్టండి. తరువాత నేను మాట్లాడతాను.

MR.SPEAKER : Please resume your seat.

(అంతరాయం)

శ్రీ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ): బ్రౌన్ షుగర్ అన్నది డ్రగ్ కాదు. ఫైవ్ స్టార్ హోటళ్లలో .... (మైక్ లేకుండా ప్రసంగించారు)

(అంతరాయం)

MR. SPEAKER : Keshav garu, do not tell me what it is.

(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఏదైత్ రేవంత్ రెడ్డి గారు

(అంతరాయం)

MR. SPEAKER : Please resume your seats.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(భారీ పరిశ్రమలశాఖమంత్రి) : ఈ రాష్ట్రంలో పారిశ్రామికీకరణ విషయంలో నేను చెప్పాలి. ఎందుకంటే, ఈ సెషన్ ప్రారంభమైనప్పటి నుండి చూస్తున్నాను. పారిశ్రామికీకరణపైన తెలుగుదేశం పార్టీ వ్యవహరిస్తున్న సైంధవ పాత్ర గురించి, ఈ సభ ద్వారా ...

(అంతరాయం)

ఈ సభ ద్వారా, ఈ రాష్ట్ర ప్రజలకు ......

(అంతరాయం)

MR. SPEAKER : As on Industries Minister I will give it to you an opportunity to speak after he finishes. Please resume your seat.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఈ రాష్ట్రంలో పారిశ్రామికీకరణపైన .....

MR.SPEAKER : I will give you opportunity

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఈ రాష్ట్రంలో పారిశ్రామికీకరణ విషయంలో నేను చెప్పాలి. ఎందుకంటే, ఈ సెషన్ ప్రారంభమైనప్పటి నుండి చూస్తున్నాను. పారిశ్రామికీకరణపైన తెలుగుదేశం పార్టీ వ్యవహరిస్తున్న సైంధవ పాత్ర గురించి, ఈ సభ ద్వారా ...

(అంతరాయం)

ఈ రాష్ట్ర ప్రజలకు ......

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఈ రాష్ట్రంలో పారిశ్రామికీకరణపైన .....

MR.SPEAKER : I will give you opportunity

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఈ రాష్ట్రంలో పారిశ్రామికీకరణ మీద నేను చెప్పాలి. ఎందుకంటే, ఈ సెషన్ ప్రారంభమైనప్పటి నుండి చూస్తున్నాను. పారిశ్రామికీకరణపైన తెలుగుదేశం పార్టీ వ్యవహరిస్తున్న సైంధవ పాత్ర గురించి, ఈ సభ ద్వారా ...

(అంతరాయం)

మీ ద్వారా ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాను. 'ఎవరైనా షుగర్ ఫ్యాక్టరీ పెట్టుకొంటామని ప్రభుత్వం దగ్గరకు వస్తే, బ్రౌన్ షుగర్ అమ్ముకొని, సంపాదించుకొని ఫ్యాక్టరీ పెట్టుకోడానికి వచ్చి....

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబునాయుడు గారు.

(అంతరాయం)

MR.SPEAKER : What is he talking.

ఉ.10.00

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్స్.

శ్రీ వట్టి వసంత కుమార్ (గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి): అధ్యక్షా, గడచిన కొద్ది కాలంగా ఈ సభలో క్వశ్చనవర్ జరుగుతున్న తీరు చూస్తూ వుంటే , మనం ఈ పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌కు, ప్రొసీజర్సుకూ భిన్నంగా ప్రతి క్వశ్చన్‌నీ కూడా షార్ట్ డిస్కషన్ రూపేణా మార్చుకోవడం కనపడుతోంది.

Page no. 490 of Kaul and Shakdar’s Parliamentary Procedure and Practice

“ A question must not ask for expression of opinion or a solution or a solution of an abstract legal question or of a hypothetical proposition.  A question framed to make suggestions to contain expression of opinion  or to elicit the opinion of Government  or a hypothetical issue is not in order..

చాలా క్లారిటీ జరుగుతున్నది. గడచిన కొద్ది రోజులుగా ఈ హౌస్‌లో క్వశ్చనవర్ జరుగుతున్న తీరును  గురించి నేను చెబుతున్నాను.  దయచేసి మీరు గమనించండి. ఎటువంటి దానికి అయినా జవాబులు  చెప్పడానికి ప్రభుత్వం సంసిద్ధంగా వుంది but not to questions, if at all there is any discussion the Government is ready to discuss it in a different t form.  Let them come in a different form, which is allowed by you, the Government is prepared to answer the question.

(అంతరాయం )

MR. SPEAKER: Thank you.  Now Leader of Opposition.

( Interruption  from Ruling Party)

శ్రీ పయ్యావుల కేశవ్ : బ్రహ్మిణీకి బాగా కొమ్ము కాస్తున్నారు మీ అందరూ కలసి.

MR. SPEAKER: It is about water but not about mining.

డా.ఎస్.శైలజానాథ్ (శింగనమల): అధ్యక్షా,    దేశం తెలుసు కోవాలి.    బ్రాహ్మణితో వాటాలు మీకున్నాయేమో, మాకెవరికీ యిక్కడ లేవు.  సార్, ఈ ఇష్యూలో, ఈ హౌస్‌లో కేవలం బ్రాహ్మణీ స్టీల్సుపైన ఎన్ని సార్లు చర్చలు సాగిస్తారు సార్?  ఎన్నిసార్లు ఈ ఇష్యూ పైన చంద్రబాబు నాయుడు గారు మాట్లాడతారు?  అది చెప్పాలి యిక్కడ.  ఏం కొత్త విషయం వుంది యిక్కడ.  మొన్న మాట్లాడారు, 24 అక్టోబర్  మాట్లాడారు. లాస్ట్ యియర్ మాట్లాడారు.  ఞఞ•

మి. స్పీ : ప్లీజ్.....  మొన్న జరిగిన చర్చ  నీటి వాటాల గురించి. this is about mining.

---

• Expunged as ordered by the Chair

( Interruptions )

It is not going to be recorded. Please resume your seats. Chandrababu Naidu garu.

(అంతరాయం )

I told very clearly, it is about water.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ రోజు మా సభ్యులు అడిగింది షుగర్ ఫ్యాక్టరీ పెడతామని బ్రౌన్ షుగర్‌కి మీరు పర్మిషన్ యిచ్చినట్లుందని ఎగ్జాంపిల్‌గా చెప్పాడు అధ్యక్షా. అదే మంత్రి గారు ఏం మాట్లాడారో రికార్డులు మీరు చూడండి. దానిని మీరు ఎలవ్ చేశారు. మంత్రి గారు ఏం మాట్లాడారో, ఒక పార్టీని గురించి వారు మాట్లాడటం అది ఏ విధంగా సబబో , మరి దానిని మీరు ఎలా ఎలవ్ చేశారు? దానిని గురించి నేను మాట్లాడను.

ఒక ఎగ్జాంపిల్ అధ్యక్షా, ఇది కర్ణాటక పిసిసి వేసిన బుక్ . మేము వేసిన బుక్ కాదు. కర్ణాటకలో పిసిసి వేసిన బుక్ యిది. అక్కడ పోరాటం చేస్తున్నారు.

ఇక్కడ అదే విధంగా .....ఞఞ • a threat to democracy

. అదే విధంగాఞఞఅని కర్ణాటకలో వేసిన బుక్ అధ్యక్షా. ఒక ఞఞ సపోర్టు చేసే ఈ కాంగ్రెసు పార్టీని ఏమనాలో మీరు ఒకసారి ఆలోచించండి అధ్యక్షా. ఞఞ ఈ కాంగ్రెసు పార్టీ సపోర్టు చేస్తే, మేం యిక్కడ సమర్థించాలా అని మేం అడుగుతున్నాం? మీరు సమర్థించండి. తేల్చుకుందా ప్రజలలో. ఈ కాంగ్రెసు పార్టీ వారే కర్ణాటకలో సిబిఐ వేశారు. దానికైనా మీరు సిబిఐ వేయండి. సిబిఐని మీ కాంగ్రెసే వేసింది. మీ కాంగ్రెసు పార్టీయే వేసింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వేశారు. దానిని మీ ముఖ్యమంత్రి క్యాన్సిల్ చేశారు. ముందు దానికి సంబంధించి సమాధానం చెప్పండి. మళ్లీ మాట్లాడదాం . దీని పైన నేను కాదు తలవంచుకోవాల్సింది. మీ కాంగ్రెసు పార్టీ ఞఞ మీ ప్రభుత్వం ఆర్డర్సు వ్యతిరేకంగా యిచ్చారు. కేంద్ర ప్రభుత్వం యిచ్చింది. అలాంటి వ్యక్తిని ఞఞ మేం కాదు సపోర్టు చేసింది.

MR. SPEAKER : It is not going into records.

(అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, నాకు కొంత సమయం కావాలి. నేను యిందాకే చెప్పాను. ఈ రాష్ట్రంలో పారిశ్రామికీకరణ మీద తెలుగు దేశం పార్టీ వహిస్తున్న ఞఞ గురించి నేను ఖచ్చితంగా ఈ సభ ద్వారా ప్రజలకు చెప్పవలసిన అవసరం వుంది అధ్యక్షా.

---

• Expunged as ordered by the Chair

అధ్యక్షా, ఆయన ముఖ్యమంత్రిగా వుండగానే ఈ రాష్ట్రంలో ఫ్యాక్షనిజం మీద ఒక కమిటీ వేశారు. దేవేందర్ గౌడ్ గారు హోం మినిస్టరుగా వున్నప్పుడు , తర్వాత పరిటాల రవి గారు చనిపోయిన సందర్భంలో కూడా ఈ రాష్ట్రంలో ఫ్యాక్షనిజం నిర్మూలన కోసం ఒక కమిటీ వేయడం జరిగింది. దేంవేంద్ర గౌడ్ గారి అధ్యక్షతన .... వినాలి అధ్యక్షా, సభ వినాలి. అధ్యక్షా, గౌరవ ప్రతి పక్ష నాయకుడు ఈ రోజు ఏ స్థాయికి దిగజారి మాట్లాడుతున్నది, ఏ స్థాయికి దిగజారి ప్రవర్తిస్తున్నదీ ఈ రాష్ట్ర ప్రజలకు తెలియాలి. ఆయన చరిత్ర ప్రజలకు తెలియాల్సిన అవసరం వుంది.

MR.SPEAKER: Please confine to the subject.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ :అధ్యక్షా, దేవేంద్ర గౌడ్ గారు వేసిన కమిటీలో నేను కూడా వున్నాను ఫ్యాక్షన్ కమిటీలో. ఆ వేసినటువంటి కమిటీ యిచ్చినటువంటి రిపోర్టు ఏ ఫ్యాక్షనిజం అయినా ఎందుకు మాట్లాడలేదు అంటే, ఆ ప్రాంతంలో ప్రధానంగా 3 సమస్యలను పరిష్కరించాలి. ఒకటి ఇరిగేషన్, రెండు ఎడ్యుకేషన్, మూడు ఇండస్ట్రియలైజేషన్.

బాధ్యత కలిగిన ముఖ్యమంత్రిగా రాజశేఖర రెడ్డి గారు అనంతపురం, కడప జిల్లాలు రెండూ ఫ్యాక్షనిజం కలిగిన జిల్లాలు అన్న వుద్దేశ్యంతో కడప జిల్లాలలో ఇరిగేషన్ పేరు కింద పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్‌ను తీసుకు వస్తే దానిని ఆ పార్టీ వారు వ్యతిరేకించారు. తెలుగుదేశంపార్టీ వ్యతిరేకించింది.

అలాగే పారిశ్రామికీకరణ విషయానికి వస్తే, బ్రహ్మణీ స్టీల్స్ గురించి ఇండస్ట్రీస్ మినిస్టరుగా నేను చెప్పవలసిన అవసరం వుంది. బ్రహ్మణీ ఫ్యాక్టరీని అనంతపురం జిల్లాలో పెట్టుకుంటామని వారు అన్నారు. ఆ ఫ్యాక్టరీ కనుక పెడితే ........

(అంతరాయం )

ఉ.10.10

వినమనండి అధ్యక్షా. ఊరకే గాలి పోగుచేసి గోలచేసి బయటకు‌ౣౣ • తప్ప వీరికి మాట్లాడటం రాదు. గాలిపోగుచేసి ౣౣ

MR. SPEAKER: He is the Industries Minister of State. He has a right to answer.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: చంద్రబాబునాయుడుగారికి ౣౣవినమనండి. ౣౣ నేను చెప్పేది కూర్చుని వినమనండి. ౣౣ కూర్చోమనండి, ఏదైనా మాట్లాడదాము.

MR. SPEAKER: Please resume your seats.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అంతేగాని గాలిపోగుచేసి గోలచేసి ౣౣ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎట్లా ఒప్పుకుంటాము. ఈ రాష్ట్ర అసెంబ్లీలో ఖచ్చితంగా సమాధానం చెబుతాము.

---

• Expunged as ordered by the Chair

(ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియంవద్దకు వేగంగా వచ్చారు.)

శ్రీ పయ్యావుల కేశవ్: మంత్రిగారు ఏమి మాట్లాడుతున్నారు సర్,

(అంతరాయం)

MR. SPEAKER: House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 10.12 am for 15 minutes.)

ఉ.10.40

(The House reassembled at 10.47 A.M of the Clock of the House and the Hon'ble Deputy Speaker took the Chair.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

**ప్రశ్న నెం.163 (1837) (కొనసాగింపు)**

(ఈ దశలో తెలుగుదేశం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.)

MR. DEPUTY SPEAKER: That is a very positive welcome. Thank you very much. Yes. We will first finish.......

శ్రీ ఎర్రబల్లి దయాకర్ రావ్ః సార్, రేవంత్ రెడ్డి గారు మాట్లాడడానికి అవకాశమివ్వాలి......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఇందాక పిఆర్పి సభ్యులు కన్న బాబు గారు మాట్లాడుతున్నారు.... వారు మాట్లాడిన తరువాత మినిస్టర్ గారు ఆన్సరిస్తారు. I will give him an opportunity. Let the Minister answer.

(Interruptionsfrom T.D.P.Members)

From PRP I think Kanna Babu garu was the last speaker. I will give. I will give.

డా. జె.గీత (సమాచారశాఖమంత్రి)ః సార్, ఇందాక నేను పాయింటాఫ్ ఆర్డర్ అన్నప్పుడు కూడా నాకు అవకాశం రాలేదు....

(Interruption from T.D.P.Members)

MR. DEPUTY SPEAKER: As Leader of the House she can speak.

DR. J. GEETHA : Sir, please refer to Kaul & Shakdhar, Page 492. Last para. “A question must not make or imply a charge of personal character, insinuation and introduction of personal element in questions and answers which have been deprecated by the Speaker.” వాళ్లు ఏదైనా మాట్లాడవచ్చు కాని మేం పాయింటాఫ్ ఆర్డర్ అడిగినా అప్పుడు నాకు అవకాశం రాలేదు. The second thing...Sir, I have something more to say. దయచేసి మైకు కట్ చేయకండి..... According to Kaul & Shakdhar – Page 493. “A question must not repeat, in substance, questions already answered or to which an answer has been refused. Repetition of questions, which have, already, been answered, is treated as an abuse of the right of questioner or calculated to obstruct prejudicially affect the procedure of the House.” These two things are there and we are going against the rules and the Parliamentary procedure. I would like to add here that …

(Interruptions from T.D.P. Members)

I have to say, Sir. ఇందాక ఈఈ • అంటూ వాళ్లిష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. I know that this has not gone into the record. But, still, it is very, very strong word.

MR. DEPUTY SPEAKER: Let me interrupt Madam. Anything, which has been said un-parliamentary or does not live upto the standards of the House will, certainly, be expunged from either sides. We will definitely take care of that. We will take care of that.

DR. J. GEETHA : A message has gone down to the public at large.

MR. DEPUTY SPEAKER: We will take care of that.

DR. J. GEETHA : Sir, let me finish. ఇప్పుడు వాళ్లు మమ్మల్ని ఈఈ గుర్తించలేదంటున్నారా?

MR. DEPUTY SPEAKER: The proceedings will be examined and anything un-parliamentary from any side will, certainly, be expunged. It is very clear. Time and again we have reiterated that and there is absolutely no problem.

(interruptions from T.D.P.Members)

డాక్టర్ జె. గీతః నేనేం చెప్పాలనుకున్నానంటే అధ్యక్షా, మమ్మల్ని వారు ఫలానా అని గుర్తించలేదంటున్నా రా?

(At this juncture, Sri Anam Ramanarayana Reddy was on his legs.)

Dr. NAGAM JANARDHAN REDDY: Let the Minister sit down.

MR. DEPUTY SPEAKER: Janardhan Reddy garu, this is not proper. All of us have to contribute to maintain the dignity of the House. Please do not behave in such a manner, which will reflect on the dignity of the House. Please do not do that. Please do not do that.

---

• Expunged as ordered by the Chair

ఉ.10.50

All of us have to contribute to maintain the dignity of this House. Please do not behave in such a manner, which will reflect on the dignity of the House. Please, do not do that.

డాక్టర్ జె. గీత : సార్, నేనొక విషయం చెప్పదలుచుకున్నాను. వాళ్లు మామీద ఎన్నో అభియోగాలు మోపుతున్నారు. 18.2.2002 న జారీ చేయబడిన ఒక జీఓ ను నేను గుర్తు చేస్తున్నాను. Transfer of mining lease held by G. Rammohan Reddy.. 64.20 acres ను ఓబులాపురం మైన్స్‌కు అప్పుడు ఇచ్చిందెవరు? 2002లో అధికారంలో ఉన్నదెవరు సార్?

MR. DEPUTY SPEAKER : Let me advise the Members.....

DR. J. GEETHA: Sir, facts to be told. Story అంతా one sided గా పోతోంది. We have to tell the facts Sir. మాది మేము చెప్పాలి కదా సార్.

MR. DEPUTY SPEAKER : Yes, you have every right to reflect the Government's stand on that. Let me explain. To the best of my knowledge, we have discussed substantially on this issue in several forms over the past three years. Let us not go into that again.

(At this juncture, Sri Kanna Laxminarayana was requesting for an opportunity to speak.)

Minister garu, I will give you an opportunity. Please, have some restraint. Now, Minister for Mines, please speak.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, ఓయంసి కి మంజూరు చేసిన రెండు లీజులలో– వాళ్లు నెలకొల్పే పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించేంత వరకు త్రవ్వకాలు చేయకూడదనే నిబంధనేదీ లేదు. వీళ్లు దరఖాస్తు పెట్టుకున్నపుడు కూడా లోకల్ సేల్స్, ఎక్స్‌పోర్ట్ మరియు వ్యాల్యూ అడిషన్ అని చెప్పడం జరిగింది. మంజూరు చేసిన రెండు లీజులలో వీళ్లు ఇంతవరకు వెలికి తీసింది కేవలం 54 లక్షల టన్నులు మాత్రమేనన్నది వాస్తవం . వీళ్లు మన రాష్ట్రంలో నిర్మిస్తున్న ఉక్కు పరిశ్రమలకు దాదాపు 800 మిలియన్ టన్నుల ముడి ఖనిజం అవసరం వుంది. కానీ వీళ్లకు మంజూరు చేసిన లీజులలో కేవలం 66 మిలియన్ టన్నుల ఖనిజం మాత్రమే ఉంది. అందుకే ముడి ఖనిజం కోసం కర్ణాటక ఇతర ప్రాంతాలపై ఆధారపడి ఈ పరిశ్రమ పెట్టడానికి ముందుకు వచ్చిన మాట వాస్తవం . ఇప్పటికే వీళ్లు ముద్దనూరు వద్ద ఏర్పాటు చేస్తున్న పరిశ్రమకు రూ. 1700 కోట్లు ఖర్చు చేశారు.

జీఓ నెం . 151 కు సంబంధించిన వివాదాలు హైకోర్టులో పెండింగులో వున్నాయి. దీనిపై గతంలో కూడా చర్చ జరిగింది. దీని మీద నాగం జనార్ధన్‌రెడ్డిగారు PIL వేయడం జరిగింది. ఈ విషయం హైకోర్టులో పెండింగులో వున్న మాట వాస్తవమని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇప్పటికే అనేక

పర్యాయాలు తెలుగుదేశం పార్టీ వాళ్లు ఓయంసి మీద ఎన్నో ప్రశ్నలు వేయడం జరిగింది. నాగం జనార్ధన్‌రెడ్డిగారైతే ప్రత్యేకించి ఈ ఓయంసి పట్ల ౙౙ * వ్యవహరిస్తున్నారు.

(అంతరాయం)

MR. EPUTY SPEAKER : Let me advise. Minister garu, do not attribute motives to any Member.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి(మునిసిపల్‌శాఖమంత్రి): (మైకు లేదు) ౙౙ అనే పదం కోర్టులో సహజంగా వాడే పదం, అందులో తప్పేమీ లేదు.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి : ఇప్పటికే జనార్ధన్‌రెడ్డిగారు దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో Implead Petition వేయడం జరిగింది. అయితే ఆయన వేసిన ఇంప్లీడ్ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించడం జరిగింది. ఇవన్నీ చూస్తుంటే మాకు అర్థమవుతున్నదేమంటే బళ్లారి కంపెనీ దగ్గర తెలుగుదేశం పార్టీ వాళ్లు ముడుపులు తీసుకున్నారనే మాట వాస్తవమనిపిస్తోంది. ఇంతవరకు జనం అంటుంటే విన్నాం, ఇప్పుడు ప్రత్యక్షంగా చూడడం జరుగుతోంది.

(అంతరాయం)

ఈ ప్రభుత్వమైతే పారదర్శకతతో వ్యవహరిస్తోంది. బళ్లారి కంపెనీకి, ఓయంసి ల మధ్య సరిహద్దుల వివాదం ఏర్పడినప్పుడు మన ముఖ్యమంత్రి రోశయ్యగారు సిబిఐ ఎంక్వైరీ కూడా వేయడం జరిగింది. అయితే ఆ ఉత్తర్వులు చెల్లవని కోర్టు తీర్పునివ్వడం జరిగింది. దానికి మేము S.L.P. కూడా వేయడం జరిగింది. ఇవన్నీ చేస్తున్నపుడు, ప్రభుత్వం ఏరకంగా వ్యవహరిస్తోందో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఇండస్ట్రీకి సంబంధించి వాళ్లు రూ. 20,000 కోట్లు పెడుతున్నారు. వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలో ఒక మంచి ఇండస్ట్రీ వస్తుంటే దాన్ని అడ్డుకోవడానికి తెలుగుదేశం పార్టీ వాళ్లు అడ్డుపడే ప్రయత్నం చేస్తున్నారు. అక్కడి నిరుద్యోగ యువకులు తెలుగుదేశం పార్టీ వ్యవహారాన్నంతా గమనిస్తున్నారు. ఆ ఇండస్ట్రీ ఆగిపోతే గనుక తప్పకుండా వాళ్లు భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీకి గుణపాఠం చెబుతారు. ఈ విషయానికి సంబంధించినవన్నీ హైకోర్టులో పెండింగులో వున్నాయి. ప్రతిసారీ దీని మీద చర్చ తీసుకురావడం మంచి పద్ధతి కాదని ఈ సభాముఖంగా వారికి తెలియజేస్తున్నాను.

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, నేనేదో ఓయంసి మీద కక్ష కట్టాననే మాటన్నారు. నాకు వారి మీద ఏ కక్షా లేదు. ఈ ప్రభుత్వ చర్యల వలన, ప్రభుత్వ ఖజానాకు రావలసిన లక్షల కోట్ల రూపాయలు ఈరోజు దోపిడీకి గురవుతుంటే దాన్ని ఎలా ఆపాలనే ప్రయత్నమే తప్ప నాకు ఇంకొక ఉద్దేశ్యం లేదనే మాట మనవి చేస్తున్నాను. రెండో విషయం ఏమంటే – మేమేదో బళ్లారి కంపెనీతో కుమ్మక్కయ్యామని, టిడిపి వాళ్లు లంచాలు తీసుకున్నారని మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వం జీఓ నెం . 723 ను జారీ చేసి సిబిఐ ఎంక్వైరీని వేసింది. ఈ ప్రభుత్వం వేసినవన్నీ కోర్టుల్లో వీగిపోతున్నాయి, అంటే ఈ

* Expunged as ordered by the Chair

ప్రభుత్వం బళ్లారి ఐరన్ ఓర్ కంపెనీతో కుమ్మక్కయిందా? మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఎలా ఇచ్చారు మీరు ఈ జీఓ?

సుప్రీంకోర్టులో implead petition వేసిన విషయం గురించి మాట్లాడారు. సుప్రీంకోర్టులో నేను ఇంప్లీడ్ పిటిషన్ వేస్తే .. ప్రభుత్వం ఇక్కడ వుంది కదా, మీరు అవసరం లేదని చెప్పిందే గానీ నన్నేమీ తప్పుబట్టలేదని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. మేటర్ మొత్తం చదువుకోమని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం జారీ చేసిన జీఓలన్నీ పోతున్నాయి. లీడర్ ఆఫ్ ది హౌస్ కు చెబుతున్నాం, కనీసం సిబిఐ ఎంక్వైరీ కూడా చేయించలేని అసమర్థత మనకు వచ్చింది. మీరు వేసిన ఆర్డరే సిబిఐ ఎంక్వైరీ, మేము కాదండీ. కోర్టులో అప్పీల్ చేసుకని సిబిఐ ఎంక్వైరీ చేయించవలసిన బాధ్యత మీమీద వుందా లేదా అని అడుగుతున్నాను.

ఉ.11.00

ఈ రోజు ఒకవైపు దోపిడీ జరుగుతుంది. నేను వాస్తవాలు మాట్లాడుతున్నాను. కొన్ని ప్రశ్నలు అడుగుతాను. ఈ నోట్‌ఫైల్ మీ ముందు పెట్టమనండి. ఇది కాప్టివ్ మైనింగ్ కాదని అంటున్నారు. క్లియర్‌గా చదివి వినిపించాను. ఆ రోజు ఉన్న మంత్రిగారు నోట్‌ఫైల్‌లో సంతకం పెట్టిన దానిలో బికాజ్ ఆఫ్ ఇండస్ట్రీ వాళ్లు ఇక్కడ తీసుకువస్తున్నారు కాబట్టి మిగిలిన వాటి కంటే వీటికి ప్రియారిటీ ఇచ్చి వీరికి అలాట్ చేస్తున్నామని స్పష్టంగా వ్రాశారు. నేను రైట్ టు ఇన్ఫర్మేషన్‌లో ఈ ఫైల్స్ అన్నీ తీసుకున్నాను. ఇది కాప్టివ్ మైనింగ్ అయినప్పుడు ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయల మైనింగ్‌ను ఎక్స్‌పోర్ట్ చేసి ౙౙ •అధికారం ఎలా ఉంది? దానిని ఎలా ఇస్తారు? ఇప్పటి వరకు అక్కడ ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయి? మూడు సంవత్సరాల క్రితం ఫ్యాక్టరీని సంవత్సరంన్నరలో ప్రారంభం చేస్తామని అన్నారు. ఇప్పటి వరకు కాంపౌండ్, ఆఫీస్ బిల్డింగ్ మాత్రమే అయింది. మంత్రిగారు రూ.1300 కోట్లు ఖర్చు పెట్టారని చెప్పారు. రూ.1300కోట్లు పనులు జరిగాయని మంత్రిగారు నిరూపించగలిగితే నేను రాజీనామా చేస్తాను, నిరూపించలేకపోతే మంత్రిగారు రాజీనామా చేయాలి.

శ్రీ కురసాల కన్నబాబుః గత కొన్ని సంవత్సరాలుగా ఎప్పుడు సభ జరిగినా............

డా.నాగం జనార్థన రెడ్డిః మధ్యలో ఎలా ఆపుతారు?

మిస్టర్ స్పీకర్ః ఎలా జనార్థన్ రెడ్డిగారు? You can not get into a debate.

డా.నాగం జనార్థన రెడ్డిః ఆ ఫ్యాక్టరీ కోసం రూ.1300 కోట్లు ఖర్చు పెట్టిందని చెప్పారు. వీళ్లు పంపించిన దానిలో వారి కెపాసిటీ రూ.20 కోట్లు ఉందని చెప్పారు. ఇదే ప్రభుత్వం రూ.20 వేల కోట్లు ఫ్యాక్టరీ పెడుతున్నామని ప్రభుత్వం చెప్పింది. రూ.1300కోట్లు అక్కడ ఖర్చు పెట్టలేదు. అక్కడ కాంపౌండ్ వాల్,

• Expunged as ordered by the Chair

బిల్డింగ్ తప్ప ఏమి లేదు. రూ.1300 కోట్లు ఖర్చు చేసినట్లు నిరూపించలేకపోతే మంత్రిగారిని రాజీనామా చేయమనండి, నిరూపిస్తే నేను రాజీనామా చేస్తాను.

**( Hon'ble Deputy Speaker in the Chair)**

శ్రీ కురసాల కన్నబాబుః ఎప్పుడు ఈ హౌస్ జరిగినా గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిసారీ బ్రాహ్మణీ స్టీల్ గురించి, ఓబుళాపురం గురించి చర్చ జరగకుండా ఉండడం లేదు. ప్రతిసారీ ఈ రెంటి చుట్టూ తిరుగుతుంది. ప్రయివేటు కర్మాగారం అని అనుకుంటూ, ప్రయివేటు వ్యవహారం అనుకోకుండా టిడిపి , కాంగ్రెస్ పార్టీల స్వంత వ్యవహారంలాగా భావించడం వల్ల ఈ పరిస్థితి వస్తుంది. బ్రాహ్మణీ స్టీల్స్ అన్న వెంటనే రాజకీయపరమైన వ్యవహారంలాగా మారడం ఈ రెండు పార్టీల వైఖరే దీనికి కారణం . ఈ రోజు బ్రాహ్మణీ స్టీల్సుకు 10,700 ఎకరాలు ఇస్తామంటే ఎవరూ అడ్డు చెప్పలేదు. అప్పుడు మేము కూడా వెళ్లి చూశాము. దీనిని కాప్టివ్ మైన్‌గా ఇచ్చిన మాట వాస్తవము. అధికారికంగా కేంద్రప్రభుత్వానికి వ్రాసిన నివేదికలో ఈ విషయం స్పష్టంగా ఉంది. దీనిపై రెండు మూడు ప్రశ్నలు అడుగుతాము.

MR. DEPUTY SPEAKER: This is only Question Hour. You cannot make it a debate. Do not go into details.

శ్రీ కురసాల కన్నబాబుః ఓబుళాపురం మైన్ ఉంది కాబట్టి ఫ్యాక్టరీ ఇచ్చాము. ఫ్యాక్టరీ ఇప్పటికి పూర్తి అయి ఉండాలి. కాని 2010నాటికి పూర్తయ్యే పరిస్థితి కనపడడం లేదు. మైన్ తరిగిపోతుంది. రేపు మరల ఎక్కడ నుండో తెచ్చి చేయగలిగే పరిస్థితి ఉంటుందా? ఈ ఇంతవరకు బ్రాహ్మణి స్టీల్‌కు సంబంధించి భూమికి రు.2కోట్లు చెల్లించింది. కాని ఈ భూమిని ప్రయివేటు బ్యాంకులో సుమారు రూ.350కోట్లకు తనఖా పెట్టినట్లు ప్రచారం జరుగుతుంది. అది నిజమా, కాదా? బ్రాహ్మణీ స్టీల్స్ సంస్థ ప్రమోటర్సు దీనిని కాంప్లికేటెడ్ చేసే విధంగా ప్రకటనలు ఇవ్వవద్దని ప్రభుత్వం సూచించాలి. సంస్థ రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం వల్ల సగం జటిలం అవుతుంది. గత కొద్ది కాలంగా రూ.1320 కోట్లు ఓబుళాపురం నుండి సంపాదించాము దానిని ఇందులో పెట్టుబడిగా పెడుతున్నామని గాలి జనార్ధన్ రెడ్డిగారు అన్నారు. ఆ విధంగా ఆయన పేపర్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చినప్పుడు చూశాను. ఆయన ఈ కంపెనీకి ప్రమోటర్. అక్కడ వాస్తవంగా ప్రహరీ తప్ప ఇంకేమి నిర్మాణం జరగలేదు. ఓబుళాపురం నుండి ఆదాయం వస్తేనే చేస్తారా? లేకపోతే చేయరా? దీనికి సంబంధించి ఫైనాన్షియల్ క్లోజర్ ఇన్‌ఫర్మేషన్ ప్రభుత్వం దగ్గర ఏమి ఉంది? ఆ భూమిని తనఖా పెట్టి ప్రయివేటు బ్యాంకు దగ్గర లోన్ తీసుకున్నారా? ఆ సమాచారం ప్రభుత్వం వద్ద ఉందా? ఈ సంస్థ ఎప్పటిలోగా కర్మాగారాన్ని పూర్తి చేస్తుంది? ఎప్పటిలోగా తీసుకువస్తామని ప్రభుత్వానికి తెలిపిందా? ఫలానా టైమ్‌కు పూర్తి చేయమని ప్రభుత్వం చెప్పిందా? దాని గురించి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః క్వశ్చన్ అవర్‌ను క్వశ్చన్ అవర్‌లాగా ఉపయోగించుకోండి.

శ్రీ గుండ మల్లేష్(బెల్లంపల్లి)ః అధ్యక్షా, ఈ అసెంబ్లీలో చాలా సందర్భాలలో ఈ ఓబుళాపురంకు సంబంధించిన మైన్స్ పైన చర్చకు వస్తుంది. ఈ వ్యవహారం చూస్తే బయటి ప్రజలకు అగమ్యగోచరంగా ఉందని అనుకుంటున్నారు. ప్రభుత్వం ఎకరానికి రు.18,500 లు చొప్పున 10,675 ఎకరాలు క్యాబినెట్ ఆమోదం

చేసి ఇచ్చిన మాట వాస్తవమేనా? కేంద్ర ప్రభుత్వం దీని మీద సిబిఐ ఎంక్వైరీ వేసిందా? ౚౚ • అరికట్టాలనే ఉద్దేశం ప్రధానమంత్రితోపాటు, క్యాబినెట్ మంత్రులకు ఉన్న మాట వాస్తవమేనా? కర్నాటకలో దీనికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా పెద్ద ఉద్యమం జరుపుతున్న మాట వాస్తవమేనా? ఈ రోజు అక్కడ ఫ్యాక్టరీ లేదు. కాని మన ఖనిజ సంపద విదేశాలకు అమ్ముడు పోతుంది. ఈ ఫ్యాక్టరీ పేరుతో విదేశాలకు అమ్మడం నిజమా, అబద్ధమా చెప్పాలని కోరుతున్నాను.

ఉ 11.10

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సర్, తమరి ద్వారా హౌస్‌లో వున్నటువంటి గౌరవసభ్యులందరికీ నమస్కారాలు చేసి చెప్పేదేమంటే శాసన సభ అంటే ఒక శాసన సభలాగా నడిచే విధంగా శాసనాలు చెయ్యడానికి, సమస్యల మీద మాట్లాడడానికి అందరమూ ఇక్కడకు వచ్చాము. దీనిని ఒకౚౚ తయారుచేస్తున్నారు. దయచేసి వినండి. అటు మాట్లాడినప్పుడు గానీ, ఇటు మాట్లాడినప్పుడు గానీ కాస్త ఓపిక పట్టాలి. ఇప్పుడు ప్రతిపక్షంలో మాట్లాడేటప్పుడు ..

( అంతరాయం )

వినండి వాస్తవాన్ని, ప్రజలు అనుకుంటున్నారు మీది శాసన సభా, ౚౚఅని ప్రజలు అనుకుంటున్నారు. మనమందరమూ కూడా కాస్త ఆలోచన తెచ్చుకోవాలి. అందుకనే దయచేసి అందరికీ నమస్కారాలు చేసి చెబుతున్నాను. ప్రతిపక్షాలు అడిగేటప్పుడు వినే ఓపిక మీకు వుండాలి, మీరు మాట్లాడేటప్పుడు, మీరు సమాధానం చెప్పేటప్పుడు వినే ఓపిక మాకందరికీ వుండాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : సభా సమయాన్ని మీరు దీని కోసం ఉపయోగించుకుంటే ఎలా?

శ్రీ జూలకంటి రంగారెడ్డి : ఆవేదనతో చెబుతున్నాను సర్. ఇది ప్రభుత్వ ఆస్తి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ప్రశ్న అడగండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సర్, ఇది ప్రజల ఆస్తి. ప్రజల ఆస్తిని కాపాడడానికి మనమందరమూ ఇక్కడకు వచ్చాము. వారు 18 మాసాలలో బ్రాహ్మణి స్టీల్ ఇండస్ట్రీ నిర్మాణం పూర్తి చేసి అనేక మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తారనే ఉద్దేశ్యంతో వేల ఎకరాల భూములు లీజుకు తీసుకొని ఆ రకంగా ఇది చేయడం జరిగింది. ఇప్పుడు వేల కోట్ల రూపాయల ఖనిజ సంపదను విదేశాలకు తరలిస్తుంటే దానిని ఏ విధంగా అనుమతిస్తున్నారు? కాబట్టి వెంటనే మీరు ఆ రకంగా తీసుకుపోకుండా చర్యలు తీసుకోండి. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు ............

( అంతరాయం )

• Expunged as ordered by the Chair

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ప్రశ్నోత్తరాల సమయంలో మీరేం మాట్లాడాలో మీకే అర్థం కాలేదు. నేను చెప్పాలా మీకు. I have given you more than three minutes of time.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : దీని పైన సమగ్రంగా హౌస్ కమిటీ వేయండి.

డా. జయప్రకాష్ నారాయణ(కూకట్‌పల్లి) : అధ్యక్షా, మిత్రులను కోరేది When elephants make love or fight, the grass beneath their feet will get crushed. ఈవేళ త్వం శుంఠ: అంటే త్వం శుంఠ: అని సభలో వున్న రెండు పెద్ద పార్టీలు కొట్టుకోవడం చేత ప్రజా సంక్షేమం దెబ్బతింటుంది.

(Interruptions from Telugu Desam Party Benches)

ఉపన్యాసాలు మీరంతా ఇవ్వవచ్చా? అంటే మీరంతా ఇష్టం వచ్చినట్లు మాట్లాడవచ్చా? This is my time. I have a right to speak and you have no right to object to that. You should extend courtesy. దీనిలో ప్రజా సంక్షేమాన్ని కాపాడవలసినటువంటి మూడు అంశాలు వున్నాయి. నిర్దిష్టంగా 3 ప్రశ్నలు అడుగుతాను.మొట్టమొదటిది రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్. విశాఖ పట్టణం స్టీలు ప్రాజెక్టు అఫీషియల్ నేమ్ అది. వారు.. mining కోసమని అప్లికేషన్ పెట్టారా, వారికి మీరు ఆ అప్లికేషన్ మంజూరు చేశారా? చేయకపోతే వారు అప్లికేషన్ ఇచ్చినట్లయితే అది ప్రభుత్వ రంగ సంస్థ మన రాష్ట్రంలో, ఎంతో పోరాడి సాధించుకున్న సంస్థ ఈ రాష్ట్రంలో. వారికి Mine మంజూరు చేస్తుందా ఈ రాష్ట్రంలో? మొట్టమొదటి ప్రశ్న. రెండవది ఈ సమస్య అంతా ఎక్కడ ఉత్పన్నమయిందంటే మైనింగ్ లైసెన్స్ ఇచ్చినప్పుడు దానికి పెద్దగా గిరాకీ లేదు, తరువాత ఏ కారణం గానో అంతర్జాతీయ మార్కెట్‌లో పరిస్థితులు మారి గిరాకీ పెరిగి వేల రూపాయలకు ప్రతి టన్ను అమ్ముకొనే అవకాశం పెరిగింది. కాబట్టి First come first served అనే బేసిస్ కాకుండా Competitive bidding basis మీద ఇక నుంచీ మైన్స్ మంజూరు చెయ్యడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా? దాని కోసం నిబంధనలను సవరించాలని చెప్పి కేంద్ర ప్రభుత్వాన్ని కోరడానికి మీరు సిద్ధంగా వున్నారా? లేకపోతే లాలూచీ పడి ఈ పార్టీగానీ, ఆ పార్టీగానీ, ఈ కంపెనీ గానీ, ఆ కంపెనీ గానీ కేవలం కొంతమందికి మాత్రమే మైన్‌లను అస్మదీయులకు మంజూరు చేసే ఏర్పాటు చేస్తారా? 3వ ప్రశ్న ఇప్పటికీ ఏ కారణంగా అయినా కానివ్వండి ఒక కంపెనీకి అనుకోకుండా Wind Fall Profits వచ్చాయి. అంతర్జాతీయంగా విండ్ ఫాల్ ప్రాఫిట్స్ వస్తే విండ్ ఫాల్ ప్రాఫిట్స్ ట్యాక్స్ వేస్తారా? అంటే ఆ వచ్చిన లాభంలో కొంత భాగంను అంటే గణనీయమైన భాగం ఖజానాకు చేరేట్లుగా. ఆ విండ్ ఫాల్ ప్రాఫిట్ ట్యాక్స్‌ను వెయ్యడం కోసమని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధముగా వుందా? కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపిస్తుందా? ఈ మూడు ప్రశ్నలు దాటవేయకుండా, ఒకళ్లొనొకళ్లు తిట్టుకోకుండా నిర్దిష్టంగా సమాధానం చెబితే ప్రజా సంక్షేమం నిలబడుతుంది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర): అధ్యక్షా, మనం చర్చించినటువంటి అంశం ఓబుళాపురం మైన్స్. ఈ అంశం అనేకసార్లు ఈ సభలో చర్చకు వచ్చింది. నేనేమీ అబ్జెక్ట్ చేయడం లేదు. దీని మీద మనం చర్చించవచ్చా, లేదా అనే దానిమీదనే స్పష్టంగా మీద్వారా సభ దృష్టికి తీసుకురాదలచాను. ఈ అంశం అనేకసార్లు సభలో చర్చకు వచ్చింది. సత్యాలన్నీ కూడా మంత్రిగారు చెప్పారు. అయినప్పటికీ కూడా ఈ అంశాన్ని సభలో చర్చించవచ్చా, లేదా అనేది ....

( అంతరాయం )

No, No, I am quoting from Kaul and Shakdhe rపుస్తకంలోనిది నేను చెబుతున్నాను, దయచేసి వినండి. పేజి నెం.1066, it says that "Discussions on matters pending adjudication before courts of law should be avoided on the Floor of the House, so that the courts function uninfluenced by anything said outside the ambit of trial in dealing with such matters." ఇంత క్లియర్‌గా ఈ అంశం మీద మనం నిత్యం కోట్ చేస్తున్నటువంటి ఈ పుస్తకంలో స్పష్టంగా చెప్పిన తరువాత కూడా ప్రతిసారీ ఈ హౌస్‌లో ఈ అంశం చర్చించవచ్చా లేదా అనేది మీ విజ్ఞతకు మేము వదిలి వేస్తున్నాము. దయచేసి ఇప్పటి వరకూ మంత్రిగారు ఆల్‌రెడీ సత్యాలన్నీ చెప్పారు. ఇంతటితో ఈ విషయాన్ని ఆపి మిగతా ప్రశ్నలకు వెళితే మంచిదేమో అధ్యక్షా. నేను ఎందుకు చెబుతున్నానంటే క్వొశ్చన్ అవర్ అనేది సభలో వున్న సభ్యులందరికీ కూడా సంబంధించినది. ఈ సభలో ప్రతిరోజూ మనం చూస్తూనే వున్నాము. వచ్చిన ప్రశ్నలు అన్నీ పోతున్నాయి. ఒక్కటే ప్రశ్న మీద మనం రోజూ చర్చించుకుంటూ సభా సమయాన్ని పూర్తిగా వృథా చేసుకుంటున్నాము. దయచేసి మీ ద్వారా సభలో వున్న సభ్యులందరికీ కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. మిగతా ప్రశ్నలకు వెళదాం. దీని మీద ఇప్పటికే చర్చ పూర్తిచేశాము, కూర్చుందాము.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, ఈ మైనింగ్ జీవోలో ఎటువంటి నిబంధనలు పెట్టడం జరగలేదు. గత 9 సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ పరిపాలించింది కానీ ఈ రకమైనటువంటి జీవోలు ఎక్కడైనా ఇవ్వడం జరిగిందా అని నేను అడుగుతున్నాను. బ్రాహ్మణికి ఇచ్చినటువంటి భూముల విషయంలో ప్రత్యేకంగా వేరే క్వొశ్చన్ వేస్తే రెవిన్యూ వాళ్లు సమాధానం చెప్పే అవకాశం వుంది.

ఉ.11.20

అధ్యక్షా, జయప్రకాశ్ నారాయణ్ గారు మాట్లాడారు. వైజాగ్ స్టీల్స్ వారు ఆ టైంలో అప్లికేషన్ పెట్టలేదు. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఈ బిడింగ్‌కు అనుమతి లేదు. కేంద్రప్రభుత్వం ఈ చట్టాలను సవరించడానికి ప్రయత్నం చేస్తుంది. ఆయన చెప్పినట్లుగానే కేంద్రప్రభుత్వం ఆలోచిస్తుంది. బిడ్‌ఫాల్‌కి సంబంధించి ప్రాఫిట్స్ విషయంలో తప్పకుండా రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి సలహా ఇస్తుంది. మైనింగ్ విషయంలో ప్రభుత్వం పారదర్శకంగానే వారికి అప్పజెప్పడం జరిగింది. ఇది హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. జడ్జిమెంట్ వచ్చినతరువాత ప్రభుత్వం అనుమతిస్తుంది.

అధ్యక్షా, కేవలం ఇరవై కోట్ల రూపాయలే ఖర్చుపెట్టారని జనార్థన రెడ్డి గారు అన్నారు. కడప జిల్లాలో డి.యం ఇండిస్ట్రీస్ ఉంది. ఇప్పటివరకూ 1100 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది. ఇంకా రెండు వందల కోట్ల రూపాయలు మెషినరీ కోసం అడ్వాన్స్ కింద వారు ఇవ్వడం జరిగింది. ఇది సత్యం. అనవసరమైన వాటికి కామెంట్ చేయడం మంచిది కాదు.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు తమకు అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు )

MR. DEPUTY SPEAKER: Please wait for your turn.

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్. జనార్ధనరెడ్డిచే అంతరాయం)

That is the wrong word to use. That is not the right word to use in the House.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఆ సంస్థ వారు ఒరిజినల్‌గా మైనింగ్‌కి దగ్గరలోనే ఈ ఫ్యాక్టరీ పెట్టాలన్నప్పుడు, అప్పటి ముఖ్యమంత్రి అయిన డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు కడప జిల్లా వెనుకబడిన జిల్లా అని, ఆ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని, ఆ ప్రాంతంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని అనుకున్నారు. ఈ ఫ్యాక్టరీ వల్ల పదివేల మందికి డైరెక్ట్ ఎంప్లాయ్‌మెంట్, లక్ష మందికి ఇన్‌డైరెక్ట్ ఎంప్లాయ్‌మెంట్ వస్తుందని, దగ్గర దగ్గర 4700 కోట్ల రూపాయల ఇన్వెస్ట్‌మెంట్ వస్తుందనే ఉద్దేశ్యంతో ఆయన్ని కన్‌విన్స్ చేసి ఆ ఫ్యాక్టరీని కడపకు తీసుకురావడానికి సదరు ఫ్యాక్టరీ వారిని ఒప్పించడం జరిగింది. ఇది నాకున్నటువంటి ఇన్‌ఫర్మేషన్. మా డిపార్ట్‌మెంట్ పరంగా నాకు తెలిసింది. యాక్చువల్‌గా, అనంతపురంలో ఆ ఫ్యాక్టరీని పెడితే, ట్రాన్స్‌పోర్టేషన్ సమస్య ఉండేది. అతనికి 800 మెట్రిక్ టన్నుల ఖనిజం అవసరం పడుతుంది. ఈ క్యాప్టివ్ మైన్స్ ఇచ్చింది మాత్రం 66 మెట్రిక్ టన్నులు. దగ్గర దగ్గర ఏడు వందల మెట్రిక్ టన్నులు షార్టేజ్ వచ్చింది. పెద్దలు రాజశేఖర రెడ్డి గారి మీద ఉన్న గౌరవంతో ఈ ప్లాంట్‌ని ఒప్పుకోవడం జరిగింది. ఒక టన్ను ఐరెన్ తయారుచెయ్యాలంటే 1.6 రా మెటీరియల్ అతను ట్రాన్స్‌పోర్ట్ చెయ్యవలసిన అవసరం ఉంది. ఆ విధంగా అవసరం ఉన్నప్పుడు, అతను యాభై కిలో మీటర్ల లోపు ఫ్యాక్టరీ పెట్టాలనుకున్నప్పుడు, 232 కి.మి ఆన్ ది వే ఈ లీడ్ అంతా రావడానికి .... ఈ రోజున ఈ రాష్ట్రమే కాదు అన్ని రాష్ట్రాలు కూడా పారిశ్రామిక వేత్తలను ఆకర్షించడానికి రోడ్‌షోలను నడుపుతున్నాము, ఎన్నో ఇన్సెంటీవ్స్ ఇస్తున్నాము. ఒక వెనుకబడిన ప్రాంతానికి క్యాప్టివ్ మైన్స్ ఇద్దామనే ఉద్దేశ్యంతో 232 కి.మి లీడ్ అయినా కూడా, 66 మిలియన్ మెట్రిక్ టన్నుల కెపాసిటీ ఆయన దగ్గరున్నప్పటికీ, 700 మెట్రిక్ టన్నులు షార్టేజ్ వచ్చినా కూడా...... అతనికి కర్నాటక నుండి రావాలి. కర్నాటక నుండి అయినా సరే, ఎక్కడ నుండి అయినా సరే తీసుకొచ్చి ఈ స్టీల్ ప్రొడక్షన్‌ని నడపాలి. 4700 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టి, వెనుకబడిన ప్రాంతంలో ఇండస్ట్రీని తీసుకుని వస్తుంటే, దానిని తప్పుపట్టడం అంటే it is a crime. నేను చెబుతున్నాను. తెలుగుదేశం పార్టీ ఏ రకంగాౙౙ •పోషిస్తుందో చెబుతున్నాను.

MR. DEPUTY SPEAKER: Let us not mention about the Party.

---

• Expunged as ordered by the Chair

శ్రీ కన్నా లక్ష్మినారాయణ: ఒక కుట్ర ప్రకారం చేస్తున్నారు. ఈ రాష్ట్ర అభివృద్ధిని నిరోధించాలనే భాగంలో ఇది కూడా ఒకటి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. నిన్న డిబేట్ జరిగింది. ఈఈ •వహిస్తున్నారని చెప్పడానికి నిన్న విశాఖపట్నంలో బాక్సైట్ మైనింగ్ గురించి మాట్లాడారు. వీళ్లు అదిలాబాద్ జిల్లాలో ఒక సిమెంట్ ఫ్యాక్టరీకి, గిరిజన ప్రాంతంలో లైమ్ మైనింగ్ ఇచ్చారు. చంద్రబాబు నాయుడు గారు 2000 సంవత్సరంలో ఏ.పి.ఎం.డి.సికి ఇచ్చి దాని ద్వారా రెండు వందల ఎకరాలు ఇచ్చారు. ఆ సిమెంట్ కంపెనీకి టన్నుకి యాభై పైసలకి ఇచ్చారు. ఈఈ ప్రభుత్వం తరపున ఒక మాట చెప్పాలి. ఇష్టం వచ్చినట్లుగా వారు ఈఈ కూర్చుంటున్నారు. మేము కూడా మాములుగా కూర్చోడానికి సిద్ధంగా లేము. మేము ఖచ్చితంగా సమాధానం చెప్పాలి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : మీరు దయచేసి బ్రహ్మ ణి స్టీల్స్‌కి లిమిట్ అయి అడిషనల్‌గా ఇన్‌ఫర్మేషన్ ఇవ్వండి.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ: అధ్యక్షా, వీళ్ల దెబ్బకి పరిశ్రమలన్నీ దెబ్బతింటున్నాయి. ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ అనుసరిస్తున్న తీరుకి పరిశ్రమలు పారిపోతున్నాయి. ఇంకొక విషయం ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉంది. ఆయన 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 403 ఎకరాలు ఇండస్ట్రియలిస్ట్‌కి ఫ్రీగా ఇచ్చారు. నాలుగు వందల ఎకరాలు ఫ్రీగా ఇస్తే లక్షా మూడు వేల మందికి మాత్రమే ఆ రోజున ఎంప్లాయ్‌మెంట్ వచ్చింది. 4516 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్‌మెంట్ వచ్చింది. కాని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, గడచిన అయిదు సంవత్సరాలలో 3904 ఎకరాలివ్వడ ం జరిగింది. 560 కోట్ల రూపాయలు రేటుకట్టి ఇచ్చాము. ఉచితంగా నువ్వు (చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి) ఇస్తే, రేటు కట్టి మేము ఇచ్చాము. రేటు కట్టి ఇచ్చి దగ్గర దగ్గర 5,12,200 మందికి ఎంప్లాయ్‌మెంట్ కల్పించాము. ఆయనేమో నీతిమంతుడంట! ఉచితంగా ఇచ్చినవాడేమో నీతిమంతుడు, మేము డబ్బుకిచ్చి ఆ డబ్బుతో పది మందికి పెన్షన్స్ ఇచ్చి, ఆరోగ్య పరంగా హెల్ప్ చేస్తూ, గృహనిర్మాణ కార్యక్రమాలు చెపడితే, మేము **ఈఈ** ఉచితంగా ఇచ్చిన వాళ్లు నీతిమంతులంట. ఈఈ గురించి చెప్పాలి అధ్యక్షా.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: బ్రహ్మణి స్టీల్స్‌కి లిమిట్ అయి చెప్పండి. అడిషనల్ ఇన్‌ఫర్మేషన్ ఇవ్వండి.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ: అధ్యక్షా, విజయనగరం జిల్లా గరివిడి మండలంలో మాంగనీసు మైనింగ్‌కి సంబంధించి 220.50 ఎకరాలు మూడు లక్షలరూపాయలకు ఇచ్చారు.

• Expunged as ordered by the Chair

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

MR. DEPUTY SPEAKER: I will give you an opportunity.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, చీమకుర్తి మైన్స్‌కి సంబంధించి ఎన్. జనార్ధన రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాలుగువేల కోట్ల రూపాయలకు ...........

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దనే ఉండి సభకు తీవ్ర అంతరాయం కలిగిస్తూనే ఉన్నారు)

మేము అధికారంలోకి వస్తే ఏ.పి. యం.డి.సికి ఇస్తామని చెప్పాడు ఈయన. కాని అధికారంలోకి రాగానే ఏ.పి. ఎం.డి.సికి ఇచ్చి చీమకుర్తి గెలాక్సీ మైనింగ్ మొత్తాన్ని ప్రైవేట్ పరం చేసారు, ఈయన మైనింగ్ మాఫియాకి పాల్పడ్డారా? మేము చేసామా?

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దనే ఉండి సభకు తీవ్ర అంతరాయం కలిగిస్తూనే ఉన్నారు)

అధ్యక్షా, నేను చంద్రబాబు నాయుడి గారికి ఒకటి అడుగుతున్నాను. తాను అధికారంలో ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో రెండు వందల మైనింగ్ లీజులను అప్పగించారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దనే ఉండి సభకు తీవ్ర అంతరాయం కలిగిస్తూనే ఉన్నారు)

MR. DEPUTY SPEAKER: He wanted to talk on the Industrial Policy. He is the Minister for Major Industries. ఎందుకు మీరట్లా క్వశ్చన్ చేస్తున్నారు? మీరు ఆయన చెప్పింది వినండి. ఆయన చెప్పింది విన్నాకా మీకు అవకాశం ఇస్తాను. ఆయన కంక్లూడ్ చేసిన తరువాత ఇస్తాను.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలకు తిరిగి వెళ్లారు)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, అప్పుడు ఆయన ఎందుకు మాట్లాడలేదని అడుగుతున్నాను. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ్రాఎిఇ ని పెట్టుకొని ప్రైవేట్ సంస్థకి ఇచ్చారు. మైనింగ్ మాఫియాకి ఎవరు పాల్పడుతున్నారు? రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరువాత పబ్లిక్ రంగ సంస్థను ప్రమోట్ చేసాము. (చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి ) ఆ రోజు

ONGCకి ఎందుకు ఇవ్వలేదు? ప్రైవేట్ పరం ఎందుకు చేశారు? ఞఞ • తీసుకొని ఎంత సంపాదించావని అడుగుతున్నాను. ఈ రకంగా గోల చేసి ప్రజాసమస్యలను చర్చించకుండా చేస్తున్నారు.

(మైక్ కట్ చేయబడింది)

ఉ.11.30

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER : Please sit down. మీరు కూర్చోండి. దయచేసి కూర్చోండి.

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణ నుంచి అంతరాయం)

Minister garu, You have made your point. Please sit down.

(INTERRUPTIONS FROM TDP)

I can't allow this House to plunge into pandomonium. I am sorry. It is not correct.

He has already made out his point. కూర్చోండి.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరసాగారు.)

(శ్రీ పొన్నాల లక్ష్మయ్య, ఆనం వివేకానందరెడ్డి, కన్నా లక్ష్మీనారాయణలనుంచి అంతరాయం)

(నిరంతర అంతరాయం)

I request the Members of all sides to observe some restraint. You can always question each other, but this is not the way. You can't throw the House into Pandomonium.

(INTERRUPTIONS FROM SRI P. KESHAV)

It applies to every body. I advise the Members to sit down.

(At that juncture Sri Kanna Lakshminarayana attempted to speak)

You leave at that. You have made your point. Please sit down.

(When Sri Anam Ramnarayana Reddy attempted to speak)

---

• Expunged as ordered by the Chair

He has already made his point.

(Sri Anam Ramnarayana Reddy was insisting to allow him to speak)

I am very much aware what the Hon'ble Members wants please sit down.

DR.NAGAM JANARDHAN REDDY : Speaker Sir, You name the Minister. You name him.

(Interruptions from Sri Kanna Lakshminaryana)

MR.DEPUTY SPEAKER : You have already made your point Minister garu, please conclude.

(Interruptions)

శ్రీ కన్నా లక్ష్మినారాయణ : అధ్యక్షా, వారు అధికారంలో ఉండగా ఆల్విన్‌కు చెందిన సనత్‌నగర్‌లోని భూములు అప్పట్లో నూట యాభై కోట్ల రూపాయల విలువ చేసే భూములు మూడు లక్షల రూపాయలకు అమ్మారు. రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీకి చెందిన భూములు అప్పట్లో ముప్పై కోట్ల రూపాయల విలువచేసే భూములు పదహారు కోట్లకు అమ్మారు. నిజాం సుగర్స్ అప్పటి విలువ 120 కోట్ల రూపాయలు ఉంటే 55 కోట్ల రూపాయలకు అమ్మారు. మధునగర్ సుగర్ మిల్లు 40 కోట్ల రూపాయల విలువ చేసేది 21కోట్ల రూపాయలకు అమ్మారు.

(తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు)

వంగోజిపల్లి డిస్టిలరీ 18 కోట్ల రూపాయలది కేవలం పది కోట్ల రుపాయలకు అమ్మారు. చాగల్లు డిస్టిల్లరీ 20 కోట్ల రూపాయలది కేవలం తొమ్మిది కోట్ల రూపాయలకు అమ్ముకున్నారు.(మైక్ కట్)

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మినిస్టర్‌గారూ, కూర్చోండి.

(అంతరాయం)

ఇస్తున్నాం కదా. అలిగేషన్స్, కౌంటర్ అలిగేషన్స్ వస్తున్నాయి. అవి ఎక్కడ మొదలయ్యాయో మీకే తెలియాలి. ఈ సభలో ఆ విధంగా మనం చేసుకుంటున్నాం.

(అంతరాయం)

కూర్చోండి. నేను అవకాశం ఇస్తున్నాను కదా.

(తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్దనే ఉండి అధ్యక్ష స్థానంతో వాగ్వాదానికి దిగారు)

Please go back.

(తెలుగుదేశం సభ్యులు తిరిగి తమ తమ సీట్లకు వెళ్లారు)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

డా. ఎస్. వేణుగోపాలచారి (ముధోల్): అధ్యక్షా, మీరు అక్కడ మైక్ ఇచ్చి ఇక్కడ కూర్చోమంటే ఎలా సార్.

డా.జె.గీత : అధ్యక్షా, సభలో ఈ విధంగా జరగడం చాలా బాధాకరంగా ఉంది. మనం ఇంకా ప్రశ్నోత్తరాల సమయంలోనే ఉన్నాం. ఇది కొశ్చనా, డిబేటా, షార్ట్ డిస్కషనా? ఏమి నడుస్తుందో, ఏమో అర్థం కావడంలేదు. ప్రతి రోజూ ఒక ప్రశ్నపై మనం గంటల తరబడి చేస్తుండడం మంచి పద్ధతి కాదు. I am appealing to everybody. మనం సభను సజావుగా నడుపుకోవాలి, మనకు ఒక పద్ధతి ఉండాలి. ఒక స్థాయి ఉండాలి. పరిధిని దాటి ఇన్ని మాటలు మాట్లాడితే ఎట్లా? వారు ఎన్నో అభియోగాలు చేశారు. పరిశ్రమల శాఖమంత్రి సమాధానం చెప్పేందుకు మీరు తప్పకుండా అనుమతించాలి. వారు కంప్లీట్ చేయవలసిన అవసరముంది.

(అధికార పక్ష సభ్యులు చప్పట్లు కొట్టసాగారు)

కంప్లీట్ చేయకపోతే తప్పుడు సంకేతాలు వెళతాయి. మమ్మల్ని మేం డిఫెండ్ చేసుకొనేందుకు అవకాశమివ్వాలి. Please allow the Industries Minister. Let him say whatever he wants to say.

(Interruptions)

శ్రీ కె.హరీశ్వర్‌రెడ్డి (పరిగి): అధ్యక్షా, వారికి మైక్ ఇస్తారు, మాకూ మైక్ ఇవ్వాలి.

MR.DEPUTY SPEAKER : Can we close the Question Hour? Shall we close the Question Hour ?

(Interruptions from Sri Kanna Lakshminarayana and Treasury Benches)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మినిస్టర్‌గారూ, మీరు కూర్చోండి.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ : స్పీకర్ సార్.

MR.DEPUTY SPEAKER : I will give you again.

(Interruptions from Treasury Benches)

SRI DHULIPALA NARENDRA KUMAR : Sir, We have a Point of Order.

MR.DEPUTY SPEAKER : This is not the way......

(Interruptions)

Please sit down.

SRI DHULIPALA NARENDRA KUMAR : Sir, I am on Point of Order.

(Interruptions)

MR.DEPUTY SPEAKER : Narendra Kumar garu.

శ్రీ దూళిపాళ్ల నరేంద్ర కుమార్ : సార్, ఆయన మంత్రిగారు. ఆయన మాట్లాడే భాష ఏమిటి సార్? ౩౩ • అన్నారు. ఏమిటి సార్ ఆ భాష? ఆయన మంత్రా? ఆయన ౩౩లాగా మాట్లాడుతున్నారు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

గుంటూరు జిల్లాలో మందు కొనాలంటే ఆయనే కనపడుతున్నారు. మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ గురించి చెప్పారు. చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉండగా గ్రానైట్ క్వారీల కేటాయింపు గురించి ఇంటర్నేషన్ బిడ్డింగ్ పెడితే చదరపు మీటరుకు 44,000 రూ.లు కోటే చేస్తే, కొన్ని కంపెనీలు ఆ విషయమై సుప్రీం కోర్టుకు వెళితే కోర్టు బయట సెటిల్మెంట్ చేసి చదరపు మీటరు 4,000 రూ.లకు ఇచ్చింది ఎవరు సార్? ఈ ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

ఉ.11.40

సార్, మంత్రి గారు ఒక పుస్తకం చదివారు. ఈ ప్రభుత్వంలో గత 5 సంవత్సరాల కాలంలో.......(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మినిస్టర్ గారూ, మాట్లాడండి.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు చేరుకుని సభకు అంతరాయం కల్గించసాగారు)

కూర్చోండి. Please sit down. You don't want the House to run?

(INTERRUPTIONS CONTINUED)

All the questions are deemed to have been answered (అనుబంధం). The House is adjourned for 15 Minutes.

(The House then adjourned at 11.41 a.m.)

---

• Expunged as ordered by the Chair

మ. 12.40

(విరామానంతరం సభ మ. 12.43 నిమిషాలకు పునః ప్రారంభమయ్యింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

**ప్రశ్న నెం.163 (1837) (కొనసాగింపు)**

(సభ ప్రారంభమైన వెంటనే అధికారపక్ష సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ మరియు తెలుగు దేశం పార్టీ సభ్యులు శ్రీ డి. నరేంద్ర కుమార్ గార్లు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని అభ్యర్థిస్తూ తమ, తమ స్థానాల వద్ద నిలబడ్డారు)

MR. SPEAKER: I think the Deputy Speaker has closed the subject. Please resume your seats. We will leave it there.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః స్పీకర్ సార్, మేము మాట్లాడేది కూడా మధ్యలోనే కట్ అయ్యింది.

MR. SPEAKER: We will leave it there. The Deputy Speaker has closed the subject and all questions except the postponed questions have been deemed to have been answered. Please resume your seats.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః సార్, ప్రతిపక్ష నాయకులు గారు ప్రభుత్వం మీద ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు. నన్ను కూడా మాట్లాడేందుకు అనుమతించండి.

శ్రీ దూళిపాళ్ల నరేంద్ర కుమార్ః సార్, అధికార పక్షం వారు కూడా మా పార్టీ మీద చాలా విమర్శలు చేశారు. మాట్లాడేందుకు అనుమతించండి.

MR. SPEAKER: Please resume your seats. All un-parliamentary words will be removed.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ మరియు తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ డి. నరేంద్ర కుమార్ గార్లు తమ, తమ స్థానాల వద్ద నిలబడి పరస్పరం వాగ్వివాదానికి దిగారు)

MR. SPEAKER: Yes, please resume your seats. Papers included in the agenda are deemed to have been laid.

## సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

1. A copy of the Audit Report of the Andhra Pradesh State Financial Corporation for the year 2008-2009, as required under Section 619 (2) of the Companies Act, 1956 (Copies circulated on 09.03.2010)

2. A copy of the Audit Report of the Andhra Pradesh Infrastructure Authority for the year 2008-2009, as required under Rule 13(4) of the Andhra Pradesh Infrastructure Development Enabling (Terms and Conditions etc. of the Members of the Infrastructure Authority ) Rule, 2003.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

**ప్రశ్న నెం.163 (1837) (కొనసాగింపు)**

శ్రీ దూళిపాళ్ల నరేంద్ర కుమార్ః సార్, మినిస్టర్‌గా ఐదేళ్లు ఏం చేశారో చెప్పమనండి.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ గారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

MR. SPEAKER : We will go into an important subject. Please resume your seats. Yes, we will go onto the electricity Statement. Minister garu.... Minister garu..

శ్రీ దూళిపాళ్ల నరేంద్ర కుమార్ః మినిస్టర్ గారూ.. మధుకోడాలెవరో మీరు గుంటూరు వెళితే చెబుతారు.

MR. SPEAKER: Please resume your seats... Yes, Minister for Energy. Statement on Electricity. Please resume your seats...

SRI. PAYYAVULA KESHAV: Speaker Sir...

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా...

MR. SPEAKER: Yes, please resume your seats, the subject is closed. I request you to resume your seats.

(Interruptions continued from the Hon'ble Members from Congress and Sri. D. Narendra Kumar and P. Keshav, from TDP)

Yes, Minister for Electricity. He had enough discussion. I don't think we will have to go into any further discussion.

శ్రీ పయ్యావుల కేశవ్ః సార్, సబ్జెక్టు క్లోజ్ కాలేదు.

శ్రీ. పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా...

శ్రీ పయ్యావుల కేశవ్ ః సార్, సబ్జెక్టు క్లోజ్ కాలేదు.

MR. SPEAKER: Even if the Minister wants to open it, I am not opening it. Even the Minister wants to open it, we are not opening it, the subject is closed. Please come in some other form, we will examine it.

శ్రీ పయ్యావుల కేవశ్ ః సార్, చిన్న సబ్మిషన్.

MR. SPEAKER: Yes, Keshav..

SRI. PAYYAVULA KESHAV: Speaker Sir.....

(Interruption from the Ruling Party Members)

MR. SPEAKER: He is making a submission.

శ్రీ పయ్యావుల కేశవ్ ః సబ్మిషన్ సార్. ఉదయము...

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు శ్రీ ఆనం వివేకానందరెడ్డి, శ్రీ బి. శివప్రసాద రెడ్డి గార్లు తమ పార్టీకి చెందిన సభ్యులకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరుతూ తమ స్థానం వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER: He is making a submission to the Chair. Everyone has a right to make a submission. Please resume your seats.

(Interruptions continued from the Ruling Party Members)

Please resume your seats. It is not on the subject. It is not on the subject. Please resume your seats. He is making a submission to the Chair.

SRI. PAYYAVULA KESHAV: Thank you Sir.

(ఈ సందర్భంలో 'సబ్జెక్ట్ మీదే మాట్లాడాలి' అని కొందరు అధికారపక్ష సభ్యులు అన్నారు)

MR. SPEAKER: Yes, please.

శ్రీ పయ్యావుల కేశవ్ ః సార్, మాకు కనీస జ్ఞానం వుంది. ఛైర్‌కు కోపరేట్ చేయాలనుకుంటున్నాను. Sir, we want to co-operate with the Chair. సార్, ఇవాళ హౌస్‌లో సిగ్నేటరీ మా రేవంత్‌రెడ్డి గారికి, చాలా మంది మెంబర్లకు దాని మీద అన్సర్స్ రాలేదనే ఆవేదన వుంది. ఇదొక ఇంపార్టెంటు ఇష్యూ కాబట్టి, దయచేసి మీరు ఈ వచ్చినదాన్ని పర్మిట్ చేసి, ఈ సెషన్‌లోనే మళ్లా వచ్చేటట్టన్నా మీరు అవకాశం ఇవ్వకపోతే ఆ డిబేట్‌కు న్యాయం చేయలేము. అసలు ఇష్యూ టోటల్ అన్-ఆన్సర్డ్‌గా వుంది, మంత్రులు అన్-ప్రిపేర్డ్‌గా వున్నారు.

MR. SPEAKER: Please come in some other form, I will consider it. Now, Statement by the Hon'ble Minister for Electricity.

## వివరణ

## ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ పరిస్థితిపై ముఖ్యమంత్రి గారి తరపున, భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖామాత్యులు చేయు వివరణ

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, విద్యుత్ డిమాండు రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్నది. ప్రస్తుతం ఎ.పి.డిస్కామ్‌లు సుమారు 223 ఎంయును సరఫరా చేస్తూ, రాష్ట్రంలోని 10,497 ఎండబ్ల్యు అధిక డిమాండును తీరుస్తున్నాయి. 06.03.2010 తేదీన డిమాండు అత్యధికంగా 255 ఎంయుకు చేరుకోగా, గత సంవత్సరం ఇదే రోజున అది 230 ఎంయుగా ఉంది. అంటే సుమారు 11 శాతం పెరిగిన వాస్తవాన్ని గుర్తించాలి. 2010 మార్చిలో సగటు లోడు రిలీఫ్ రోజుకు 25 ఎంయులు అయితే, సుమారు 6.7 శాతం పెరుగుదలను నమోదు చేస్తూ 2010, ఫిబ్రవరిలో సగటున 223.54 ఎంయుల ఇంధన అవసరాలను తీర్చడమయింది. కాగా గత సంవత్సరం తత్సమాన కాలంలో 209.42 ఎంయులుగా ఉండింది. 9.76 ఎంయుల సగటు లోడు రిలీఫ్‌తో ఆ కాలానికి సగటు అపరిమిత డిమాండు 233.30 ఎంయులు.

11.7 శాతం పెరుగుదలతో 2009-10 (2009 ఏప్రిల్ నుండి 2010 ఫిబ్రవరి వరకు) లో సంచిత ఇంధన డిమాండు 71,114 ఎంయు గా వుండింది. కాగా గత సంవత్సరం ఇదే సమయంలో 63,652 ఎంయుగా వుండింది. 10.7 శాతం పెరుగుదలతో ఈ సంవత్సరం పై కాలంలో విద్యుత్తు సరఫరా 67,559 ఎంయులుగా వుంది. కాగా, గత సంవత్సరం ఇదే సమయంలో 61,065 ఎంయులుగా వుండింది. డిమాండు విషయంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం గృహ అవసరాల కేటగిరిలో 13.6 శాతం, వాణిజ్య కేటగిరిలో 12.3 శాతం, పారిశ్రామిక కేటగిరిలో 8.7 శాతం, వ్యవసాయం కేటగిరిలో 12.1 శాతం, ఇతర కేటగిరిలలో 9.2 శాతం పెరుగుదల వుంది.

గరిష్ట విద్యుత్తు అవసరాలు 2004 సంవత్సరంలో రోజుకు 157 ఎంయుల నుండి 2010 సంవత్సరంలో రోజుకు 255 ఎంయులకు (62.4 శాతం) పెరిగింది. అదే విధంగా, రద్దీ కాలంలో విద్యుత్ అవసరం 2004 లో 7,613 ఎండబ్ల్యు నుండి 2010 లో 11,118 ఎండబ్ల్యు (46.04 శాతం)కు పెరిగింది. విద్యుత్తు వాడకందారుల సంఖ్య 2004 లో 1.57 కోట్ల నుండి 2010 లో 2.2 కోట్ల సంఖ్యకు పెరిగింది. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తున్నది. 3,326 ఎండబ్ల్యు సామర్థ్యం ఇదివరకే అనగా 2004 నుండి పనిచేయడం ప్రారంభించి, ఇప్పటి వరకు పనిచేస్తూనే ఉంది. తదుపరి, 7,800 ఎండబ్ల్యు సామర్థ్యాన్ని పరిశీలించడం పురోగతిలో వున్న విషయాన్ని తెలియజేస్తున్నాను. ఇది 2014 నాటికి పనిచేయడం ప్రారంభిస్తుంది.

2010 ఫిబ్రవరిలో సగటు విద్యుత్తు ప్రాథమిక స్థాయి లభ్యత సుమారు 193.5 ఎంయులుగా వుంది. కాగా గత సంవత్సరంలో ఇది 160.43 ఎంయులుగా వుంది. గ్యాస్ ఆధారిత కొత్త ఐపిపిలు, ఏపి జెన్‌కో విటిపిఎస్-4 (500 ఎండబ్ల్యు) లను చేర్చడం వల్ల ఈ పెరుగుదల సాధ్యమయింది. 2010, జనవరి చివరి వారం నుండి డిమాండు బాగా పెరిగింది. రాష్ట్రంలో రబీ పంట డిమాండును తీర్చుతున్నందున, ఉష్ణోగ్రతలు పెరిగినందువల్ల 20.01.2010 వ తేదీన వున్న 212 ఎంయుల కనిష్ఠ స్థాయి నుండి 06.03.2010 నాటికి 255 ఎంయులకు డిమాండు చేరింది. ఇదివరకెన్నడూ సరఫరా చేయనంత అత్యధిక విద్యుత్తును ఎపి డిస్కామ్‌లు సరఫరా చేస్తున్నాయి.

మ.12.50

ఈ దిగువ పేర్కొన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ప్రతిస్తంభన ఏర్పడడం వల్ల 28.02.2010 నుండి రాష్ట్రంలో విద్యుత్తు కొరత పెరిగింది.

| | | | |
|---|---|---|---|
| 1. | గౌతమి | – | 464 ఎండబ్ల్యు (28.02.2010 నుండి 04.03.2010 వరకు లభ్యంగా లేదు.) |
| 2. | స్పెక్ట్రమ్ | – | 208 ఎండబ్ల్యు (10.02.2010 నుండి లభ్యంగా లేదు.) |
| 3. | జి.వి.కె 2వ దశ | – | 220 ఎండబ్ల్యు (03.03.2010 నుండి లభ్యంగా లేదు.) |
| 4. | కోనసీమ ప్రకారం | – | 280 ఎండబ్ల్యు (13.01.2010 నుండి పిపిఎ నిబంధనల ఉత్పత్తి జరగడం లేదు.) |
| 5. | విటిపిఎస్ యూనిట్–6 | – | 210 ఎండబ్ల్యు (23.12.2009 నుండి లభ్యంగా లేదు.) |

ఆ విధంగా గత కొన్ని రోజులలో పై ప్రతిస్తంభనలు ఏర్పడడం వల్ల మొత్తం 1382 ఎండబ్ల్యు విద్యుత్ లభ్యం కాలేదు. అయితే, 05.03.2010 తేదీన 550 ఎండబ్ల్యు (గౌతమి నుండి 464 ఎండబ్ల్యు, స్పెక్ట్రం నుండి 85 ఎండబ్ల్యు) సామర్థ్యం మరల పనిచేయడం ప్రారంభించినది. అంతేకాక, 09.03.2010 తేదీన 220 ఎండబ్ల్యు (మెసర్స్ జివికె.2) సామర్థ్యం మరల పనిచేయడం ప్రారంభించింది. మెస్సర్స్ కోనసీమ (280 ఎండబ్ల్యు) 10.03.2010 తేదీ నుండి, మెస్సర్స్ స్పెక్ట్రమ్ (123 ఎండబ్ల్యు), 11.03.2010 తేదీ నుండి మరల పనిచేయడం ప్రారంభిస్తాయి.

అందువల్ల, 11.03.2010 తేదీ నుండి విద్యుత్ సరఫరా పరిస్థితి మెరుగవుతుంది.

సంబంధిత డిస్కాంలు ప్రకటించిన గ్రూపుల ప్రకారం వ్యవసాయ రంగానికి ఏడు గంటలపాటు ఉచిత వ్యవసాయ విద్యుత్తు సరఫరా అయ్యేట్లు చూడడమవుతుంది. కోతకు వచ్చిన పంటలను కాపాడటానికి ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకోవడమవుతున్నది.

గ్రామీణ పట్టణ త్రాగునీటి పథకాలకు విద్యుత్తు సరఫరా చేయడానికి ప్రాధాన్యతను ఇవ్వడమయింది. సమాజంలోని అన్ని వర్గాల సౌకర్యం కోసం ప్రత్యేకంగా విద్యార్థుల కోసం పరీక్షల సమయంలో సాయంత్రం 6.00 గంటల నుండి ఉదయం 6.00 గంటల వరకు అన్ని ప్రాంతాలలో 12 గంటల లైటింగు లోడును సరఫరా చేయడానికి కృషి చేయడం జరుగుతున్నది. పగటి వేళలో అన్ని మునిసిపలు కార్పొరేషన్లు, జిల్లా కేంద్రాలు, మునిసిపాలిటీలలో 2 గంటల వరకు, మండల కేంద్రాలలో 4 గంటల వరకు లోడ్ రిలీఫ్‌లను వినియోగించుకుంటున్నాయి. అంతేగాక, ప్రస్తుతమున్న సాయంత్రం రద్దీ సమయాలలో 4 గంటల పరిమితులకు (సాయంత్రం 6.30 నుండి రాత్రి 10.30 వరకు) అదనంగా 01.03.2010 నుండి పారిశ్రామిక రంగానికి ఒకరోజు విద్యుత్తు సెలవును అమలు చేయడమవుతున్నది. నిరంతరాయంగా ప్రాసెస్ అయ్యే పరిశ్రమలకు నెలకు 4 రోజుల విద్యుత్తు సెలవు ఉంటుంది. ఆ నెలలోని మిగతా రోజులలో పరిశ్రమలు రద్దీ సమయాలలో (సాయంత్రం 6.30 నుండి రాత్రి 10.30 వరకు) 50 శాతం లోడుతో పూర్తిగా

వినియోగించుకుంటాయి. ఫీల్డ్ ఆఫీసర్లు విద్యుత్తు కోతల నిర్ణీత సమయాలను ప్రకటించారు. అంతేగాక, వారు లోడ్ రిలీఫ్ చర్యలపై వివిధ పారిశ్రామిక వర్గాలతో సంప్రదింపులు జరుపుతున్నారు. గ్రిడ్ సురక్షిత భద్రతాపరమైన నిర్వహణ కోసం గ్రిడ్ అత్యవసర సమయాలలో ఈ లోడ్ రిలీఫ్‌లను వినియోగించుకోవడమవుతున్నది. విద్యుత్తు చట్టాల క్రింద అవసరమైన మేరకు సదరు లోడ్ రిలీఫ్ చర్యలను గౌరవ ఏపీఇఆర్‌సీకి కూడా తెలియజేయడమవుతున్నది.

రోజు రోజుకు పెరుగుతున్న విద్యుత్తు అవసరాలను, పెరుగుతున్న డిమాండును తీర్చడం సవాలుగా ఉంది. ఈ సంవత్సరంలో అంచనా వేసిన హైడల్ జనరేషన్ కంటే తక్కువ ఉత్పత్తి కావడం వల్ల ప్రధానంగా ఈ సమస్య ఉత్పన్నమయింది. ఈ సంవత్సరంలో 01.04.2009 నుండి 08.03.2010 వరకు హైడల్ జనరేషన్ ఇదే కాలంలో 8509 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి కావాలని అంచనా వేయగా 5151 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి అయ్యింది. ఇది 40 శాతం తక్కువ. గత సంవత్సరంలో తత్సమాన కాలంతో (7381 మిలియన్ యూనిట్లను) పోల్చిచూసినట్లయితే ఈ సంవత్సరంలో హైడల్ జనరేషన్ 43.29 శాతం తక్కువగా ఉంది.

అన్ని నిర్బంధాలు ఉన్నప్పటికీ, వాటిని లెక్కచేయకుండా సమాజంలోని అన్ని వర్గాలకు ముఖ్యంగా రైతాంగ ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. అవసరాన్ని బట్టి బయట నుండి లభ్యంగా ఉన్న విద్యుత్తును కొనుగోలు చేయడం ద్వారా, విద్యుత్ వాడకందారుల ఇతర సెగ్మెంట్లకు అవసర ఆధారిత లోడ్ రిలీఫ్‌లను ఇస్తూ చాలినంత విద్యుత్తును సరఫరా చేయడమవుతుంది.

MR.SPEAKER: Only clarifications please, because it is an important issue. Otherwise we don't allow clarifications also. As it is a very important issue, limit yourself to clarification. That is our request.

డా.నాగం జనార్ధన్ రెడ్డి : ఒకటి రెండు నిమిషాలు అందరికీ అవకాశమివ్వండి సార్..

మిస్టర్ స్పీకర్ : అందరికీ అంటే పార్టీపరంగానా.. they are 295 MLAs, I cannot give it to every one.

డా.నాగం జనార్ధన్ రెడ్డి : ప్రాబ్లమేటిక్‌గా ఉన్నాయి సార్.. చాలా ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, అన్ని జిల్లాల్లో కూడా ఈ సమస్య ఎక్కువగా ఉంది. పబ్లిక్ కూడా వెయిట్ చేస్తూ ఉంటారు. కనీసం అవకాశమిస్తే, ఆ సమస్యలను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తారు. వారు నోట్ చేసుకొని, యాక్షన్ తీసుకోవచ్చు.

MR.SPEAKER: But confine yourself to the subject. If you want more members to get opportunity, confine your speeches to clarifications.

SRI RAVULA CHANDRA SHEKAR REDDY(WANAPARTHI): Sir, I assure you, I will not make a speech. మన రాష్ట్రంలో విదుచ్ఛక్తి పరిస్థితి గురించి అసెంబ్లీలో ఈరోజు చర్చకు రావడం తమరు చొరవ తీసుకోవడం మేము నిన్న ధర్నా చేయడం ప్రజల సమస్యలను సభ దృష్టికి తెచ్చే ప్రయత్నం మేము చేశాము. వాస్తవంగా, గ్రామాల్లో పరిస్థితి, నేను రాత్రి కూడా ఒక సబ్ స్టేషన్లో ఉండొచ్చాను.

పోయిన రెండ్రోజుల క్రితం ఒక సబ్ స్టేషన్‌కి వెళ్లాను. ఎక్కడ చూసిన పంటలు ఎండిపోతున్నాయి. త్రాగడానికి నీళ్లు లేని పరిస్థితి ఉంది. విద్యార్థులు పరీక్షలు రాయడానికి కూడా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. మంత్రిగారి నోట్ చూస్తే, సహజ పరిష్కారం జరుగుతుంది, మరొక నెల రోజులైతే పంటలు అయిపోతాయి ఇంకేముంది సహజంగానే పరిష్కారం ఉంటుందన్నట్లుగా ఉంది. నేను మొన్న బడ్జెట్ పై చర్చలో కూడా చెప్పాను. కనీసం దీని పర్యవేక్షణ కోసం.. ఆయనకు ఇప్పుడున్న శాఖలోనే ఇబ్బందులున్నాయి. దీనిని ఎవరు పర్యవేక్షిస్తారో తెలియదు. పవర్ చాలా ఇంపార్టెంట్ సబెక్టు. నిత్యము జనానికి అవసరమైన సబ్జెక్టు. దీనిని full-fledged గా చూడటానికి బాధ్యత గల వ్యక్తి ప్రభుత్వంలో ఉండకపోవడం కొంత కారణమని నేను భావిస్తున్నాను. సరే మా lookout మేము ఎన్నైనా చేయగలుగుతాం అంటే it is upto them. కాని ప్రజల ఫేట్ ఎవరు చూస్తారన్నది నా వాదన. ఈరోజు పంటలు ఎండిపోయిన దాని గురించి నేను గవర్నమెంటును అడుగుతున్నాను. కరెంటు లోపం వల్లనే పంటలు ఎండిపోతున్నయన్నది నిర్వివాదాంశం. నా దగ్గర అధికారులిచ్చిన లేఖలు కూడా ఉన్నాయని నేను మీ దృష్టికి తెస్తాను. సభ్యులు దయాకర్ రెడ్డిగారి నియోజక వర్గంలో ఒక లేఖ రాస్తే అధికారులు రిప్లై ఇచ్చారు. కరెంటు సప్లై ఎవరి చేతుల్లోలేదు సరిగా రావడం లేదు పంటలు ఎండిపోతున్నాయి, ఇది అస్తవ్యస్తమైపోయిందని అధికారులే రాతపూర్వకంగా ఇచ్చిన లేఖను మీ దృష్టికి తెస్తున్నాను. మంచినీటి ఎద్దడి రావడానికి కరెంటు లోపమే కారణమని చెప్పి అధికారులు మరో లేఖ ఇచ్చారు అది కూడా తమరి దృష్టికి తెస్తున్నాను. విద్యార్థుల పరీక్షల గురించి మీ నియోజకవర్గంగాని ఎవరి నియోజకవర్గంలోనైనా విద్యార్థులు ఈరోజు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. నిన్న మేము కందులు తీసుకువస్తే, చాలా మంది ఆశ్చర్యపోయారు. వాస్తవంగా అవి కూడా మార్కెట్లో దొరకని స్థితి ఉంది. డిమాండు పెరిగిపోయింది. ఈరోజు ప్రభుత్వం యొక్క పనితీరు ఎట్లా ఉందంటే.. కొవ్వొత్తులు కందులు పెట్టుకున్న వారి వ్యాపారం బాగా జరిగే పరిస్థితికి మీరు తీసుకువచ్చారు. దానికి కూడా పావలావడ్డీ వాళ్లను పెడుతున్నాం, పెట్టండని ఆలోచన చేస్తున్నామని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాం.

మిస్టర్ స్పీకర్ : చంద్రశేఖర్ రెడ్డి గారూ.. సబ్జెక్ట్‌పై మాట్లాడండి.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి : అంటే విషయ తీవ్రత అంత ఉందని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. విషయం చాలా తీవ్రంగా ఉంది. సబ్ స్టేషన్లలో నుంచి స్పీకర్-ఫోన్ ఆన్‌చేసి ఎస్.ఇ గారితో కూడా నేను మాట్లాడించాను. పై నుంచి పోతుందంటున్నారు సార్.. ఈ పై నుంచి అనేదానికి అంతమే లేకుండా ఉంది. ఎవరిని అడిగినా పైనుంచి.. పైనుంచి.. అంటే.. ఆకాశం నుంచి వస్తుందా ఇది? ఈ పైనుంచి పోతుందనే థియరీ క్రింద నుంచి పైదాక అందరూ ఇదే చెబుతున్నారు. పైన లోపముంది దయచేసి సవరించండని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎండిపోయిన పంటలన్నింటినీ కూడా రికార్డ్ చేయాల్సిన అవసరముంది. రెవెన్యూ అధికారులకు మీరు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వండి. పంటలెక్కడైనా కరెంటు సప్లై లోపం వల్ల ఎండిపోతే ఆ పంటలను రికార్డ్ చేసి వాళ్లకు నష్టపరిహారమిప్పిచాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. This is demand No.1. ఈరోజు మొట్టమొదట చూడాల్సింది పంటలు ఎండిపోకుండా కరెంటు ఇవ్వాలి. మంత్రిగారిచ్చిన స్టేట్‌మెంటులోని లాస్ట్ ప్యారాగ్రాఫ్ చూస్తే, అన్ని చర్యలు తీసుకోబడతాయి అన్నారు. ఈ చర్యలు తీసుకోబడతాయని మన గౌరవ మంత్రులు వారి సమాధానాలలో చూస్తుంటాం. లేదండీ.. ఉత్పన్నం కాదండీ .. ఆ విధంగా వద్దు సార్..

MR.SPEAKER: Confine to the subject.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి : నిర్ధిష్టమైన చర్యలు ఏమి తీసుకుంటున్నారు అని నేను అడుగుతున్నాను. రకరకాల కంపెనీల పేర్లన్నీ పెట్టి అవొస్తాయి, ఇవొస్తాయని చెప్పి, అవి వస్తాయో.. పోతాయో.. ఈలోపల పంటలు పోతాయి సార్. గతంలో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అసెంబ్లీలో రోజు ఒక అధికారిని పెట్టి ప్రతి రోజు ఇక్కడ రెవ్యూ చేసేవారు. అధికారులకు కూడా మేము రాసిచ్చేవాళ్లం. ఒక సంవత్సరం పాటు అప్పుడున్న వ్యవస్థను మార్చడానికి రిఫామ్స్ పేరు మీద తీసుకున్న చర్యలన్నీ కూడా ఇవ్వాళ Electricity Department లో కొల్యాప్స్ చేశారు. మీరు పట్టించుకోకపోవడం వల్ల వాళ్లకు అవసరమైన ఆర్థిక వనరులను మీరు సమకూర్చకపోవడం వల్లనే అని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. క్రిందిస్థాయిలో సిబ్బంది లేరు, అసలు పట్టించుకునేవాళ్లే లేరు. ఈ టైములోనైనా క్రైసెస్ మేనేజ్‌మెంట్ కోసమైనా పైన నుంచి క్రింద వరకు మనుషులను పెట్టండని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇవాళ, జనరేషన్ ఎంత ఉంది? మీరు హైడల్ జనరేషన్ పడిపోయిందన్నారు ఫైన్ మరి థర్మల్ జనరేషన్ ఏమైపోయింది. ఇతర మార్గాలు ఏమైపోయాయి. ప్రభుత్వంలో ఏదైనా ఆలోచన చేస్తున్నారా? జనరల్‌గా ఇక్కడికి వచ్చినప్పుడు మేము చూస్తాం.. తగు చర్యలు తీసుకుంటాం.. అంటున్నారు. నిర్ధిష్టమైన కార్యచరణ ప్రణాళిక లేకుండా, రైతులకు నమ్మకం కలిగించకపోతే, ఏమి జరుగుతుందంటే ఒక ఉదాహరణ చెబుతాను.

మ.1.00

నా నియోజక వర్గంలోని నానాజ్‌పేట గ్రామంలో ఒక దళిత మహిళా రైతు అప్పులు పెరిగిపోయి పంట చేతికి రాక తన ముగ్గురు పిల్లలకు విషమిచ్చి చనిపోయింది, ఆమె చనిపోయి ఇవ్వాళటికి పదవ రోజు. రాష్ట్రంలో రైతులు చనిపోతున్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలి. అందువల్ల రైతులకు నమ్మకం కలిగే విధంగా వారికి కరెంటునివ్వాలి, కరెంటునివ్వలేకపోతే జరిగిన పంట నష్టాన్ని అధికారులు రికార్డు చేయాలి. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇస్తాము, ధైర్యంగా ఉండాలని ఈ వేదిక నుంచి చెప్పాల్సిన బాధ్యత ఉన్నది.

అట్లాగే, మేము డిస్ట్రిబ్యూషన్ కంపెనీల దగ్గరికి వెళితే వారంటున్నదేమంటే ప్రభుత్వం నుంచి రావలసిన సపోర్టు గాని, ఫైనాన్షియల్ అసిస్టెన్స్ గాని రావడం లేదంటున్నారు. దయచేసి మిగతా వాటిని పక్కకు పెడతారో ఏం చేస్తారో నాకు తెలియదు గాని, డిస్కామ్‌లకు ఇవ్వాల్సిన డబ్బును వెంటనే రిలీజ్ చేయాల్సిన అవసరమున్నది. more than 10, 000 crores ప్రభుత్వం డ్యూస్ ఉన్నది. ఇవి వెంటనే చెల్లించాల్సిన అవసరమున్నది. స్టాఫ్‌ను కూడా వార్ ఫుటింగులో పంటలు కాపాడేందుకు ప్రభుత్వం కదలాల్సిన అవసరమున్నదని నేను డిమాండ్ చేస్తున్నాను.

అదే విధంగా, ప్రభుత్వానికి రకరకాల ప్రత్యామ్నాయాలున్నాయి. ఒకటి ప్రక్క రాష్ట్రాల నుంచి విద్యుత్తును కొనుగోలు చేయొచ్చు. లేదంటే సోలార్‌కు సంబంధించి ఇతర నాన్ కన్‌వెన్షనల్ మెథడ్స్ ఏమున్నా, అసలు దూరదృష్టి ఉంటే ఈ రకమైన కష్టం వచ్చి ఉందేది కాదని నా అభిప్రాయం. ప్రభుత్వం దీని మీద దృష్టి పెట్టలేదు. మేం మొన్న దీని గురించి అడిగినప్పుడు ముఖ్యమంత్రి గారు చెప్పిందేమంటే మేం ప్రణాళిక ఇచ్చేది అయిదు సంవత్సరాలకు మాత్రమే. కాని మీరు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినవప్పుడు ఈ రాష్ట్ర ప్రజానీకానికి తొమ్మిది గంటలు వ్యవసాయానికి ఉచిత కరెంటునిస్తామని హామీ ఇచ్చారు. రైతులు ప్రభుత్వం మాటలు నమ్మి పంటలు వేసుకున్నారు, ఇప్పుడవి ఎండిపోతున్నాయి.

(శ్రీ వట్టి వసంత కుమార్ గారు లేచి (మైకు లేకుండా) పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్, స్టేట్‌మెంటు మీద ఎక్కడైనా డిమాండ్ ఉన్నదా అన్నారు)

MR.SPEAKER: After he concludes I will give it to you. Chandrasekhar Reddy Garu you conclude. Minister Garu after he finishes, I will give it to you.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః సార్, మినిస్టర్ గారు స్టేట్‌మెంటు మీద డిబేటు ఉండదని(వట్టి వసంత కుమార్‌నుద్దేశించి) చెప్పదల్చుకున్నారు.

MR.SPEAKER: Chandrasekhar Reddy you look at me and confine to the subject.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః సార్, రాష్ట్రంలో అనేక ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం గురించి ఇదే హౌస్‌లో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మూడు గంటలు చర్చ జరిగితే అప్పటి ముఖ్యమంత్రిగారు చెప్పిందేమంటే ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే 24 గంటలలో రిప్లేస్ చేయమని చెప్పారు. ఇప్పుడు మనకు రోలింగ్ స్టాఫ్ ఉందా? ఎప్పుడైనా రెవ్యూ చేశారా? ఇవ్వాళ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే రైతులే స్వయంగా వాటిని తీసుకెళ్లి రిపేర్ చేయించుకోవాల్సిన పరిస్థితి.

MR.SPEAKER: Please conclude.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః ఒక్క నిమిషం సార్, తమరి నియోజక వర్గంలో కూడా ఇలాంటి సమస్యలే ఉంటాయి కాని మీరు చెప్పలేరు కనుక మేమైనా మీ నియోజక వర్గాల గురించి చెబుతాము. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే వాటిని రైతులే స్వయంగా రిపేర్‌కు తీసుకెళ్లి మెకానిక్ దగ్గర మూడు నాలుగు రోజులు ఉండాల్సిన పరిస్థితి వల్ల వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల రోలింగ్‌ను స్టాఫ్‌ను అత్యవసరంగా పెట్టాల్సిన అవసరమున్నది. 24 గంటలంటే ఒకవేళ రిప్లేస్ చేయకపోతే ఆల్టర్‌నేట్ మెకానిజం లేదు. అందువల్ల ఎట్టి పరిస్థితులలో రోలింగ్ స్టాఫ్ ఉండాలి. 24 గంటలలో వారికి ట్రాన్స్‌ఫార్మర్ రిప్లేస్‌మెంట్ కావాలి. పంట నష్టపరిహారమివ్వాలి. విద్యుశ్చక్తి బయటినుంచైనా కొనుగోలు చేయాలి. విద్యార్థులకు పరీక్షలున్నాయి. మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడేమో సా.6.00 నుంచి ఉ.6.00 వరకు కరెంటు తీయమని చెబుతున్నారు. కాని రియాల్టీ అది కాదు. నేను రాత్రి సబ్ స్టేషన్‌లో కూర్చొని వచ్చాను. వాస్తవంగా ఫీల్డ్ మీద అలా లేదు. (మైకు కట్ అయింది)

MR.SPEAKER: Yes, that is enough. Thank you. There are many members from your side also who want to talk. Chandrasekhar Reddy garu, your allotted time is over.

SRI VATTI VASANTHA KUMAR: I want to draw the kind attention of the Chair. Please follow the Kaul and Shakdar's Practices and Procedures. Page No.434 Arrangement of Business and List of Business. Specifically this is with respect to statements made by Ministers and matters of urgent public importance.

In Page No.435, as the rule says, no questions are permitted after a statement is made by the Minister. Because there is no formal motion before the House on which debate may take place.

In Page No.436 When a statement is made by a Minister on his own authority, members cannot ask him to verify the facts from some other authority. In order that House may come to know at the earliest opportunity about all serious occurrences, a convention is being followed by the Ministers to make statements in the House regarding such occurrences. The Speaker may also ask a Minister to make a statement on the important matter on which notice of calling attention, short notice questions have been made. Sir, What I want to say is, we do not mind that the Government is well prepared to answer any kind of deliberation but not on a statement made by a Minister. I would request the Chair let them come in a different form.

MR.SPEAKER: See, this was agreed upon among all the party members. So, that is the reason, I said before only. Once a statement is made, we do not allow any questions. But, this is the very important issue, some clarifications will be allowed. Because of the importance of the issue the Speaker has got that authority to over-rule.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డిః అధ్యక్షా, ఈరోజు మంత్రిగారు ఇచ్చిన సమాధానం అయ్యావారు వచ్చే వరకు అమావాస్యను ఆపుదామన్నట్లున్నది. కేవలం రైతులే కాకుండా రాష్ట్ర ప్రజలందరు కూడా విద్యుత్ సమస్యను ఎదుర్కొంటున్నారు. త్వరలోనే విద్యుత్ కేంద్రాలన్ని రన్నింగ్‌లోకి వస్తాయి, పరిస్థితి మెరుగవుతుందని చెబుతున్నారు. అయ్యవారి కోసం అమావాస్య ఆగదు. విద్యుత్ కేంద్రాలన్ని రన్నింగులోకి వచ్చేవరకు రైతుల పంటలు ఎండకుండా ఆగవు. విద్యార్థులు కరెంటు సమస్యను ఎదుర్కొంటున్నారు, గ్రామాలలో త్రాగునీటి సమస్య ఉన్నది. ఈరోజు రాష్ట్రంలోని ప్రధానమైన సమస్య మీద చర్చ జరుగుతున్నది. ఇటువంటప్పుడు ముఖ్యమంత్రిగారు హౌస్‌లో ఉంటే సమస్యకు పరిష్కారం దొరికేది.

MR.SPEAKER: He is not keeping good health. Leave it.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డిః కరెంటు కోత వలన గ్రామంలో ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా ఉండలేని పరిస్థితి ఏర్పడింది. రైతులు ఎమ్మెల్యేల ఇండ్ల దగ్గరకు వచ్చి ధర్నాలు చేస్తున్నారు. విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి, వారు చదువుకోలేని పరిస్థితి ఏర్పడుతున్నది. విద్యార్థులు కరెంటు లేక లాంతర్లు పెట్టుకొని చదువుకుంటున్నారు. నిన్న చిరంజీవి గారు కూడా విద్యుత్ సౌధ దగ్గర ధర్నా చేశారు. ఒక్క రాజకీయ పార్టీలే *కాదు రైతులొచ్చి* సబ్ స్టేషన్‌లను ముట్టడిస్తున్నారు. ప్రభుత్వం ఎందుకు విద్యుత్తును కొనుగోలు చేయలేకపోతుందని మీద్వారా అడుగుతున్నాను. ప్రక్కనున్న కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలు విద్యుత్తును కొనుగోలు చేస్తున్నాయి. మరి ఈ రాష్ట్రంలో విద్యుత్తును ఎందుకు కొనుగోలు చేయలేకపోతున్నారని మీద్వారా అడుగుతున్నాను. గత సంవత్సరం ఇదే పరిస్థితులలో యూనిట్‌కు పదమూడు రూపాయలు పెట్టి విద్యుత్తును కొనుగోలు చేశారు. ఈ సంవత్సరం యూనిట్ కాస్టు ఏడున్నర రూపాయలకు దొరుకుతుంటే కూడా మీరు ఎందుకు విద్యుత్తును కొనుగోలు చేయలేకపోతున్నారు. గత సంవత్సరం ఎన్నికలున్నాయి కాబట్టి యూనిట్‌కు పదమూడు రూపాయలు పెట్టి విద్యుత్తును కొనుగోలు చేశారు. ఈ సంవత్సరం ఏడున్నర రూపాయలకు దొరుకుతున్నా మీరు కొనుగోలు చేయలేకపోతున్నారు.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్, ఆన్సర్ రెండూ మీరే చెబితే ఎలాగమ్మా. క్వశ్చన్ మీరు అడగండి, ఆన్సర్ వారికి వదలండి.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డిః ఇప్పుడు యూనిట్ కాస్టు ఏడున్నర రూపాయలు ఉంటే ప్రభుత్వం ఎందుకు విద్యుత్తును కొనలేకపోతున్నది. ఎప్పుడో విద్యుత్తు కేంద్రాలన్ని రన్నింగ్‌లోకి వస్తాయి అప్పటిదాకా మీరు ఆగండి, పరిస్థితి మెరుగవుతుందని చెబుతున్నారు గాని రాష్ట్రంలో రైతుల పంటలు ఎండిపోతున్నాయి, గ్రామాలలో త్రాగడానికి మంచినీళ్లు లేవు. విద్యార్థులు ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడిస్తున్నారు. నిన్న కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి గారు సా.6.00 నుంచి ఉ.6.00 వరకు విద్యుత్ కోత విధించొద్దని చెప్పారు. ఎక్కడైనా అది ఇంప్లిమెంటు అవుతుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అంటే కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు కూడా క్రింది స్థాయిలో ఇంప్లిమెంటు కావడం లేదు. కాబట్టి, రాష్ట్రంలో ఉన్న తీవ్రమైన పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని విద్యుత్తును కొనుగోలు చేసి, పరిస్థితి వెంటనే చక్కదిద్దాలి. అదే విధంగా తెలంగాణలో గాని రాయలసీమలో గాని బోర్ల క్రింద పంటలన్ని ఎండిపోతున్నాయి. ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం బాధ్యత వహించి వెంటనే వారికి నష్టపరిహారం ఇవ్వాలని మేం డిమాండ్ చేస్తున్నాము. ఇప్పటిదాకా మీకు విద్యుత్తును కొనుగోలు చేసే ఆలోచన ఏమైనా ఉన్నదా. దాదాపుగా 25 మిలియన్ యూనిట్ల షార్టేజి ఉన్నది. ఈ షార్టేజిని ఏ విధంగా అధిగమించాలని ప్లాన్ చేస్తున్నారు. ప్రభుత్వానికి దీని గురించి ముందస్తు ప్లాన్ లేదా అని అడుగుతున్నాను. మార్చి మొదటి వారంలోనే రాష్ట్రంలో ఈ పరిస్థితి ఉంటే ఏప్రిల్ మే నెలలో ఏ విధంగా ప్లాన్ చేస్తున్నారని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

మ.1.10

శ్రీ టి.జి.వెంకటేష్(కర్నూలు): అధ్యక్షా, విద్యుచ్ఛక్తి మూడు రకాలుగా మన రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో ప్రొడ్యూస్ చేసే అవకాశం వుంది. దేశంలో ఎక్కడ కూడా ఇటువంటి పరిస్థితి లేదు. ఆంధ్ర ప్రాంతంలో గ్యాస్ బేస్‌డ్ పవర్ ప్రాజెక్టు కట్టేందుకు అవకాశాలు చాలా వున్నాయి. తెలంగాణప్రాంతంలో కోల్ బేస్‌డ్ పవర్ ప్రాజెక్టు కట్టేందుకు అవకాశాలు చాలా వున్నాయి. అలాగే రాయలసీమప్రాంతంలో విండ్ బేస్‌డ్ పవర్ ప్రాజెక్టు కట్టేందుకు అవకాశాలు పుష్కలంగా వున్నాయి. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో, మూడు విధాలుగా పవర్ జనరే షన్ చేసేందుకు పూర్తిగా అవకాశాలు మెరుగ్గా వున్నాయి. దానివల్ల ఒక్క మన రాష్ట్ర అవసరాలకే కాదు, మొత్తం సౌత్ ఇండియాకే పవర్ సప్లై చేసేందుకు అవకాశాలు మెండుగా వున్నాయి. కానీ, దీన్ని రాత్రికి రాత్రే ఏర్పాటు చేసేటటువంటి పరిస్థితి, అవకాశం వుండదు. దీనికి సమయం కూడా కావాలి. 1986వ సంవత్సరంలోనైతే రాష్ట్రంలో 80% నుంచి 85% వరకు విద్యుత్‌కోత కూడా వుండేది.

మిస్టర్ స్పీకర్: టి.జి.వెంకటేష్ గారు స్పీచ్ కాదు, ఓన్లీ క్లారిఫికేషన్స్ మాత్రమే ఇవ్వండి.

శ్రీ టి.జి.వెంకటేష్: అధ్యక్షా, క్లారిఫికేషన్స్ మాత్రమే ఇవ్వాలంటే, ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎలక్ట్రిసిటి బోర్డ్ వాళ్లు పవర్ కొని సప్లై చేయడం ఒకటే మార్గం. ప్రభుత్వం కూడా ఆ విషయంలో చర్యలు తీసుకుంటున్నదని చెప్పింది. రాష్ట్రంలో వున్నటువంటి కొన్ని పెద్ద పరిశ్రమల వాళ్లు పవర్ కాస్ట్‌ను ఎక్కువ రేటుకైనా సరే ఎలక్ట్రిసిటి బోర్డ్ ద్వారా పవర్‌ను కొని పరిశ్రమలను నడిపించుకోవడానికి సిద్ధంగా వున్నారు కాబట్టి ప్రభుత్వం ఎంత తొందరగా చర్యలు తీసుకుని ఆ అవకాశాన్ని పరిశ్రమల వారికి కల్పిస్తే, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపే అవ కాశం వుంది. ఆ పనిని మొదలుపెట్టారు, త్వరగా పూర్తిచేయాలని బ్యూరోక్రసి వాళ్లను మేము కోరు కుంటున్నాం.

తరువాత, విండ్ పవర్ జనరేషన్‌కు పర్మీషన్స్ ఇచ్చి, కొంత రేటు కనుక ప్రభుత్వం పెంచగల్గితే సత్వ రమే ఇంప్రూవ్‌మెంట్ చేయడానికి అవకాశాలున్నాయి. అదేవిధంగా మార్చి, ఏప్రిల్ మరియు మే మాసాల్లో ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో వున్నా, ఈ పరిస్థితులే నెలకొని వున్నాయి. కానీ, గతంలో అధికారంలో వున్న ప్రభు త్వాల కన్నా, ప్రస్తుత ప్రభుత్వం చాలా చక్కగా మేనేజ్‌మెంట్ చేస్తున్నదని మాత్రం గట్టిగా నేను చెబుతున్నాను.

శ్రీ గుండ మల్లేష్: అధ్యక్షా, విద్యుత్ కొరత ఇక్కడ అనుకుంటున్నదానికంటే చాలా తీవ్రంగా వున్నదన్న నిజం తమరితో పాటు ఇక్కడున్నందరికి కూడా తెలుసు. దాన్ని మేము ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నటు వంటి నేపథ్యంలో తమరీ అవకాశాన్ని కల్పించిన కారణంగా, ప్రభుత్వం కూడా ఆ విషయంలో చర్చించేందుకు ముందుకు వచ్చినందుకు మీద్వారా ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

నేను మీద్వారా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అడిగేదేమిటంటే, అధ్యక్షా, ఇవాళ రోజుకు తొమ్మిది గంటల విద్యుత్ ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, కనీసం ఆరు గంటల విద్యుత్‌ను కూడా ప్రభుత్వం సప్లై చేయడం లేదు. మరీ ముఖ్యంగా రిమోట్ జిల్లాల్లోని రిమోట్ మండలాల్లో ఈ విద్యుత్ సరఫరా అనేది చాలా దారుణంగా వుంది. ప్రభుత్వం చెప్పినట్టుగా విద్యుత్ సరఫరా చేసే విషయంలో కూడా మాటిమాటికి సరఫరాలో అంతరాయం కల్గుతోంది. ఆ విషయాన్ని అడిగేందుకు ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గరకు ప్రజలు వెళ్లితే, అక్కడ ఇంజనీర్లు కూడా దొరకనటువంటి పరిస్థితి వున్నది. తమ పొట్టదగ్గరకు వచ్చిన పంట అంతా విద్యుత్ సరఫరాలో వచ్చిన అంతరాయం వల్ల నాశనమైపోతుందంటూ రైతులు విద్యుత్ సబ్ స్టేషన్స్ వద్దకు వచ్చి తీవ్రమైన ఆందోళనలు చేస్తున్నారు. ఇవాళ మంత్రిగారిచ్చిన నివేదిక ప్రకారం చూస్తే, రాష్ట్రంలోని జిల్లా కేంద్రాల్లో మునిసిపాలిటీల్లో రెండు గంటల విద్యుత్‌కోత విధించేందుకు ప్రతిపాధన పెట్టినట్టుగా కనబడుతోంది. సాయంకాలం ఆరు గంటల నుంచి పదిన్నర గంటల మధ్య కాలంలో విద్యుత్‌కోత వుంటే, అది చాలా కీలకమైనటువంటి సమయం.

అధ్యక్షా, తమరికి తెలియంది కాదు, ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షా సమయం వచ్చింది. ఈ సమ యంలో ఆరు గంటల నుంచి పదిన్నర గంటల వరకు విద్యుత్‌కోత విదిస్తే, విద్యార్థులు ఏ విధంగా పరీక్షలకు సిద్ధమవుతారు? ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ వహించాల్సినటువంటి అవసరముంది. నేను ప్రధానంగా చెప్పే దేమిటంటే, ప్రభుత్వానికి ఇటువంటి విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు, బయటి రాష్ట్రాల నుంచి విద్యుత్‌ను ధైర్యంగా కొనుగోలు చేసి విద్యుత్ కొరత లేకుండా చేసేటటువంటి అవకాశం వున్నది. ఆ విషయంలో నేను ప్రభు త్వానికి మనవి చేసేదేమిటంటే, కొంత దృష్టిసారించి, ధైర్యంగా ముందుకువచ్చి బయటి రాష్ట్రాల నుంచి విద్యు త్‌ను కొనుగోలు చేసి రాష్ట్ర ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చి, విద్యుత్‌కోత లేకుండా సమస్యను పరిష్కారం చేయాల్సిందిగా కోరుతున్నాను.

ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి మీద్వారా ఒక ఉదాహరణను చెబుతాను. రాష్ట్రంలోని ఒక మండల మైన వేములపల్లి అనే మండలంలో, ప్రత్యేకమైన గ్రామం, దస్నాపూర్ అనే గ్రామం వున్నది. ఆ దస్నాపూర్ గ్రామంలో కరెంటు వున్నదని రికార్డులో వున్నది తప్ప, ప్రస్తుతానికి అక్కడ కరెంటే లేదు. ఎందుకులేదంటే చెప్పే దిక్కే అక్కడ లేదు. అక్కడ గ్రామ పంచాయితీకి వుండేటటువంటి ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు సంబంధించిన మోట రేదైతే వుందో, ఆ మోటర్‌ను గ్రామానికి చెందిన ఒక పెద్ద పలుకుబడి వున్న వ్యక్తి తన సొంత పొలానికి వాడు కుంటున్నాడు. అక్కడ మిగితా జనానిని త్రాగడానికి నీళ్లు కూడా దొరకనటువంటి పరిస్థితి వున్నది. విద్యుత్

శాఖాధికారులు రికార్డులు తప్పుగా తయారుచేసి, ఈ విధంగా ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు. వీటిన న్నింటిని పరిష్కరించవలసిందిగా నేను మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఈరోజున మంత్రిగారిచ్చిన స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే, ప్రొడక్షన్ ప్రయివేట్ యూనిట్స్‌లో తగ్గింది. ప్రభుత్వానికి సంబంధించినటువంటి ఎ.పి.జెన్‌కోలో హైడల్ జనరేషన్‌కూడా విద్యుత్ ఉత్పత్తి నలభై శాతానికి తగ్గిందని చెబుతున్నారు. గత సంవత్సరంతో పోల్చి చూసినట్లైతే, ప్రొడక్షన్ తగ్గిందని ప్రభుత్వం చెబుతోంది. ప్రతిష్టంభన అనేది ఈరోజున ప్రయివేట్‌లో మరియు ప్రభుత్వంలో కూడా ఏర్పడు తోంది. ఎందుకంటే విద్యుత్ అనేది జనజీవనస్రవంతిలో చాలా ప్రముఖ పాత్ర పోషిస్తున్నది.

ఈరోజు అభివృద్ధికి సూచిక విద్యుత్ జనరేషన్ మరియు దాని యొక్క సరైన వినియోగం. కానీ, దురదృ ష్టమేమిటంటే, ఈ పరిస్థితుల్లో విద్యుత్ ఉత్పత్తి తగ్గడం, ప్రభుత్వం చేస్తున్న అప్రకటిత విద్యుత్‌కోత వల్ల రాష్ట్ర ప్రజలు అల్లాడుతున్నారు. ''అంగట్లో అన్నీ వున్నా అల్లుడినోట్లో శని'' అన్నట్టుగా, ఈరోజున మనకు విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోవడం కొరకు మన రాష్ట్రంలో అన్ని అవకాశాలున్నా కూడా, ఈ ప్రభుత్వాలు ఇన్ని సంవత్సరా లుగా పూర్తిగా వైఫల్యం చెందాయి కాబట్టి ఈరోజున విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోలేకపోతున్నాం. విద్యుత్ సరఫ రాకు సంబంధించినటువంటి నష్టమేదైతే వుందో, దాన్ని సరిదిద్దుకోలేకపోతున్నాం, విద్యుత్ సరఫరాలో వున్నటు వంటి వేస్టేజీని అరికట్టలేకపోతున్నాం, విద్యుత్ చౌర్యాన్ని అరికట్టలేకపోయాం, ఈ రకంగా ఖర్చులను తగ్గించు కొని, సరైనటువంటి పద్ధతిలో సక్రమంగా విద్యుత్‌ను జనరేట్ చేసి, సరైన పద్ధతిలో విద్యుత్‌ను ప్రజలకు సర ఫరా చేయలేకపోతున్న కారణంగానే, ప్రభుత్వం ఈరోజున పెద్ద యెత్తున నష్టపోతున్న విషయాన్ని నేను ఈ సంద ర్భంగా మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఈరోజు ''అవసరాన్ని బట్టి'' అని నివేదికలో చెప్పారు. అవసరం ఎప్పుడొస్తుంది అధ్యక్షా. ఒకవైపు కరు వుతో, మరొకవైపు వరదల కారణంగా రైతులు అల్లాడిపోతూ, అనేక రకాలుగా నష్టపోయినటువంటి రైతులు, కొద్దో,గొప్పో పంటలు ఈరోజున రైతుల చేతికి వచ్చేటటువంటి పంట అంతా కూడా విద్యుత్ కోత, కొరత కార ణంగా వేసుకున్న ఆ పంటలన్నీ ఎండిపోతుంటే, అవసరమనేది ఎప్పుడు వస్తుందో ఈ ప్రభుత్వమే చెప్పాలి. మొత్తం పంటలన్నీ ఎండిపోయాక అవసరాన్ని ప్రభుత్వం గుర్తిస్తుందా. పరిశ్రమల విషయానికొస్తే, ఈరోజున అనేక పరిశ్రమల్లో విద్యుత్ కోత కారణంగా ప్రొడక్షన్ తగ్గిపోయి, ఆ, యా పరిశ్రమల్లో పనిచేస్తున్నటువంటి తాత్కాలిక మరియు కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్నటువంటి ఉద్యోగస్థులను యాజమాన్యం తొలగిస్తున్నది. ఎందుకంటే, పరిశ్రమలకు కరెంటు లేదు, ప్రొడక్షన్ లేదనే నెపం చెబుతున్నారు. కాంట్రాక్టు పద్ధతిన, తాత్కాలి కంగా పనిచేస్తున్నటువంటి కార్మికులు, ఉద్యోగులను కరెంటు లేని కారణంగా ప్రొడక్షన్ తగ్గిందనే నెపంతో వారిని తొలగిస్తున్నప్పటికీ, అసలు అవసరమనేది ఎప్పుడు వస్తుందో చెప్పవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను.

రాష్ట్రంలో ఈరోజున ఇంత కరువు వుండి, ఇంత ఎండలు వుండి, వేసవి కారణంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటికి కూడా కటకటలాడుతున్నటువంటి ఈ పరిస్థితుల్లో , గ్రామ పంచాయితీల్లో, మునిసిపాలి టీల్లో త్రాగునీటి సరఫరా చేస్తున్నటువంటి పంపులు కూడా విద్యుత్ కొరత కారణంగా త్రాగునీటిని కూడా సరైన విధంగా సరఫరా చేయలేనటువంటి పరిస్థితి దాపురించినప్పటికి, ఈ ప్రభుత్వానికి అవసరం ఎప్పుడొస్తుందనే దాన్ని గుర్తించలేదు. అదేవిధంగా కార్మికులు, మరొ వైపు విద్యార్థులు కూడా విద్యుత్‌కోత వల్ల ఇబ్బందులు

పడుతున్నారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు పెద్దయెత్తున ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే ప్రతి ఇంటిలో చదువుకునేటటువంటి విద్యార్థులుంటారు. విద్యార్థులు చదువుకునేటటువంటి సమయంలోనే విద్యుత్ కోత విధిస్తోంది ప్రభుత్వం. కాబట్టి నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, ఎప్పుడు మీనమేషాలెక్కించవద్దు ఈ ప్రభుత్వం. మీనమేషాలెక్కించకుండా, వెంటనే యుద్ధప్రాతిపదికపైన, సమగ్రమైనటువంటి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, ఈ రాష్ట్రం యొక్క అవసరాలను గుర్తించి, రాష్ట్ర అవసరాలకు కావల్సినటువంటి విద్యుత్‌ను ప్రభుత్వం ఎక్కడినుంచి తీసుకువస్తుందో, అవసరమైతే ఆల్ పార్టీ మీటింగ్‌నైనా ఏర్పాటు చేసి, అవసరమైన విద్యుత్‌ను బయటి రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయాల్సి వుంది. ఇప్పటికే చాలా నష్టపోయాం. కాబట్టి ఈ ప్రభుత్వంలో విద్యుత్‌కు సంబంధించినటువంటి మేనేజ్‌మెంట్ సరిగా లేదు. ఈ ప్రభుత్వం ఎలక్ట్రిసిటీకి సంబంధించి పూర్తిగా వైఫల్యం చెందింది. గత అనేక రోజులుగా ఈ విషయాన్ని మేము ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాం. ఏమిటంటే, ప్రాపర్ మేనేజ్‌మెంట్ ఈ ప్రభుత్వానికి లేదు, ప్రాపర్ ప్లానింగ్ ప్రభుత్వానికి లేదు. ప్రాపర్‌గా సమగ్రమైనటువంటి కార్యాచరణ ప్రణాళిక ప్రభుత్వానికి లేదు కాబట్టి, ఈ రకంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులను విద్యుత్ కొరత కారణంగా ఎదుర్కొంటున్నారని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ, ఇప్పటికైనా సరైన విధంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మ. 1.20

SRI VIRASAT RASOOL KHAN(NAMPALLI): Hon'ble Speaker, Sir, the Hon'ble Minister says that the power supply position will improve from 11.03.2010. I hope and pray to God that the statement should come true. The morale of the officers and the staff of the Electricity Department is so low and they are contemplating to go on two months' leave to avoid public anger and avoid tension. Privately all the officers know that they cannot cope up with the demand of the power. The Minister says that the official power cut is for two hours. I completely disagree with the statement and I hope and trust that all the Hon'ble Members of this House will also disagree that only two hours official power cut is there. But, actually, the power cut is from four to six hours. When I ring up to the concerned sub-station of the Electricity Department the person sitting over there removes the receiver and keeps it on the table continuously. When the public wants to complain, the telephone is always engaged.

Sir, the Old City is suffering a lot.

جناب وراثت رسول خان: اسپیکر صاحب! پرانے شہر میں تو پوری رات برقی کی سربراہی مسدود ہو رہی ہے۔ بچوں کو امتحانات کی تیاری کے لئے پریشانی ہو رہی ہے۔ Electricity Department والے اگر تین فیز کرنٹ ہو تو ایک فیز غائب کر دیتے ہیں۔ اب انٹرمیڈیٹ کے امتحانات چل رہے ہیں، پھر اس کے بعد Post-Graduation اور Graduation کے امتحانات ہوں گے۔

Sir, I want an assurance from the Hon'ble Minister. Sir, who is going to look after those children? This is very important matter.

جناب وراثت رسول خاں: ابھی ہمارے چرنجیوی صاحب Electricity Department کے چیرمین اور مینیجنگ ڈائرکٹر کے آفس کو ایک petition دینے کے لئے گئے تو آدھا گھنٹہ لفٹ میں پھنسے رہے۔

The Hon’ble Member, Mr. Chiranjivi went to CMD Office yesterday to give a petition but he was stuck up in the lift for half-an-hour. When the CMD cannot provide power to his own Office how can he provide power to the people of Hyderabad and Secunderabad and for that matter to the rest of the State?

Sir, the Electricity Department personnel are disconnecting the power supply at the time of supply of water. The people are anxiously waiting for the water supply, but there is no supply of water owing to disconnection of power. The people are complaining to the Water Works Department, who are expressing their inability to supply water on account of power failure. This is a very important matter Sir. Kindly come to our rescue. Sir, it is a source of inconvenience to one and all. Sir, your children also might be going to school. As such, your children are also facing inconvenience. Sir, the Minister for Power says that the power supply will improve from 11/03/10. I do not know as to how and on what basis he has been telling it and giving such a statement. I am telling you once more that the morale of the officers and the staff of the Electricity Department is very low. They are contemplating to go on leave for two months to avoid public anger and to avoid tension.

Primarily the Minister has to take some precaution to save the power. Sir, you see the advertisements and hoardings. They are utilizing so much of power. They are using power to put up lights in the hoardings and advertisements till 12 o Clock in the night. You ask the Hon’ble Minister to cut power to them or reduce supply hours. Instead of 12o Clock they can switch off lights at 10 o Clock. Why should they waste power when we do not have power for our children to study? Why lights are on for the advertisements and hoardings till 12 o Clock? You ask the Hon’ble Minister to give assurance that beyond 12 o Clock power will not be supplied to the persons who put up advertisements and hoardings. Let them switch off lights at 10 o Clock so that power can be saved.

MR. SPEAKER: Rasool Khan, thank you.

SRI VIRASAT RASOOL KHAN: Sir, please come to our rescue.

MR. SPEAKER: The Government has to come to your rescue.

•డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, గత పదిహేను సంవత్సరాల నుంచి నేను చాలా నిశితంగా విద్యుత్తు రంగాన్ని పరిశీలిస్తున్నాను. ఈ రాష్ట్రం ఆర్థికంగా కుప్పకూలడానికి విద్యుత్తు రంగం కారణం అవుతుంది. 15 ఏళ్లుగా మనం చాలా దారుణమైన విధానాల్ని అనుసరించాను. ఆ నేపథ్యంలో మొట్టమొదటి క్లారిఫికేషన్, ఒకేసారి 1342 మెగా వాట్లు థర్మల్ పవర్ జనరేషన్ ఆగిపోయింది. అలాగే 40 శాతం హైడ్రో పవర్ ఆగిపోయింది. ఈ సంవత్సరం ఎప్పుడు లేనంతగా వరదలు వచ్చి రిజర్వాయర్‌లు నిండి కొంచెం వర్షం ఆలస్యం అయినా కూడా కళకళలాడుతున్నప్పుడు కూడా 40 శాతం విద్యుత్తు ఉత్పత్తి హైడ్రో పవర్ రంగంలో తగ్గిందంటున్నారు. అలాగే ఒకేసారి 1342 మెగా వాట్లు థర్మల్ పవర్ జనరేషన్ రంగంలో తగ్గిందని అంటున్నారు. ఇది కాకాతాళీయమా, దీర్ఘకాలిక సమస్య ఏమన్నా ఉందా, ఒకసారి మంత్రి గారు క్లారిఫై చేయాలి. 2. నాగార్జున సాగర్, శ్రీ శైలం రిజర్వార్ దగ్గర హైడ్రో పవర్ స్టేషన్స్ దగ్గర వరదలు వచ్చినప్పుడల్లా

• An asterisk before the name indicates cofirmation by the member

మునిగిపోతున్నాయి. దీర్ఘకాలికంగా ఎంత వరద వచ్చిన కూడా ఫ్లడ్ ఫ్లో (వరద ప్రవాహం) ఎంత ఉన్న కూడా అది మునగకుండా, కొన్ని వందల కోట్ల రూపాయల నష్టం లేకుండా, కొన్ని నెలల పాటు విద్యుత్తు ఉత్పత్తి ఆగకుండా దీర్ఘకాలికంగా ప్రణాళిక చేపట్టారా? దాని కోసం నిధులు ఏమైనా కేటాయించారా? 3. ఆర్థిక మంత్రిగా ముఖ్యమంత్రి గారే విద్యుత్తు మంత్రి కూడా, ఆయన బడ్జెట్‌లో 4,500 కోట్ల రూపాయలు వ్యవసాయ విద్యుత్తు సబ్సిడీగా చూపెట్టారు. వాస్తవానికి గత సంవత్సరమే 6,800 కోట్ల రూపాయల పైచిలుకు చూపెట్టారు. ఈ సంవత్సరం ఈ పరిస్థితి ఉంటే ఇంకా పెరిగే అవకాశం ఉన్నది. ఆ గణాంకాలు realistic గా లేవు. రోజుకు 20 కోట్ల రూపాయల సబ్సిడీ ప్రస్తుతం ఉండే అవకాశం ఉన్నది. అలాంటి పరిస్థితులలో మీరు పంపిణీని బాగు చేయకుండా, వృథాను అరికట్టకుండా నూటికి నూరు శాతం డిస్ట్రిబ్యూటర్స్ ట్రాన్సుఫార్మర్లకు మీటర్లు పెట్టకుండా, డిస్ట్రిబ్యూషన్‌ను ఇంప్రూవ్ చేయకుండా, విద్యుతు వ్యవస్థను బాగు చేయలేరు, విద్యుత్తును అందించలేరు. దానికి పథకాలు చేపట్టారా? 4. పిపిఏలు (విద్యుత్ కొనుగోలు ఒప్పందం) ఉన్నా కూడా independent power projects కు 25 శాతం మార్కెట్‌లో అమ్ముకునే ఏర్పాట్లు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో విద్యుత్తు కొరతను దృష్టిలో ఉంచుకొని దానిని తాత్కాలికంగానో, దీర్ఘకాలికంగానో సవరించే ఏర్పాట్లు ఏమైనా చేస్తారా? దానిలో భాగంగానే విశాఖపట్టణంలో ఒక ప్రాజెక్టుకు నూటికి నూరుపాళ్లు కూడా మార్కెట్‌లో అమ్ముకునే ఏర్పాట్లు చేస్తున్నారని వార్తలు వచ్చాయి. ఈ రాష్ట్రంలో విద్యుత్తు కొరత నేపథ్యంలో ఈ బిపిఎల్ వారితో కూడా ఏర్పాటు చేసుకొని మనకు భారత ప్రభుత్వంతో వచ్చినటువంటి ఎన్‌టిపిసి ప్రాజెక్టుతో సమానంగా ట్యారిఫ్‌తో మనం కొనుగోలు చేసే ఏర్పాట్లు చేస్తారా? 5. మనకు మెట్ట ప్రాంతంలో భూగర్భ జలం లేనప్పుడు కూడా ఎప్పుడు అయితే ఉచిత విద్యుత్తు ఇస్తున్నారో అక్కడ బాగా నీటిని వినియోగించేటటువంటి వరి, చెరుకు పంటలను పండిస్తున్నారు. వాటిని అరికట్టకపోతే అక్కడ భూగర్భ జలం నాశనం అయిపోతుంది, ఇటు విద్యుత్తు రంగం నాశనం అయిపోతుంది. దాని కోసం ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? 5. ఈవేళ సభలో ఓట్ల కోసం మనం అంతా కూడా మనస్సాక్షిని చంపుకొని మాట్లాడుతున్నాము. అక్కడ వున్న అధికారులను చూస్తే నాకు చాలా బాధ వేస్తున్నది. రసూల్‌ఖాన్ గారు చెప్పినట్లుగా, కాళ్లు చేతులు కట్టిపారేసి ఒలింపిక్స్‌లో పరుగెత్తమని అంటున్నాము. కాని, విద్యుత్తు ఉచితంగా ఇవ్వాలి. మీటర్లు ఉండకూడదు. ట్యారిఫ్‌లు పెట్టకూడదు. 24 గంటలు విద్యుత్తు గ్రామాలకు రావాలి. కాని, కొరత లేకుండా వుండాలి. యూనిట్ 13 రూపాయలతో కొనాలి. అదేసమయంలో బడ్జెటులో లోటు ఉండకూడదు. అప్పులు ఉండకూడదు. ఇవన్ని అయ్యాక ప్రతి రంగానికి రెట్టింపుగా కేటాయించాలి. ప్రపంచంలో దేవుడు కూడా ఇవన్నీ చేయించలేడు. ఈ రోజు గుజరాత్ రాష్ట్రాన్ని చూడండి, 24 గంటలు గ్రామాలకు విద్యుత్తు ఇస్తున్నారు. గుజరాత్‌లో ఆంధ్రప్రదేశ్ కంటే వర్షాపాతంలో సగటున తక్కువ. వారు 8 వందల అడుగుల నుంచి నీళ్లు తీసున్నా కూడా హార్స్‌పవర్‌కు 850 రూపాయలు అక్కడ వసూలు చేస్తున్నారు లేదా మీటరు పెట్టినట్లైతే యూనిట్‌కు 50 పైసలు రూపాయలు వసూలు చేస్తున్నారు. అయినా కూడా వ్యవసాయం లాభసాటిగా రైతులు అక్కడ చేస్తున్నారు. ఎంత కాలం మనం ఓట్ల వేటలో భవిష్యత్తును సమాధి చేస్తాం? ఎంత కాలం మనం ఈ రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలో ఉంచుదాం? గ్రామాలలో 24 గంటలు విద్యుత్తు కావాలి, వ్యవసాయేతరంగా పరిశ్రమలు కావాలి, ఉపాధి కావాలి, అక్కడ నుంచి వలసలను అరికట్టాలి. కాని, తాత్కాలిక ఓట్ల వేటలో మనం పార్టీలు ఒకరితో ఒకరూ పోటీ పడి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, విద్యుత్తు పరిస్థితిని నాశనం చేస్తే వ్యవసాయం నాశనం అవుతుంది. రాష్ట్ర భవిష్యత్తు నాశనం అవుతుంది. దయచేసి ఇప్పటి నుంచైనా సరే మనస్సు పెట్టి దీని నుంచి బయట పడుదాం. అంతే తప్ప అన్నీ కావాలని కాళ్లు చేతులు కట్టిపారేసి మనం ఒలింపిక్‌లో పరుగెత్తమని మెడల్ సాధించమని చెప్పితే లాభం లేదు. ఈ ఆత్మవంచన పోతుందని ఆశిస్తున్నాం.

శ్రీ బి. శేషారావు(నిడదవోలు):అధ్యక్షా, ముందుగా నాకు ఈ అవ కాశం ఇచ్చినందుకు మీకు కృ తజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేను గ్రామాలలో ఉండే వాడ్ని అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో 6 గంటలు లోడ్ రిలీఫ్ రెగ్యులర్‌గా ఉండే పరిస్థితి వుంది. మా నియోజక వర్గంలో అయితే ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 9 గంటల వరకు, అలాగే మళ్లీ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు లోడ్ రిలీఫ్ ఉండేటటువంటి పరిస్థితి అధ్యక్షా. ఇది కాకుండా ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ అని చెప్పి మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు మళ్లీ లోడ్ రిలీఫ్ ఇవ్వడం. మళ్లీ రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు మళ్లీ లోడ్ రిలీఫ్ ఇవ్వడం. అ లాగే తెల్లవారుజామున రెండు సార్లు చాలా అవసరమైన పరిస్థితులలో ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ తీసుకున్నప్పటికీ కూడా తెల్లవారుజామున మూడు గంటల నుంచి 5 గంటల వరకు లోడ్ రిలీఫ్ తీసుకున్నటువంటి పరిస్థితి ఉంది.

మ.1.30

నేను తమరి ద్వారా ఇచ్చే సజెషన్ ఏమిటంటే లోకల్‌గా లోడ్ రిలీఫ్ ఒక రకంగానూ, ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ వేరే రకంగానూ కాకుండా పవర్‌ను దృష్టిలో వుంచుకుని లోడ్ రిలీఫ్ ఏదయితే మన అధికారులు తీసు కుంటున్నారో దానిని సెంట్రలైజ్ చేయమని కోరుతున్నాను. మన గ్రామాలలో చూస్తే వ్యవసాయానికి ఈవేళ 7 గంటల కరెంటును రెండు విడతలుగా ఇస్తున్నారు. మరి గ్రామీణ నీటి సరఫరా కోసం కూడా రెండు విడత లుగా 3 ఫేజ్ పవర్‌తో నీళ్లివ్వవలసిన పరిస్థితి వుంది. అదే సమయంలో ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ అనే పేరుతో కోత పెడితే కనీసం గ్రామాలలో త్రాగునీటిని కూడా సరఫరా చేయలేని దుస్థితి వుంది అధ్యక్షా. చాలా మంది ప్రజలు అల్లాడిపోయే పరిస్థితి వుంది. ఈ రిలీఫ్‌ల్ని కంట్రోల్ చేసుకోవడంతో బాటు మనం ప్రకృతి వనరుల్ని కూడా ఉప యోగించుకోవలసిన అవసరం ఉంది అధ్యక్షా.

ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలోని రైతాంగం, విద్యార్థులు, మంచి నీటి సమస్యల మీద ప్రభుత్వం దయ చేసి పెద్ద మనసు పెట్టి, మీరిచ్చే పవర్ని కమర్షియల్‌గా ఆలోచించకుండా, డబ్బు ఉందా లేదా అని ఆలోచించ వద్దు, అప్పు అవుతుందా అని ఆలోచించవద్దు, దాని ఖరీదు గురించి ఆలోచించకుండా, మీరు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు గ్రామీణ ప్రాంతాలలో చేసి ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ మధుసూదన్(గుంతకల్) : అధ్యక్షా, మన రాష్ట్రంలో మొత్తం దేశం మీద టారిఫ్ అతి తక్కువ ఉంది. ఇండస్ట్రీస్ పరంగా చూసినా మొత్తం దేశంలో కంటే మన వద్ద అతి తక్కువ టారిఫ్ ఉండటం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి పవర్ బేస్డ్ ఇండస్ట్రీస్ అన్నీ మన రాష్ట్రానికి వస్తున్నాయి అధ్యక్షా. గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశే ఖర రెడ్డి గారు తీసుకున్న కొన్ని ప్రజాహిత నిర్ణయాలలో ఈ లొయస్ట్ టారిఫ్ ఒకటి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ వేళ డిస్కంలో ఇండస్ట్రీస్ కన్నా , తమిళనాడులో ఎలవ్ చేసినట్లు, డైరెక్టుగా పవర్ జనరేటర్స్ నుంచి కొనడానికి, ఆ టారిఫ్‌ని వర్తింపజేస్తే కూడా ఈ రోజు ఇండస్ట్రీస్‌కు ఇబ్బంది లేకుండా ఉంటుంది అధ్యక్షా.

ముఖ్యంగా మన పవర్ కంపెనీస్ అన్నీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకైతేనేమి, ట్రాన్స్‌కోకు అయితేనేమి గతంలో గ్యాస్ ఎలొకేషను కూడా లేకుండా ప్రైవేట్ గ్యాస్ కంపెనీలకు విచ్చలవిడిగా ఇచ్చేయడం వల్ల అవి ఈ రోజు మనకు గుదిబండగా మారడం జరిగింది. 2004కు ముందు ఉన్న ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను మీరే

మైనా సమీక్షించగలుగుతున్నారా? ఆ డబ్బుని ఈ రోజు రైతాంగానికి ఉపయోగించే అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. అన్నిటికంటే ముఖ్యంగా ఒక పవర్ ప్లాంటు కట్టాలంటే 3 నుంచి 4 సంవత్సరాలు పడుతుంది. డబ్బు రూ.5.5 కోట్ల నుంచి రూ.6 కోట్ల వరకూ ఖర్చు అవుతుంది. ఇవన్నీ వున్నా మనకు కోల్ గాని, గ్యాస్ గాని ఉండాలి. ఈ గ్యాస్ గాని, కోల్ గాని కొన్ని లక్షల సంవత్సరాల నుంచి మనం భూగర్భం నుంచి తీసుకుంటున్నాము. 2004కి ముందర గోదావరి బేసిన్‌లో ఉన్న గ్యాస్‌ని గుజరాత్‌కు ఉపయోగిస్తూ, రిలయెన్సు ఎత్తుకుపోయింది అధ్యక్షా. దానిని తిరిగి రాబట్టడానికి కేంద్రం వద్ద ఏ ప్రయత్నమైనా చేస్తున్నారా? 2004 కు ముందున్న ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఈ ఇబ్బందులు వస్తున్నాయి. ఆ రోజు కనీసం మన పవర్ కంపెనీలతో గ్రిడ్ ఏర్పాటు చేద్దామంటే కాదని ఆపినందుకు ఈ పరిస్థితి వచ్చింది.

శ్రీ బండారు సత్యానందయు(కొత్తపేట) :అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు విద్యుత్ కోతతో ఇబ్బంది పడుతున్నారు. గాలి, భూమి, నీరు తర్వాత ప్రధానమైనది విద్యుత్తు. అటువంటి విద్యుత్తును కోతల్లేకుండా అన్ని వర్గాలకు అందించడంలో ఎందుకు విఫలమవుతున్నారు? ఇదేదో ఒకసారి, ఒక సంవత్సరం వచ్చింది కాదు. ప్రతి సంవత్సరం మార్చి, ఏప్రిల్, మే నెలలు వచ్చేసరికి ఈ సమస్య వస్తోంది. మరి ఈ సమస్యా పరిష్కారానికి కోతల్లేకుండా అందించేలా ఒక ప్రణాళిక ఎందుకు తీసుకురాలేకపోతున్నారు? విద్యార్థులు పరీక్షలకు ప్రిపేర్ కావడానికి, రైతులు సరైన పంట దిగుబడి తెచ్చుకోడానికి, గ్రామాలలో వేసవి కాలంలో ప్రజానీకానికి మంచినీటి సరఫరా చేయడానికి అవసరమైన ఈ విద్యుత్తుపై కోత విధించడం వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. మరి ప్రభుత్వం దూరదృష్టితో, దీర్ఘకాలిక ప్రయోజనల కోసం, ఒక ప్రణాళిక వేసుకుని ఎందుకు వ్యవహరించలేకపోతోంది? ఒక ప్రణాళిక ప్రభుత్వం వద్ద ఉందా లేదా? ప్రతి సంవత్సరం విద్యుత్తు వినియోగం పెరుగుతోంది. దానిని బట్టి అంచనా వేసుకుని డిమాండుకు సరిపడా సప్లయి చేసేలాగా ప్రభుత్వం ఎందుకు వ్యూహం సిద్ధం చేసుకోలేకపోతోంది? ఎన్నికల ముందు ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్తును కొనుగోలు చేసి ప్రజానీకానికి అందించారు. అదే విధంగా ఇప్పుడు కొనడానికి నిర్ణయం తీసుకున్న దాఖలాలు లేవు. ఈ మధ్య టెండర్లు పిలిచామంటున్నారు. వేసవి కాలం వచ్చేక, కోతలు వచ్చాక విద్యుత్తు కొనుగోలు కోసం ప్రయత్నించడం వల్ల ధర పెరగడమే కాకుండా దొరకని పరిస్థితి కూడా వస్తుంది అధ్యక్షా. మరి ప్రభుత్వం ఎందుకు ముందు చూపుతో వ్యవహరించలేకపోతోంది? రాత్రి పూట 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ కరెంటు కోత ఉండదు అంటున్నారు. అదెక్కడా అమలు జరగడం లేదు. అది ఖచ్చితంగా అమలు చేస్తూ, రాత్రిపూట గృహవినియోగానికి కోత లేకుండా వుంటుందని హామీ ఇవ్వాలి.

ఈనాడు హైడల్ విద్యుత్తు బాగా తగ్గిపోయింది. వర్షాలు బాగా పడ్డాయి. జలాశయాలు నిండేయి. మరి ఎందువల్ల 40 శాతం జలవిద్యుత్తు రాలేదని అంటున్నారు? ఇది ఒక్కసారితో పోయేది కాదు. కావాలంటే చేసేది కాదు. ఉత్పత్తి చేయాలి. దీని మీద శాశ్వతంగా డిమాండుకు సరిపడే విధంగా ఉండాలి. ఈ రోజు డిమాండు 1300 మెగావాట్లు అంటున్నారు.

( మైక్ కట్ అయింది.)

శ్రీ ఎస్. సత్యనారాయణ ( రామగుండం) : అధ్యక్షా, ఈ రోజు దాదాపు 14వేల మెగావాట్లు మనం ప్రొడ్యూస్ చేస్తున్నాము. దీనిలో 5500 మెగావాట్ల విద్యుత్తు వ్యవసాయ రంగానికి పోతుంది. 3600 మెగావాట్లు మనం హైడల్ పవర్‌ని ప్రొడ్యూస్ చేస్తున్నాము చీపెస్ట్ కాస్ట్‌తో. ఈ రోజు ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్

లాసెస్ చూస్తే 18.63 శాతానికి వస్తోంది. ఈ రోజు పెద్దలు చెబుతారు, దేనికైనా లెక్కలు ఉండాలని. ఈరోజు ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ విషయం ఎలా వుందంటే misuse of power, theft of power కూడా ఈ ఎకౌంట్‌లోకి వెళ్లిపోతున్నాయి అధ్యక్షా. దానికి నా సజెషన్ ఏమిటంటే, నా రామగుండం మునిసిపాలిటీలో 24 గంటలూ మంచినీళ్లిచ్చినపుడు కన్సంప్షన్ లెవెల్ అంతకు ముందు కంటే చాలా డౌన్ అయిపోయింది. డబ్బులు కలెక్టు చేయగలిగాము. అందుకని మనం ఒకటి ప్రాక్టీస్ చేయాల్సిన అవసరం ఉంది అధ్యక్షా.

ను.1.40

24 గంటల పాటు పవర్ సప్లై చేస్తూ, అన్నీ మీటర్డ్ చేసి, వ్యవసాయానికి ఏకరేజీ ప్రకారం ఎంత ఫ్రీ గా ఇవ్వాలి, ఆ తరువాత ఎంతెంత కన్‌జంప్షన్ కోసం ఛార్జీ చేయాలి అన్న లిమిట్ పెట్టుకొంటే, తప్పకుండా పవర్ స్టెబిలైజ్ అవుతుంది. ఈ విధంగా చేయడానికి సమయం పడుతుంది. కనుక, నా సజషన్ ఏమిటంటే, త్రాగు నీటికి చాలా సమస్య ఉంది. ఈ త్రాగునీటి ఫెసిలిటీలు వారికి రావాలంటే, డ్రింకింగ్ వాటర్ వెల్స్‌గానీ, ఆర్.ఓ. యూనిట్స్‌కి గానీ, 24గంటల పాటు పవర్ ఇవ్వాలి. అదే విధంగా పరిశ్రమలు చాలా సఫర్ అవుతున్నాయి. వారం రోజుల పాటు నడుస్తున్న పరిశ్రమలు ఉన్నాయి. ఒక రోజు టోటల్‌గా పవర్ కట్ చేసి సిక్స్ డేస్ స్టెబిలైజ్డ్ పవర్ అయినా ఇవ్వండి. అలా ఇవ్వలేకపోతే, కనీసం ఫైవ్ డేస్ స్టెబిలైజ్డ్ పవర్ అయినా ఇవ్వండి. ఈ విధంగా ఇస్తే లాభం జరుగుతుంది. లేబర్ వేస్టేజీ ఉండదు. కొన్ని మేజర్ ఇండస్ట్రీస్‌కి కంటిన్యువస్ పవర్ కావాలి. మీరు ఏ రేటుకి కరెంటు సరఫరా చేసినా తీసుకోడానికి వారు రెడీగా ఉన్నారు. Purchase rate of power లోపల ఇండస్ట్రీస్‌కి కంటిన్యువస్‌గా పవర్ ఇవ్వగల్గితే, ఇటు ఇండస్ట్రీస్‌కి బెనిఫిట్ అవుతుంది, అటు మనం ఖర్చు చేసేది కూడా సర్వైవ్ అవుతుంది.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు(నగరి) : అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్‌లో కరీంనగర్ తర్వాత highest number of Agricultural pump sets చిత్తూరు జిల్లాలో ఉన్నాయి. రెండు లక్షల 30 వేల అగ్రికల్చర్ కనెక్షన్స్ ఉన్నాయి. మనది టెయిల్ ఎండ్ డిస్ట్రిక్ట్. శ్రీశైలం నుండి లేకపోతే కడప నుండి రావాలి. కాబట్టి మనకు ఎప్పుడూ కూడా లో ఓల్టేజీ కానీ, మోటార్స్ కాలిపోవడం కానీ, స్టార్టర్స్ కాలిపోవడం కానీ జరుగుతున్నాయి. సభా పతి గారు కూడా ఇదే జిల్లా వారు. కాబట్టి వారికి ఈ సమస్యలన్నీ తెలుసు. మీకు కూడా ఈ సబ్జక్ట్‌పై ఇంట్రస్ట్ ఉంది. మీరు ప్రభుత్వ విప్‌గా ఉన్నప్పుడు, 1999-2004వ సంవత్సరంలో శాసన సభ్యుడిగా ఉండి కూడా ఈ సబ్జక్టుపైనే ఎక్కువగా మాట్లాడేవారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ దగ్గర పవర్‌పై సమావేశం జరిగితే నేను, గోపాల కృష్ణారెడ్డి గారు వెళ్లాము. విద్యుత్ శాఖకు సంబంధించిన అధికారులు కూడా హాజరయ్యారు. వారు ఏమి చెప్పారంటే, మాకు విద్యుత్ పై నుండి రావడం లేదు, రెండు మూడు గంటల కంటే ఎక్కువ సేపు విద్యుత్ సరఫరా చేయలేమని చెప్పారు. కలెక్టర్ సమక్షంలో పవర్ షార్టేజీ ఉందని వారే ఒప్పుకొన్నారు. విద్యార్థులకు చదువుకోడానికి ఇబ్బంది అవుతోంది. వ్యవసాయానికి ఇబ్బందిగా ఉంది. నాలుగైదు గంటలు కూడా విద్యుత్ సరఫరా కావడం లేదు. చిత్తూరు జిల్లాకి గ్యాస్ బేస్డ్ గానీ, థర్మల్ బేస్డ్ ఒక జనరేటింగ్ యూనిట్‌ని పెడితే బాగుంటుంది. భారతదేశంలో గ్యాస్ బేస్డ్ పవర్ ప్లాంట్‌ని1987వ సంవత్సరంలో ఎన్..టి.రామారావు గారు విజ్జేశ్వరంలో పెట్టారు. ఈస్ట్ గోదావరి జిల్లాలో ఈనాడు ఉన్న యూనిట్స్ అన్నీ చంద్రబాబునాయుడు గారు పెట్టినవే. కాంగ్రేస్ వారు పెట్టలేదు. కాంగ్రేస్ వారు అధికారంలోకి వచ్చిన తరువాత, రాష్ట్రంలో ఒక్క గ్యాస్ బేస్డ్ ప్రాజెక్టు కూడా రాలేదు. భారతదేశంలో గ్యాస్ ని బేస్ చేసుకొని పవర్ ప్లాంట్ పెట్టవచ్చని 1987వ సంవత్సరంలోనే ఎన్.టి. రామారావు గారు మార్గదర్శకాలుగా నిలిచారు. చంద్రబాబునాయుడు గారు 1650

మేగావాట్ల విద్యుత్ యూనిట్స్‌ని పెట్టరు. ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. విద్యుత్ ఉత్పత్తి విషయాన్ని పట్టించుకోలేదు. వి.టి.పి.ఎస్. ఫేజ్ 7 ఇప్పటి వరకు కూడా 500 మేగావాట్లకు రాలేదు. జీ.వి.ఆర్ అనే అనుభవం లేని సంస్థకు ఇవ్వడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే వాటాని కూడా తక్కువగా తెచ్చుకొంటున్నాము. ( మైక్ కట్ చేయబడింది)

శ్రీ జయమంగళ వెంకట రమణ (కైకలూరు): అధ్యక్షా, కైకలూరు ప్రాంతానికి వస్తే మాది శివారు ప్రాంతం. బోర్‌వెల్స్ కూడా ఉండవు. త్రాగునీటి విషయానికి వస్తే, ఓ.హెచ్.ఎస్.ఆర్.కి సబంంధించి, నేటికి సరైన పవర్ లేకపోవడం వల్ల త్రాగడానికి కూడా నీరు లేకుండా పోయింది. మాకు పది ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. గతంలో యూనిట్‌కి మేము 20 పైసలో, 30 పైసలో కట్టేప్పుడు దానికి స్టార్టర్ పెట్టుకొని అవసరం వచ్చినప్పుడు ఆన్ చేసుకొని, అవసరం లేనప్పుడు వాటిని ఆపు చేసే వారం. ఈరోజు మూడు వందల ఎకరాలు ఉన్న వార్కి కూడా ఉచిత విద్యుత్‌ని ఇవ్వడం వల్ల వారు ఆటో స్టార్టర్స్ పెట్టి, అవసరం ఉన్నా, లేకపోయినా, బోర్స్ ద్వారా నీటిని పంపుచేయడం మేము చూస్తున్నాము. అందువల్లే ఈ విద్యుత్ కొరత వస్తోంది. ప్రణాళికా బద్ధంగా మీరు ఉచిత విద్యుత్‌ని ఇవ్వక పోతే, 'తీగల మీద బట్టలు ఆరేసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది' అని ఆ రోజు మా నాయకుడు చెప్పాడు. అదే విధంగా నేడు కొనసాగే పరిస్థితి వస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీమతి ఎ. అన్నపూర్ణ (ఆర్మూరు): అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్ ప్రాంతం నిజాంసాగర్‌కి టెయిల్ ఎండ్ ప్రాంతం. అక్కడ కెనాల్స్ గానీ, ప్రాజెక్టులు గానీ ఏమీ లేవు. అంతా మోటర్స్‌పైన పంపు సెట్లపైన ఆధారపడిన ప్రాంతం. ప్రభుత్వం ఎన్నికలకంటే ముందు తొమ్మిది గంటల పాటు నిరంతరాయంగా ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పింది. ఆ నమ్మకంతో చాలా మంది రైతులు పంటలు వేసుకొన్నారు. కానీ నేడు కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉంది. పంటలు పూర్తిగా ఎండిపోయి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. గతంలో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జిల్లాకి ఎన్ని యూనిట్స్ కరెంటు వెళుతోందన్న విషయాలను ఇక్కడ నుండి ఆపరేట్ చేసేవారు. జిల్లాకే కాదు మండలలానికి కూడా ఎన్ని యూనిట్స్ కరెంటు పోతోందో చూసే వారు. కానీ నేడు కరెంటు ఏ ప్రాంతానికి ఎంత సరఫరా జరుగుతోందో తెలియని పరిస్థితి ఉంది. దురదృష్టమేమంటే, గతంలో ట్రాన్స్‌ఫారమ్స్ కాలిపోయినప్పుడు వెంటనే 24 గంటల్లో రీపేర్స్ చేసే వారు. ఈ రోజు జిల్లాకి వంద ట్రాన్స్‌ఫారమ్స్ అవసరమైతే, కేవలం 25 మాత్రమే వస్తున్నాయి. విద్యుత్ శాఖాధికారులు ఎస్.ఇ. డి.ఇ., వంటి వారు ఎవరూ పలకడం లేదు. విద్యార్థులు పరీక్షలకు వెళుతున్నారు. కరెంటు లేక వారు ఇబ్బందులకు గురౌతున్నారు. గతంలో బయట రాష్ట్రాల నుండి విద్యుత్‌ని కొనుగోలు చేశారో, అదే మాదిరిగా కొనుగోలు చేసి, సరఫరా చేయాల్సిన అవసరం ఉంది. మంత్రి గారు ఈ స్టేట్‌మెంట్‌ని ఎప్పుడో ఇవ్వాల్సి ఉండేది. ఫిబ్రవరి నెల చివరి నుండే విద్యుత్ కోత ప్రారంభమైంది. నిన్న, ఈ రోజు ప్రతిపక్షాలు చేసిన వత్తిడి మేరకు మంత్రి గారు స్టేట్ మెంట్ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ : సబ్జక్ట్ నుండి డీవియేట్ కాకండి. విద్యుత్ సమస్య గురించే మాట్లాడండి.

శ్రీమతి ఎ. అన్నపూర్ణ : ఎన్నికలప్పుడు పంపుసెట్ల నిమిత్తం రూ.50 లక్షలు డి.డి. కట్టండి. ఇస్తామని అన్నారు.

మిస్టర్ స్పీకర్: రూ.50 లక్షలు కాదు. రూ.50 వేలు.

శ్రీమతి ఎ. అన్నపూర్ణ : అందరూ డి.డి.లు కట్టి రెడీగా ఉన్నారు. ఇంతవరకు కనెక్షన్స్ ఇవ్వలేదు. ఈ విషయంలో కూడా ప్రభుత్వం స్పందించాలి. శాసనసభ అయిన తరువాత మేము గ్రామాలకు వెళతాము. ఇక్కడ నుండి బయటకు వెళితే, ప్రజలు మమ్మల్ని ఫోన్ ద్వారా 'కరెంటు తొమ్మిది గంటల పాటు కాదు, కనీసం ఐదు గంటలైనా నిరంతరాయంగా సరఫరా కావడం లేదని' వారు అడుగుతున్నారు. (మైక్ కట్ చేయబడింది.)

శ్రీ చెరుకు ముత్యంరెడ్డి (దుబ్బాక): అధ్యక్షా, మా మెదక్ జిల్లాలో ఏ ప్రాజెక్టులు లేవు. మా నియోజకవర్గంలో రెండు సమస్యలు ఉన్నాయి. బోర్ల మీద ఆధారపడి వ్యవసాయం చేసినప్పుడు, రామగుండం సబ్ స్టేషన్ నుండి మాకు కరెంటు వస్తుంది. దివంగత నేత డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు పుడ్కల్‌లో సబ్ స్టేషన్ కడితే, సంవత్సరం నుండి 20కి.మీ.ల మీద 400 కె.వి. సబ్ స్టేషన్ నుండి132/11 కె.వి. సబ్ స్టేషన్‌కి 20 కి.మీ.లకు 17 పోల్స్ లైన్ ఇప్పటి వరకు కాలేదు. నేను ఈ విషయమై ఎలక్ట్రిసిటీ బోర్డుకు వెళ్లినప్పుడు, 150 కి.మీ.ల నుండి వస్తే, ఓల్టేజీ ఎంతో డ్రాపై డిపార్ట్‌మెంట్‌కి కూడా ఎంతో నష్టం వస్తోంది. ఇక్కడ అందరు అధికారులు ఉన్నారు. మా దగ్గర వ్యవసాయం చేయాలంటే, పంటలు పండాలంటే, మేము బోర్స్‌పైనే ఆధారపడి ఉన్నాము. మా దగ్గర 20 కి.మీ.లలో 400 కె.వి. సబ్ స్టేషన్ ఉంది. రామగుండం వయా కుర్వేడు నుండి రావాలంటే, చాలా ఇబ్బంది అవుతోంది. సిద్ధిపేట డివిజన్‌లో వ్యవసాయం చేసే పరిస్థితి లేదు. దయచేసి మాకు కొడ్‌కండ్ల నుండి లైన్ కల్పిస్తే మాకు లో ఓల్టేజీలేకుండా పవర్ వస్తుంది. దయచేసి దీన్ని చేయాలని కోరుతున్నాను.

మ. 1.50

శ్రీ పయ్యావుల కేశవ్ : సార్, అనంతపురం జిల్లాలో మా బ్రతుకులన్నీ కూడా బోర్ వెల్స్‌మీదే ఆధారపడి వున్నాయి సార్. త్రాగు నీటికి గాని, సాగు నీటికి గాని, వ్యవసాయానికి గాని,యిక మాకు సర్ఫేస్ వాటర్‌అన్నది లేదు సార్. ఆ పరిస్థితులలో గవర్నమెంట్ యిచ్చే ఈ పవర్ షార్టేజెస్ అన్నది మా మీద తీవ్రమైన ప్రభావం చూపిస్తున్నది.

మా దగ్గర పండ్ల తోటలను పెట్టుకో వలసిందిగా రైతులను బాగా ప్రోత్సహించడంతో వారంతా పండ్ల తోటలను పెట్టుకున్నారు. అవి పెట్టుకుని 4 సంవత్సరాలయింది. ఆ పంటలు చేతికి వచ్చిన సమయానికి ఈ పవర్ షార్టేజ్ మూలంగా ఆ తోటలు యిప్పుడు ఎండిపోయే పరిస్థితి వుంది. రైతుకు రెండు రకాలుగా నష్టం సార్. ఆరుతడి పంటలు కూడా ఈ రోజు దెబ్బతింటున్నాయి. కొద్ది మేరకు ఈ రోజు కూరగాయల పంటలు

పెట్టుకుంటే, అవి కూడా ఎండిపోయి, ధరలు పెరిగి పోయే పరిస్థితి వచ్చింది సార్. ఇక నారు మడులు, వరిమడులు కూడా పవర్ షార్టేజ్ ద్వారా ప్రస్తుతం ఎండి పోయే పరిస్థితి వుంది.

ఇక ఈ పవర్ షార్టేజ్ ద్వారా విద్యార్థులు రాత్రి పూట చాలా యిబ్బందులు ఎదుర్కొంటున్నారు సార్. ఈ రాత్రి పూట మాకు టెలిఫోన్సు వస్తున్నాయండీ. ఈ యిబ్బందులకు సంబంధించే మాకు రాత్రి పూట ఫోన్సు వస్తున్నాయండీ. ఒక రకంగా వాళ్లు చాలా తీవ్రమైన స్వరంతో మా మీద మాట్లాడే పరిస్థితి కూడా యిప్పుడు వచ్చింది.

ఇక అర్బన్ ప్రాంతాల కన్నా రూరల్‌లో సగానికి సగం కరెంటు లేని పరిస్థితి వుంది సార్. అనంతపురం జిల్లాకు ట్రాన్స్‌ఫార్మర్స్ షార్టేజ్ వుంది సార్. 1750 ట్రాన్స్ ఫార్మర్స్ షార్టేజ్ అని అధికారికంగానే చెబుతున్నారు. గవర్నమెంటు మీద ఒత్తిడి పెట్టడంతో కేవలం 450 ట్రాన్స్‌ఫార్మర్స్ మాత్రమే అక్కడ మాకు వచ్చాయి సార్. ఇవన్నీ ఫుల్‌ఫిల్ చేసి యింకా రోలింగ్ స్టాక్స్ పెడితే తప్ప సిచ్యుయేషన్ ఎదుర్కొనే అవకాశం లేదు. ఈ 10 సంవత్సరాల కాలంలో సర్వీసెస్ రెట్టింపు అయ్యాయి. కాని అక్కడ అవసరమైన సిబ్బంది పెరగలేదు. ఇంజనీర్సును ఈ రోజు పెంచుకోవలసిన పరిస్థితి వుంది. జూనియర్ లైన్ మెన్‌ని కాంట్రాక్టు బేసిస్ మీదైనా తీసుకుంటే, ఈ టెంపొరరీ క్రైసెస్‌నుండి అక్కడ బయటపడే అవకాశం వుంటుంది.

జీవో ఎమ్మెస్ నెంబర్ 135 ని ఈ గవర్నమెంట్ రిలీజ్ చేసింది. దాని ద్వారా పవర్‌ను కంపెనీస్‌కి 20 పర్సెంట్ అమ్ముకునే పరిస్థితి ఉంది. దయచేసి దానిని టెంపొరరీగా సస్పెండ్ చేస్తారా? ఏం చేస్తారో చేసి ఆ పవర్‌ని విత్ ఇన్ ది స్టేట్‌లోనే పెట్టమని తమ ద్వారా కోరుతున్నాం సార్.

జల విద్యుత్ 40 శాతం తగ్గిందని మంత్రి గారు స్టేట్‌మెంట్‌లోయిచ్చారు. మంచి ఫ్లడ్స్ వచ్చిన సమయంలో ఎందుకని తగ్గిందన్న విషయాన్ని వారు దయచేసి మాకు ఎక్స్‌ప్లైన్ చేయాలి సార్. అంచనాలకు మించి పెరిగి పోయింది అన్నారు. అంటే మీరు డిమాండు ప్రొజెక్షన్సు వేయడంలో ఫెయిలయ్యారా? దానిని కూడా తెలియజేయవలసిందిగా మిమ్మల్ని అడుగుతున్నాను. అంతేగాకుండా, పవర్ పర్చేజ్ చేస్తున్నామన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ప్రతి రోజూ ఎన్ని మిలియన్ యూనిట్స్ పర్చేజ్ చేస్తున్నారు? అలాగే ఈ జెన్కో నుంచి పవర్ సేల్స్ ఏమైనా బయటకు చేస్తున్నారా?

అలాగే, 2009-10 సంవత్సరంలో పవర్ పేరిట పెట్టిన రూ. 2 వేల కోట్లు బడ్జెట్ బకాయిలు యింతవరకూ విడుదల చేయలేదు. దానిని ఎప్పుడు చేస్తారు? ఆల్ పార్టీస్‌తో సబ్ స్టేషన్సు లెవెల్ లో మీరు ఒక కమిటీ ఏర్పాటు చేయండి. కరెంటు ఎన్ని గంటలకు వస్తుంది? కరెంటు అసలు ఎన్ని గంటలకు వస్తుంది, ఎన్ని గంటలకు పోతుంది అనేదానికోసం ఒక లాగ్ బుక్ మెయిన్టెయిన్ చేయండి.

స్టేట్ లెవెల్‌లో ఒక స్పెషల్ ఆఫీసరును అపాయింట్ చేయండి. గతంలో చంద్రబాబు నాయుడు గారు వున్నప్పుడు, ఆయనే ముఖ్యమంత్రిగా రివ్యూ చేసే వారు. మీకు ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోతే ఒక స్పెషలాఫీసరును అపాయింట్ చేయండి.

అనంతపురంలో పిఏబిఆర్ డ్యాం వుంది సార్. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, పవర్ డిపార్ట్‌మెంట్ మధ్య కోఆర్డినేషన్ లేకపోవడం మూలంగా పవర్ జనరేషన్ చేయలేకపోయే పరిస్థితి వుంది. వచ్చే కరెంటు పోయే కరెంటుతో గ్రామాలలో ఈ రోజు ' మొగుడు మోటరుతో, పెళ్లాం స్టాటర్‌తో కాపలా ' కూర్చునేటువంటి పరిస్థితి వుంది. ఈ విధంగా ఈ రోజు కాపరం కూడా సజావుగా చేసుకునేటువంటి పరిస్థితి లేదు సార్.

'వాన రాకడ, ప్రాణం పోకడా ' రెండింటినీ ఈ రోజు చెప్పే పరిస్థితిలో డాక్టర్సు వున్నారు సార్. కాని ఈ రోజు ఈ పవర్ రాకడ,పోకడ చెప్పే పరిస్థితిలో లేరు. చేతులెత్తి నమస్కరిస్తున్నాము. దయచేసి ఈ పవర్ సిచ్యుయేషన్‌ను కాపాడండి. రైతులను, విద్యార్థులను కాపాడండి. గృహిణులను కూడా వాళ్ల ఇంటి పనులు, వంట పనులు సజావుగా చేసుకోవడానికి మార్నింగ్ అవర్స్‌లో పవర్ యివ్వాలని డిమాండు చేస్తున్నాం .

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు : సార్, స్టేట్‌మెంట్ యిచ్చారు. నాకైతే వారు చదువుతూ పవర్ చాలా బాగుంది. మేం ఇంప్లిమెంట్ చేస్తామని అన్నట్లుగా అనిపించింది. నేను మంత్రి గారిని అడిగేది, వేరే జిల్లాలను గురించి నేను అడగదలచుకోలేదు. మన వరంగల్ జిల్లా, మన జనగాంలో పెంబర్తికి పోదాం . హైదరాబాదుకు 100 కిమీ దూరంలో వుంది సార్. వారు నాకు మిత్రుడు సార్.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మీరు సజెస్టివ్‌గా వుండాలి. రైతులకు ఉపయోగకరంగా వుండండి. మిత్రుడు అయితే బయట మాట్లాడుకోండి. హౌస్‌లో ప్రజలకు సంబంధించి మాట్లాడండి.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు : సార్, మంత్రి గారి బాధ్యతల గురించి మాట్లాడుతూ వుంటే, అసెంబ్లీలోకే నీళ్లు వస్తున్నట్లు వుంది సార్. నేను మంత్రి గారిని రిక్వెస్టు చేసేది. రాష్ట్రంలో పవర్ పరిస్థితి ఘోరంగా వుంది. మీరు దానిని ఎక్కడ నుంచి, ఎలా తెస్తారా అన్నది ఒకసారి ఆలోచించండి. 1993-94 వ సంవత్సరంలో వున్న పవర్ స్థాయి మళ్లీ యిప్పుడు వచ్చింది. ఘోరమైన పరిస్థితికి వచ్చింది. అప్పుడు బాబు గారు 9 గంటలు కరెంటు యిచ్చి రైతులను ఆదుకున్నారు. ఇప్పుడు మీరు 9 గంటలు కరెంటు యిస్తామన్నారు, యివ్వలేదు. దాని గురించి నేను డిస్కషన్ చేయదలచుకోలేదు. కనీసం 7 గంటలు అయినా యివ్వవలసిందిగా మంత్రి గారిని రిక్వెస్టు చేస్తున్నాను. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతే, వాటిని బాగు చేయడానికి , లేక వేరే దానిని తెచ్చుకోవడానికి 10 లేక 15 రోజులు పడుతున్నది. మళ్లీ ఒక్కొక్క ట్రాన్స్‌ఫార్మర్‌ను తెచ్చుకోవడానికి కనీసం రూ. 10 లేక రూ. 20 వేలు ఖర్చు పెట్టవలసి వస్తున్నది. అప్పుడే ట్రాన్స్‌ఫార్మర్ దొరుకుతున్నది.

సార్, నేను మంత్రి గారిని కోరేది, మన నియోజక వర్గానికి, మీ నియోజక వర్గానికే మనం పోదాం, చూద్దాం . అక్కడ కరెంటు పరిస్థితి ఘోరంగా వుంది. పొలాలు ఎండిపోతున్నాయి. పవర్ గురించే మాట్లాడుతున్నాను సార్. లెక్కలేమీ చెప్పడం లేదు. గ్రామాలలో జరిగేవాటిని గురించి నేను చెబుతున్నాను సార్. 135 జీవో ద్వారా 20 పర్సెంటు కరెంటు అమ్ముకునేందుకు అవకాశం యిచ్చారు. అందుకే పవర్ దొరకడం లేదనే ప్రచారం కూడా వుంది సార్.

నేను మంత్రి గారిని కోరేది ప్రతి సబ్ స్టేషన్‌లో మీరు ఏమైనా బోర్ ఏర్పాటు చేసి, ఈ నెలా, రెండు నెలలు పంటలను కాపాడే ప్రయత్నం చేయమని. లైన్ మెన్ లేరు. ఘోరమైన పరిస్థితులున్నాయి. మీరు ప్రతి జిల్లాకూ ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్‌ని పంపించ గలుగుతారు? పశువులకు నీళ్లు లేవు. నేను మంత్రి గారిని అడిగేది,

రిక్వెస్టు చేసేది మీరు మీ ఫోన్ నెంబర్ యివ్వండి సార్. రాష్ట్రం అంతా కూడా ఫలానా ఫోన్ నెంబరుకు ఫోన్ చేసినట్లైతే , కరెంట్ డ్రిప్ అయినా, ఏమైనా యిమీడియట్‌గా రెక్టిఫై చేస్తామని ఒక ఫోన్ నెంబర్‌ను యివ్వండి సార్. గతంలో కూడా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి గా వున్నప్పుడు జిల్లాకు రెండు మూడు యిలాంటి ఫోన్ నెంబర్స్ యిచ్చారు. మీరు కూడా అలా ఫోన్ నెంబర్ యివ్వండి, అప్పుడు రైతులకు యిబ్బంది వస్తే వారు ఫోన్ చేసి అడిగేందుకు అవకాశం వుంటుంది. తమరు ఒక రోజుకు 7 గంటలు కరెంటు యిద్దామనుకున్నారు. ఒక రోజు 2 గంటలు కరెంటు యిస్తే, మళ్లా యింకో రోజు మిగిలిపోయిన కరెంటును యిచ్చే విధంగా కలిపే ప్రయత్నం ఏమైనా చేస్తున్నారా? దయచేసి దాని గురించి తెలియజేయవలసిందిగా తమద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, through you, I would like to ask the Minster a few clarifications.

Firstly, what is the total power generating capacity of the State of Andhra Pradesh? Please provide segment wise details, including Hydel, Thermal, Gas based power. Secondly, from the year 2004 onwards, how much power has been generated in the State along with monthly wise details? Thirdly, the budget allocated to Energy Department from 2004 onwards to till date. Fourthly, the amount that has been released and spent on Energy Department from the year 2004 onwards to till date. Sir, lastly I would also like to know the amount being spent on seven hours free power given to the farmers and the proposed nine hours nine hours of free power to be given to the farmers, in the form of a comparative statement.

మ.2.00

Lastly I would ask the Hon'ble Minister – what was the power purchase? What was the power purchase per day per unit made and amount spent in the year 2008-09? What is the power purchase per unit per day today and the amount spent. I would like to have a specific answer for this question.

MR. SPEAKER: As many as thirty Members have asked him questions. He will try to give answers to the maximum extent possible. If anything is left out, he will send a written answer.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: నేను మొన్న సండే రోజు స్వయంగా కొన్ని గ్రామాలకు వెళ్లి చూశాను. నాగార్జునసాగర్ ఎడమకాల్వపైన లిఫ్ట్‌లక్రింద ఉన్న పొలాలు మొత్తం ఎండిపోతున్నాయి. ఇతర పంపులక్రింద ఉన్న పొలాలు కూడా ఎండిపోతున్నాయి. 16 గంటలు కరెంట్ సప్లై ఇస్తామన్నారు, కాని 10 గంటలు మాత్రమే సప్లై వస్తోంది. 7 గంటలు సప్లై ఇస్తామన్నచోట 4, 5 గంటలు మాత్రమే వస్తోంది. నేను వెంటనే ఎస్.ఇ.గారు, కలెక్టర్‌గారితో మాట్లాడాను. తమ స్థాయిలో పరిష్కారం లేదని వారు చెప్పారు. విద్యార్థులు పరీక్షలకు చదువుకునే కాలం ఇది. కరెంట్‌లేక విద్యార్థులు రాత్రిపూట చదవలేకపోతున్నారు. ఎ.ఇ.గారిని అడిగితే డి.ఇ.గారిని అడగమంటున్నారు. డి.ఇ.గారిని అడిగితే ఎస్.ఇ.గారిని అడగమంటున్నారు. ఎస్.ఇ.గారిని అడిగితే సి.ఎమ్.డి.గారిని అడగమంటున్నారు. సి.ఎమ్.డి.గారిని అడిగితే సి.ఎమ్.గారిని అడగమంటున్నారు. సి.ఎమ్.గారిని అడిగితే పి.ఎమ్.గారిని అడగమంటున్నారు. క్రిందినుండి ఢిల్లీదాకా ఒకరిమీద ఒకరు వారిని, వీరిని అడగండని చెప్పటం తప్ప కరెంట్ సమస్య మాత్రం పరిష్కారం కావటంలేదు. కరెంట్ కోత విపరీతంగా ఉన్నది. లో ఓల్టేజ్ సమస్య తీవ్రంగా ఉన్నది. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతే వెంటనే ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వటంలేదు. రోలింగ్ స్టాక్ కూడా లేని పరిస్థితిని చూస్తున్నాము. ఏప్రెల్ 10వ తేదీవరకు మీరేమి చేస్తారో చేసి అప్పటివరకు కరెంట్ సప్లై ఉండేట్లు చూడండి. సుమారు 30 లక్షల కరెంట్ పంపుసెట్లమీద ఆధారపడి ఈనాడు వ్యవసాయం నడుస్తోంది. ఒక్కొక్క పంపుసెట్‌పై ఒక్కొక్క కుటుంబానికి 5 మంది చొప్పున వేసుకున్నప్పటికీ సుమారు కోటి యాభైవేల మంది దీనిపై ఆధారపడి జీవిస్తున్నారు. మీ పవర్ అంతా ఉపయోగించండి. ప్రక్క రాష్ట్రాలనుండి పవర్ తెప్పించి పవర్ షార్టేజ్ లేకుండా మీరు రైతులను కాపాడాలని కోరుకుంటున్నాను.

శ్రీ కురసాల కన్నబాబు: ప్రతి సంవత్సరం ఈ సీజన్ వచ్చేప్పటికి కరెంట్ కష్టాలు రావటం మనం డిస్కస్ చేయటం అనేది ఆనవాయితీ అయిపోయింది. అసలు పవర్ యుటిలైజేషన్‌కు సంబంధించి ఫోర్‌కాస్ట్ చేయటంలో విఫలమయ్యారా లేక ప్లానింగ్‌లో విఫలమయ్యారా అనేది మౌలికమైన ప్రశ్న. కొంత కరెంట్ కొనాలనే ప్రయత్నం చేశారు. అది కూడా టెండర్లు ఇప్పుడు పిలిచారు. ఇంతకుముందే పిలిచి ఉన్నట్లయితే కొంత తక్కువ ధరకు దొరికి ఉండేది. ఇప్పుడు పిలిచి ఎప్పుడు ఖరారుచేస్తారనేది ఒక ప్రశ్న. అంతకంటే ముఖ్యమైనదేమంటే కరెంట్‌కు సంబంధించి ఏ స్టేట్‌కు ప్రాబ్లమ్ వచ్చినప్పటికీ సెంట్రల్ జనరేషన్ స్టేషన్స్‌నుండి కొంత ఎలొకేట్ చేయటం అనే ఆనవాయితీ ఉంది. ఈ సంవత్సరం సి.జి.ఎస్.లనుండి ఎలొకేషన్ తీసుకునే ప్రయత్నం ప్రభుత్వం చేసిందా? అధికార పార్టీనుండి 33 మంది ఎమ్.పి.లు కేంద్రానికి వెళ్లిన సందర్భంగా వారేమైనా ప్రయత్నం చేశారా అని నేను ప్రశ్నిస్తున్నాను. మనం కొనటంగురించి ఆలోచిస్తున్నాము. సెంటర్‌నుండి కేటాయించుకునే అవకాశం ఉంది కాబట్టి కేంద్రంనుండి కేటాయింపులు తీసుకునే ప్రయత్నం చేస్తే బాగుంటుంది. లాస్ట్ ఇయర్ విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి డిస్కమ్‌లకు, ట్రాన్స్‌కోకు రాష్ట్ర ప్రభుత్వం బకాయీ ఉన్నదా? సుమారు రూ.8,000 కోట్లు రాష్ట్రప్రభుత్వంనుండి చెల్లించాలనేది నాకున్న సమాచారం. చెల్లించకపోతే ఎందుకు చెల్లించలేదు? వడ్డీలతో కలిపి భారం పెరిగిపోతే వచ్చే సంవత్సరానికి ఈ విద్యుత్ సంస్థల పరిస్థితి ఏమిటి? మౌలికమైన ఈ రెండు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరుకుంటున్నాను.

డా. ఎమ్. విజయప్రసాద్(విశాఖపట్నంవెస్ట్): అధ్యక్షా, ప్రత్యేకించి విద్యుత్‌మీద ఏదైతే డిస్కషన్ జరుగుతుందో దీనిగురించి సభ్యులందరికీ తెలిసిన విషయమే. ఒకప్పటికి, ఇప్పటికి విద్యుత్ అవసరాలలో ఎంత పెరుగుదల వచ్చింది; గృహ అవసరాలలోగాని, పారిశ్రామిక అవసరాలలోగాని ఎంత పెరుగుదల వచ్చిందనేది ప్రతి సభ్యునికి తెలుసు. పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వంకూడా తగు చర్యలు తీసుకుని వీలైనంతవరకు రైతులకు, గృహ అవసరాలకు ఇంపార్టెన్స్ ఇస్తూ పరిశ్రమలకు తగ్గిస్తూ ఇవ్వటం అనేది జరుగుతోంది. మొన్న ముఖ్యమంత్రి రోశయ్యగారు కేబినెట్ మీటింగ్‌లో ఎనౌన్స్ చేశారు. సాయంత్రం 6 గంటలనుండి తెల్లవారు 6 గంటలవరకు విద్యుత్ కోత లేకుండా సరఫరా చేస్తామని చెప్పారు. గృహ అవసరాలకు ఇది చాలా అవసరం. ఇది విద్యార్థులకు పరీక్షల టైమ్. వారికి విద్యుత్ ఎంతైనా అవసరం ఉంది కాబట్టి దీనిని గ్రహించి సంబంధిత అధికారులకు వారు డైరెక్షన్స్ ఇచ్చి ఈ టైమ్‌ను తప్పనిసరిగా మెయింటైన్ చేసే విధంగా చూడాలి. ఇక్కడ మాట్లాడటమేకాకుండా అధికారులకు చాలా స్ట్రిక్ట్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి తగు రీతిలో ఇది అమలుజరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా. ఎస్. శైలజానాథ్: అధ్యక్షా, రెండు ప్రతిపాదనలు మీద్వారా మంత్రిగారికి అందిస్తున్నాను. ఒకటి, ఇది చదువుకునే కాలం. కరెంట్ కొరత ఉన్న మాట వాస్తవం. పల్లెటూర్లలో ఉన్న సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో కరెంట్ లేకపోతే చదువుకోవటం చాలా కష్టం. పిల్లలకు తల్లిదండ్రులు

దగ్గరగా ఉండరు. క్యాండిల్స్ కొనే ఆర్థిక స్తోమత వారికి ఉండదు. ఎస్.సి., ఎస్.టి., బి.సి. హాస్టళ్లకు కరెంట్ చదువుకునే రోజుల్లో ఖచ్చితంగా అందించాలని కోరుకుంటున్నాను. మా జిల్లా ఏమాత్రం వసతులు లేని జిల్లా, మాది ఇరిగేషన్ లేని జిల్లా. మేము చాలా రోజులనుండి అడుగుతున్నాము. ముఖ్యమంత్రిగారి సమక్షంలో కూడా నిన్న అడిగాము. దాదాపు 1700 ట్రాన్స్‌ఫార్మర్స్ కావాలని మా సభ్యుడు చెప్పారు. దయచేసి వీలైనంత త్వరగా అనంతపురం జిల్లాకు ట్రాన్స్‌ఫార్మర్స్, అదర్ మెటీరియల్స్ అందచేయమని కోరుతున్నాము.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: కరెంట్ సరఫరాకోసం అడగటానికి మాకు ఇంత టైమ్ పట్టింది, thank you very much. రైతులు ముఖ్యంగా ప్రభుత్వం ఇచ్చిన మాట నమ్మి పంటలు వేసుకున్నారు. రైతులు వేసుకున్న పంటలను కాపాడవలసిన బాధ్యత ఈనాడు ప్రభుత్వంపైన ఉన్నది. ఇంతకుముందు చాలామంది చెప్పారు. ఎవరిని అడిగినా ప్రభుత్వం పట్టించుకోనట్లుగా, ఎవరూ బాధ్యత వహించనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎవరిని అడిగినా మాకు తెలియదండీ, పైనుండి రావాలనే మాట చెబుతున్నారు. ఇది చాలా బాధాకరమైన విషయం, సిగ్గుతో తల వంచుకోవలసిన విషయం. ఈరోజు పైవాడని అంటుంటే ఎక్కడనుండి కరెంటు వస్తుంది, ఏమి సంగతి? బాధ్యతతో సమాధానం చెప్పవలసిన అవసరం ఉన్నది. ఈనాడు ముఖ్యమంత్రిగారు ఉండి ఉండాల్సింది. పెద్దలు ముఖ్యమంత్రిగారి ఆరోగ్యం బాగా లేదని చెప్పారు. వారి ఆరోగ్యం తొందరగా కుదుటపడాలి. కరెంట్ సప్లై కోసం వారు కృషిచేయవలసిన అవసరం ఉన్నది. భగవంతుని కూడా నేను అదే కోరుకుంటున్నాను. లో ఓల్టేజ్ సమస్యవల్ల మోటార్లు కాలిపోతున్నాయి. అటు పంట రావటంలేదు, ఉన్నటువంటి కరెంట్ మోటార్లు కాలిపోతున్నాయి. దీనివల్ల రైతుకు ఎంత నష్టమో దయచేసి ఒక్కసారి ఆలోచన చేయాలి. పొన్నాల లక్ష్మయ్యగారు కరెంట్ సప్లై అడిగినా నవ్వుతాడు. వస్తుందన్నా నవ్వుతాడు, రాలేదన్నా నవ్వుతాడు. ఆయనకు అదొక్కటే మిగిలింది. నవ్వటం ఒక్కటే ఆయన బాగా అలవాటు చేసుకున్నాడు. దానివల్ల కొంత లాభం ఉన్నట్లుంది.

MR. SPEAKER: No personal comments.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: మా దగ్గర మంత్రి. రోజు పొద్దున లేస్తే మా ఆలేరుమీదనుండి పోతూ ఉంటారు, మా తుంగతుర్తినుండి వస్తూ ఉంటారు. నల్గొండ జిల్లాలో రైతులు మొత్తం బోర్లమీద ఆధారపడిన రైతులు. వాస్తవానికి తెలంగాణా, రాయలసీమ జిల్లాలలో రైతులు కరెంట్ బోర్లమీద ఆధారపడిన రైతులు. ఈరోజు ఏ వ్యక్తిని చూసినా కరెంట్ కోసం ఫోన్లు చేయటం తప్ప వేరే పని లేదు. దయచేసి మీరు ట్రాన్స్‌ఫార్మర్ల రోలింగ్ స్టాక్ పెట్టండి. మోటార్లు కాలిపోతున్నాయి. మీరు ఉచిత కరెంట్ అని చెబుతున్నారు, సంతోషమ్. కాని ఉన్న కరెంటే రాలేకపోతోంది. దీనివల్ల ఒనగూరే ప్రయోజనం ఏమిటో ఒక్కసారి ఆలోచించుకోండి. ఈ ప్రభుత్వం

మాటలతో అధికారంలోకి వచ్చినట్లు కదా? వచ్చిన తరువాత నిలుపుకోవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంమీద ఉన్నది. ఏమైనా అంటే ఎదురుదాడి చేస్తున్నారు. మేము ప్రతిపక్షంలో ఉన్నాము. మీరు అధికార పార్టీగా ఉన్నారు. మీరు కరెంట్ ఇచ్చి రైతులను కాపాడమని రిక్వెస్ట్ చేస్తున్నాము.
మ.2.10

ఒక్క నిమిషం అధ్యక్షా, ఇది పరీక్షల సమయం. విద్యార్థులు రాత్రింబగళ్లు చదువుకోవడానికి అవసరమైన కరెంటు ఇవ్వాల్సిన అవసరమున్నది. అలా ఇవ్వని పక్షంలో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది. కాబట్టి విద్యార్థులు పరీక్షలలో ఫెయిలయితే కరెంటు సరిగా ఇవ్వని ప్రభుత్వమే ఆ బాధ్యత వహించాల్సి ఉంటుంది. అందువల్ల మీరు ఎట్లా తెస్తారో ఏమో మాకు తెలియదు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు బైటి నుండి కరెంటు కొనుక్కొచ్చి సప్లై చేయటం జరిగింది. మీరు తొమ్మిది గంటల విద్యుత్ ఇస్తామని ప్రామిస్ చేశారు. తొమ్మిది గంటలు ఇవ్వలేకపోతున్నారు. అది మీ బలహీనత అనుకోండి. కనీసం ఇచ్చే ఏడు గంటలైనా సక్రమంగా ఇవ్వలేకపోతున్నారు. మూడు గంటల కరెంటు కూడా రావడం లేదు. గతంలో ఆరు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇప్పుడు కూడా అలా జరగాలని ప్రభుత్వం భావిస్తున్నదా? కాబట్టి, మీరు ఈ కరెంటు సమస్య పరిష్కారం కోసం బయటి నుంచి విద్యుత్ కొనైనా సరే పంటలను కాపాడాలని ఈ సందర్భంగా నేను డిమాండ్ చేస్తున్నాను.

డా. జె. గీత : అధ్యక్షా, చాలా సుదీర్ఘంగా ఇంతమంది సభ్యులు చర్చ చేస్తున్నారు. ఎందుకంటే, ఇది చాలా ఇంపార్టెంటు సబ్జెక్టు కాబట్టి అందరికి ఇంట్రెస్టు వుంటుంది. సార్, పవర్ సప్లై రెవ్యూ గురించి నేనూ, మంత్రి సునీతా లక్ష్మారెడ్డి గారు ఇప్పుడే మెదక్‌కు వెళ్లాల్సివుంది. ఇప్పటికే చాలాసేపైంది. మీరు ఇంకా ఎక్కువ సేపు దీనిపై చర్చ కొనసాగిస్తే సమాధానమివ్వడానికి కూడా మంత్రి గారికి చాలా ఆలస్యమౌతుంది. కాబట్టి, చర్చ ముగిస్తే మంచిది.

మిస్టర్ స్పీకర్ : అయిపోయింది, ఇంక ఒకరిద్దరు సభ్యులు మాత్రమే మాట్లాడతారు.

శ్రీ సముద్రాల వేణుగోపాలాచారి : స్పీకర్ సార్, మన రాష్ట్రానికి వరదలు, కరువు వచ్చాయి. కరెంటు సప్లైకి సంబంధించి ఎండాకాలం రాకముందే రెండు నెలల ముందు నుంచి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఇంగిత జ్ఞానం ఈ ప్రభుత్వానికి లోపించింది. కాబట్టి, కరెంటు సప్లైకి సంబంధించి స్పెషల్ ఆఫీసర్లను పెట్టి, తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. పట్టణాలలోనూ, గ్రామాల్లోనూ విద్యుత్ కోతలకు సంబంధించిన బులెటిన్లు ఎప్పటికప్పుడు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. మన రాష్ట్రంలో 47,139 వాటర్ సప్లై స్కీమ్స్ వున్నాయి. అందులో 40,082 సామాజిక రక్షిత నీటి పథకాలు. వాటికి అవసరమైన మేర కరెంటు సప్లై చేసే పరిస్థితి లేదు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఫోన్ చేస్తే పలకటం లేదు, వాళ్లు గ్రామాల్లో తిరగడం లేదు. డిమాండ్-సప్లై మధ్య చాలా గ్యాప్ వచ్చింది. మన రాష్ట్రానికి సంబంధించి 33 మంది ఎంపీలు వున్నారు కాబట్టి, వాళ్లంతా కలిసి సెంట్రల్ పవర్ గ్రిడ్ నుంచి పవర్ తీసుకురావాల్సిన అవసరముంది. తెలుగుదేశం ప్రభుత్వం వున్నప్పుడు వెయ్యి మెగావాట్ల సింహాద్రి పవర్ ప్రాజెక్టును తీసుకురావడం జరిగింది. ఇప్పుడు, హైడ్రో ఉత్పత్తి తగ్గింది. మన రాష్ట్రానికి సంబంధించిన చెంగలపల్లి ప్రాజెక్టు పెండింగులో వుంది. దానికి సంబంధించిన అనుమతి కోసం చొరవ తీసుకోవాలి. ఈ రోజు ఆదిలాబాద్ జిల్లా టెయిల్ ఎండ్ జిల్లా. అక్కడ ట్రాన్స్‌ఫార్మర్లు పాడైపోతే

గనుక బాగుచేసే దిక్కులేకుండా పోయింది. కనుక రోలింగ్ స్టాక్ ఇవ్వాలి. అదేవిధంగా సెంట్రల్ పవర్ గ్రిడ్ నుంచి పవర్ తీసుకొచ్చి పంటలను కాపాడాలని కోరుతున్నాను. ఎక్కడైతే పంటలు నష్టపోతాయో, అక్కడ సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలి. నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి (బాన్సువాడ)ః అధ్యక్షా, ప్రధానంగా విద్యుత్ సరఫరాకు సంబంధించి మూడు అవసరాలు వున్నాయి. ఒకటి, వ్యవసాయదారుల పంట కాపాడటం. రెండవది, పరీక్షల సమయం కాబట్టి విద్యార్థులకు కోత లేకుండా విద్యుత్ సరఫరా చేయడం. మూడవది, త్రాగునీటి సమస్య తీర్చడం. ఏప్రిల్ చివరినాటికి నాణ్యతతో కూడిన కరెంటు ఇవ్వలేని పరిస్థితిని మనం చూస్తున్నాము. మన రాష్ట్రంలో 30 లక్షల పంపుసెట్లు వున్నాయి. ప్రాజెక్టుల క్రింద ఎంత వ్యవసాయం చేస్తామో, దానికి సరిసమానంగా పంపుసెట్ల క్రింద వ్యవసాయం చేయడం జరుగుతున్నది. అందులో 15 లక్షల పంపుసెట్లు తెలంగాణాలోనే వున్నాయి. తెలంగాణాలో ప్రధానంగా నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో నీరు లేదు. దానివల్ల నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలలోని రైతుల బ్రతుకంతా మోటారు బావులపైన ఆధారపడి వున్నది. ఒక్కొక్క పంపుసెట్ క్రింద దాదాపు 3 ఎకరాలు సాగవుతుంది అనుకుంటే, 30 లక్షల పంపుసెట్ల క్రింద 90 లక్షల ఎకరాలు సాగవుతుంది. మన రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 2 కోట్ల 40 లక్షల టన్నులు వుండగా, ఇప్పుడది 2 కోట్ల టన్నులకే పడిపోయిందని ప్రకటించారు. ఈ పంపుసెట్ల క్రింద పండించే 90 లక్షల ఎకరాలలో దాదాపు 50 లక్షల ఎకరాలలో వరి సాగవుతుంది. మిగతా పంటలు ఆరుతడి పంటలు. దానిలో మొక్కజొన్న, వేరుశెనగ, సన్‌ఫ్లవర్ మొదలైనవి పండుతాయి. ఇప్పటి 40 లక్షల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడులు తగ్గుతాయని అంచనావేసిన పరిస్థితులలో, కరెంటు సరఫరా సరిగాలేకపోతే మోటారు బావుల క్రింద సాగయ్యే పంటల దిగుబడి కూడా మరింతగా తగ్గిపోయే ప్రమాదముంది. మన రాష్ట్రంలో 60 వేల పంపుసెట్లకు విద్యుత్ సరఫరా మరియు మెటీరియల్ సప్లై నిమిత్తం దరఖాస్తులు పెండింగులో వున్నాయి. నా నియోజకవర్గంలోనే దాదాపు 5 వేల మంది డి.డి.లు కట్టినా వాటికి ఎస్టిమేషన్ వేసే నాథుడే లేక శాంక్షన్ చేయకుండా పెండింగులో పెట్టారు. శాంక్షన్ అయిన తరువాత కూడా ట్రాన్స్‌కో దగ్గర నెలల తరబడి మెటీరియల్ సరఫరా కోసం వేచి వుండాల్సిన పరిస్థితి వుంది. అదేవిధంగా మీరు 9 గంటల విద్యుత్ సరఫరా చేస్తామన్న మాట ఎలా వున్నప్పటికీ, 7 గంటల కరెంటునైనా ఎలాంటి కొరత లేకుండా నాణ్యతతో కూడిన త్రీ ఫేజ్ కరెంటివ్వాలని కోరుతున్నాను. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ, ఈ కరెంటు కోత గురించి నేను ఒక ఉదాహరణ చెబుతాను. ఈ రోజు మా జిల్లాలోని కోటగిరి మండలం హెడ్‌క్వార్టర్సులో కరెంటు సాయంత్రం 6 గంటలకు పోయి రాత్రి 10 గంటలకు వచ్చింది. తరువాత, రాత్రి 12 గంటలకు పోయి మళ్లీ రాత్రి 2 గంటలకు వచ్చింది. మరలా తెల్లవారుజామున 4 గంటలకు పోయి, ఉదయం 6 గంటలకు వచ్చింది. కాబట్టి, మీరు సరఫరా చేసే విద్యుత్‌నైనా కోత లేకుండా చేయాలని కోరుతున్నాను. దీనిపై మంత్రి గారు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ విద్యుత్ పరిస్థితి చూస్తుంటే చాలా బాధ వేస్తుంది. 1994 కంటే ముందు ఇదే మాదిరిగా ఈ శాసనసభలో ప్రతిరోజు ఫిబ్రవరి, మార్చి నెలలలో అరగంటనో, గంటనో విద్యుత్ సరఫరాపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేయడం, విద్యుత్‌సౌధ దగ్గరికి వెళ్లడం నాకు బాగా జ్ఞాపకం వున్నాయి. అప్పుడు రాఘవరెడ్డి గారు వుండేవారు. ప్రతి సంవత్సరం నల్గొండ నుంచి రైతులను తీసుకొచ్చి ధర్నాలు చేయించేవారు. మళ్లీ అది ఇప్పుడు రిపీట్ అయిన పరిస్థితి చూస్తుంటే చాలా బాధ వేస్తుంది. మనం

ఒకసారి ఆలోచిస్తే 1995 తరువాత సంస్కరణలు తీసుకువచ్చి జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కమ్‌ల వ్యవస్థలను ఏర్పాటుచేయడం, ఎక్కడికక్కడ సెంట్రల్ ఆడిటింగ్ పెట్టడం జరిగింది. భారతదేశంలో మొట్టమొదటిసారిగా పవర్ సెక్టార్‌లో రిఫార్మ్స్ తీసుకువచ్చిన ఘనత ఆ రోజు తెలుగుదేశం పార్టీకే దక్కింది. ఇది వాస్తవం. నేను ఇక్కడ రాజకీయం చేయడం లేదు. ఈ రోజు మనం ఆలోచించాల్సింది ఏమంటే అభివృద్ధి జరగాలంటే పవర్ కావాలని అందరూ మాట్లాడారు. పవర్ అనేది నాగరిక ప్రపంచంలో అభివృద్ధికి సూచిక. ఎంత పర్ క్యాపిటా కన్జంప్షన్ ఆఫ్ పవర్ చేస్తామో దాని మీద అభివృద్ధి ఆధారపడి వుంటుంది. అయితే, మీరు ముందు చూపు చర్యగా చేయలేకపోయారు. ఆ రోజు స్టార్ట్ చేసిన గ్యాస్ బేస్డ్ ప్రాజెక్టు అన్నీ ఇప్పుడు కొంతవరకు ఉపయోగంలోకి వచ్చాయి.

మ.2.20

ఇటీవల గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులు కూడా వచ్చాయి కాబట్టి కొంతవరకు ఉపయోగకరంగా ఉంటోంది, అవి రాకపోతే ఇంకా ఎక్కువ ఇబ్బంది వచ్చేది. జనరల్‌గా చూస్తే, power consumption average గా పది శాతం పెరుగుతోంది. ఈరోజు చాలా రిపోర్టులున్నాయి. పెరుగుతున్న పవర్ డిమాండుకు అనుగుణంగా ముందుచూపుతో ఆలోచించుకోవడం, ఒకవైపు పవర్ జనరేషన్ పెంచుకోవడం, ఇంకొకప్రక్క డిస్ట్రిబ్యూషన్‌ను సమాంతరంగా పెంచుకోవలసిన అవసరం వుంది. అయితే వీటిపై ఇన్వెస్ట్‌మెంటు తగ్గిపోయింది. ముందు జాగ్రత్త లేకుండా పోయింది. మళ్లీ 15 సంవత్సరాల క్రిందటి పరిస్థితి అంటే 1994 కంటె ముందు పరిస్థితి ఈరోజు వచ్చింది. మీరు ఒకటి గుర్తు పెట్టుకోవాలి, పవర్ ప్రాజెక్టులంటే overnight అయ్యేవి కాదు. దీనికి సమయం పడుతుంది, ఒక ప్రాజెక్టు రావాలంటే మూడు, నాలుగు సంవత్సరాలు పడుతుంది. ఇప్పుడు ప్రారంభించిన ప్రాజెక్టులు మూడు నాలుగు సంవత్సరాల తర్వాత గానీ వచ్చే పరిస్థితి లేదు. నేను మంత్రిగారికి కొన్ని సూచనలు చేస్తున్నాను. గవర్నమెంటు సీరియస్‌గా తీసుకోవలసిందేమంటే – ఆల్ట్రా మెగా పవర్ ప్రాజెక్టులు వస్తున్నాయి, ఒక్కొక్కటి నాలుగువేల మెగావాట్ల కెపాసిటీ ఉంటుంది. దీంట్లో మనకు 600 మెగావాట్స్ మాత్రమే ఇచ్చి మిగతా 800 మెగావాట్లను సెంట్రల్ పూల్‌లోకి తీసుకుని వేరే రాష్ట్రాలకు ఇస్తామంటున్నారు.

(అంతరాయం)

మీకు అవసరం లేకుంటే కూర్చుంటాను, నాకున్న అనుభవంతో మంత్రిగారికి కొన్ని సూచనలు చేస్తున్నాను, మీకు ఇష్టం లేకుంటే కూర్చుంటాను. ఆ ప్రాజెక్టుల విషయంలో నేను గవర్నమెంటును కోరేదేమంటే మీరు డిమాండ్ చేయండి . మన ప్రాజెక్టులే కాదు, వేరే రాష్ట్రాలలో ఫస్ట్ ఫేజులో నాలుగు ఇచ్చారు, సెకండ్ ఫేజులో నాలుగు ఇస్తున్నారు, మళ్లీ మూడో ఫేజులో ఇస్తున్నారు. అందులో మాగ్జిమమ్ షేర్ మనకు వస్తే చాలా వరకు కాస్ట్ ఎఫెక్టివ్‌గా ఉంటాయి, రెండోదేమంటే షార్టేజ్ కూడా తగ్గే పరిస్థితి వస్తుంది. దాని మీద కూడా concentration చేయవలసిన అవసరం వుంది. సింహాద్రి ప్రాజెక్టు గురించి మీకు తెలుసు . నాలుగు రాష్ట్రాలకు కాకుండా ఆంధ్రప్రదేశ్ కు 1040 మెగావాట్ల డెడికేటెడ్ యూనిట్‌ను తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చాం . ఆరోజు వేణుగోపాలాచారి గారి కేంద్రంలో మంత్రిగా వున్నారు. కేంద్రంలో మంత్రిగా పనిచేసి ఈ హౌస్‌లో శాసనసభ్యునిగా వున్న ఏకైక వ్యక్తి ఆయన, వారికి ఐడియా వుంది. ఆయన మంత్రిగా వున్నపుడు రాష్ట్రానికి 1040 మెగావాట్ల యూనిట్‌ను తీసుకొచ్చాం . మనం ఆ ప్రాజెక్టుకు నీళ్లు ఇస్తున్నాం, ల్యాండ్ ఇచ్చాం, అన్నీ ఇచ్చాం . That is only expansion now. దానికి మీరు ఏమి చేశారంటే

– మూడు రాష్ట్రాలకు షేర్ ఇస్తున్నారు.  ఇది కరెక్ట్ కాదు.  మనకే పూర్తిగా డెడికేటెడ్‌గా తెచ్చుకున్నాం .  ఆ ఆర్గ్యుమెంటునే పెట్టి వచ్చే వెయ్యి మెగావాట్లు కూడా మనకే వస్తే  చాలా ఉపయోగపడుతుంది.  అది మీరు చేస్తారని ఆశిస్తున్నాను.

సెంట్రల్‌లో కొంత పవర్‌ను రిజర్వ్‌లో పెట్టుకుంటారు.  ఎమర్జన్సీ పీరియడ్‌లో ఇస్తుంటారు దాన్ని . ఆరోజు మేము రాష్ట్రంలో  అధికారంలోఉన్నపుడు,  మా ఎంపీలు ఎక్కువగా వున్నా  మేము గవర్నమెంటులో భాగస్వాములు కాలేదు, ఆనాడు  కేవలం ప్రజాప్రయోజనాలనే చూశాం.  దానికంటె ఎక్కువగా ఈనాడు మీ ఎంపీలున్నారు.  గుర్తు పెట్టుకోండి, ఆంధ్రప్రదేశ్ ఎంపీల వల్లనే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది. మీరు గట్టిగా ఫైట్ చేయండి.  మాగ్జిమమ్ పవర్ తీసుకరండి, రాష్ట్రానికి ఉపయోగపడుతుంది.  ఆవిధంగా చేయాలని కోరుతున్నాను.  గ్యాస్ ఆధారిత పవర్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే పవర్‌లో 20 శాతం బయట అమ్ముకోవడానికి పర్మిషన్ ఇచ్చారని తెలుస్తోంది.  దీని వల్ల రూ. 1500కోట్ల భారం ప్రభుత్వంపైన పడే పరిస్థితి వస్తుంది.  కాబట్టి దాన్ని క్యాన్సిల్ చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఏడు గంటలపాటు ఉచితంగా వ్యవసాయ విద్యుత్ సరఫరా అయ్యేటట్లు చూడవలసివుంది – అని అన్నారు.  చూడవలసింది కాదు, తప్పకుండా ఇవ్వవలసింది.  చూస్తాం, చేస్తాం అని కాకుండా నిర్దిష్టంగా ఇంతసేపు ఇస్తామని చెప్పండి.  మీరు ఎన్ని గంటలపాటు ఇస్తారని కొంతమంది సభ్యులు అడిగారు.  మీరేమో ఏడు గంటలపాటు సరఫరా అయ్యేటట్లు చూడవలసివుందని అంటున్నారు.  మక్తల్ నియోజకవర్గం నుంచి దయాకర్‌రెడ్డిగారు కొంత సమాచారం తెప్పించారు.  ఇది మేము ఇచ్చిన ఇన్ఫర్మేషన్ కాదు,  మీ అధికారులు ఇచ్చిన ఇన్ఫర్మేషనే.  మక్తల్‌లో ఏడు గంటలు విద్యుత్ సరఫరా చేయవలసి వుండగా,  మధ్యమధ్యలో దాదాపుగా రెండు గంటలపాటు పవర్ కట్ జరిగి,  లో ఓల్టేజీ వచ్చి చాలా వరకు పంటలు ఎండిపోతున్నాయి. రైతులందరూ తీవ్ర ఆందోళనలో వున్నారు.  వ్యవసాయ పంపుసెట్లు, మోటర్లు కాలిపోతున్నాయని  మీ ఎమ్మార్వోనే  లెటర్ ఇచ్చారు.  మాగనూరులో ఐదు గంటలు మాత్రమే వస్తోంది, తాగునీటికి ఇబ్బంది వుంది, విద్యార్థులు చదవలేకపోతున్నారని  అక్కడి ఎండిఓ లెటర్ ఇచ్చారు.  అదే మాదిరిగా ఉట్కూరులో  ఐదు గంటలే ఇస్తున్నారని వాళ్లు లెటర్ ఇచ్చారు.  గ్రామాలలో మూడు, నాలుగు గంటలే పవర్ సప్లై చేస్తున్నామని ఆత్మకూరు ఎమ్మార్వో, ఎండిఓ లే చెప్పారు.  డ్రింకింగ్ వాటర్‌కు మూడు, నాలుగు గంటలు – బోర్‌వెల్స్‌కు మూడు, నాలుగు గంటలు ఇస్తున్నామని చెప్పారు.  మహబూబ్‌నగర్ జిల్లా మొత్తం పరిస్థితి ఇలాగే వుంది .

(అంతరాయం)

అధ్యక్షా, నేను ఇక్కడ బాధ్యత లేకుండా మాట్లాడడం లేదు.  మొత్తం 1141 మండలాల ఇన్ఫర్మేషన్‌ను వెరిఫై చేశాం .  నిన్న, మొన్న వెరిఫై, ఈ చర్చకు పనికి వస్తుందని తీసుకొస్తే, చివరకు తేలిందేమంటే మీరు యావరేజ్‌గా కేవలం ఐదు గంటలే కరెంటు ఇస్తున్నారనే వాస్తవం వెల్లడైంది.  అది కూడా ఒకేసారి ఇవ్వడం లేదు.  రాత్రి సమయంలో ఎక్కువ ఇస్తున్నారు, పగటి పూట  తక్కువ ఇస్తున్నారు.  లో ఓల్టేజీ సమస్య వుంది. వ్యవసాయ పంపుసెట్లు కాలిపోతున్నాయి, ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి, చాలా భయంకరమైన వాతావరణం వుంది.  రోలింగ్ స్టాక్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.  గృహాలకు సంబంధించి మండలాలలోనైతే నాలుగు గంటలు, మున్సిపాలిటీస్ మరియు కార్పోరేషన్ పరిధిలోనైతే రెండు  గంటల వరకు లోడ్ రిలీఫ్ ఉందని అంటున్నారు, అది కూడా వాస్తవం కాదు.  యావరేజ్‌న ఏడు గంటలపాటు కరెంటు కోత

ఉంటోంది. గ్రామాలలోనైతే పది, పన్నెండు గంటలపాటు కరెంటు పోతున్న పరిస్థితి వుంది. ఇది కూడా గుర్తుపెట్టుకోవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ వున్నాయి . వీటికి సక్రమంగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మీరు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి కనీసం అక్కడైనా కొన్ని జనరేటర్స్‌ను పెట్టించండి. ఆవిధంగా చేస్తే ఆ పిల్లలు బాగా చదువుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ విషయంపై ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాత్రిళ్లు చాలా సమస్యలు వస్తున్నాయి. కొన్ని చోట్ల కరెంటు లేకపోవడం వల్ల రాత్రిళ్లు నిద్రపోయే పరిస్థితి లేదు. బయటకు వస్తే దోమల బెడద. ఫ్యాన్లు వేసుకునే పరిస్థితి లేదు. గ్రామీణ ప్రజల ఇళ్లల్లో వుండే టి.వి.లు, ఫ్రిజ్ లు లో ఓల్టేజీ మూలంగా కాలిపోతున్నాయి. నేను ఒక్కటే కోరుతున్నాను, మీరు గ్రామీణ ప్రాంతాలలో రోలింగ్ స్టాక్ పెట్టండి. మేము అడిగాం కాబట్టి మీరు చెప్పకూడదనే పద్ధతి గాకుండా, వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుని మీరు కూడా మానీటరింగ్ చేయండి. కొంతవరకైనా ప్రజలకు న్యాయం జరుగుతుంది. అవసరమైతే ఇంకా ట్రాన్స్‌ఫార్మర్స్ పెంచండి. రోలింగ్ స్టాక్ సిద్ధంగా పెట్టండి. 24 గంటల్లో రీప్లేస్ చేస్తారా, లేక 48 గంటల్లో రీప్లేస్ చేస్తారో ఆలోచించి చేయండి. పరిస్థితులు కొన్నిసార్లు మీ చేతుల్లో ఉండవు. చాలా పవర్ ప్రాజెక్టులు ఆగిపోయాయని, మళ్లీ వస్తున్నాయని, పదకొండు నుంచి మెరుగయ్యే పరిస్థితి వుందని మీరు ఇప్పుడే చెప్పారు. కిన్నెరసానిలో వాటర్ లేకపోవడంతో కెటిపియస్ లో 300 మెగావాట్ల యూనిట్ ఆగిపోయే పరిస్థితి వచ్చింది. మీరు ముందుగా ఆలోచించుకుని వుంటే, అక్కడ నీరు ఉండివుంటే ఆ వెయ్యి మెగావాట్లు కూడా మనకు వచ్చేది. మీరిప్పుడు టెండర్లు పిలిచారు, ఆ ప్రక్రియ ఎప్పుడు పూర్తవుతుందో తెలియదు. కిన్నెరసానిలో నీళ్లు వుండేలా చూసుకుని వుంటే, నీళ్లు లేకపోయినా అడ్వాన్స్‌గా ప్లాన్ చేసి నీళ్లు తెచ్చినా ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఇప్పటికే మూడు వందల మెగావాట్ల పవర్ షట్ డౌన్ చేసే పరిస్థితి వచ్చింది. వేసవిలో చాలా పవర్ ప్రాజెక్టులు అనుకోకుండా ఫెయిల్ అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ఎమర్జన్సీ పరిస్థితి వస్తుంది, అప్పుడు ఇంకా భయంకరమైన పరిస్థితి వస్తుంది. పవర్ ప్రాజెక్టులు, జనరేషన్‌ను మీరు పర్‌ఫెక్ట్‌గా మానీటర్ చేయండి. రోలింగ్ స్టాక్‌ను రెడీగా పెట్టండి. ఇక్కడ వున్న ఎమ్మెల్యేలందరూ కూడా ఆవేదనలో వున్నారు. మీరు అవునన్నా కాదన్నా అందరూ మాట్లాడతారు. కనీసం అసెంబ్లీలోనైనా ఈ అంశంపై మాట్లాడకపోతే ఎమ్మెల్యేలు ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితుల్లో లేరు. ఎందుకుంటే రైతులు వేసిన పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయి. మోటర్లు కాలిపోతున్నాయి, చాలా భయంకరమైన పరిస్థితులున్నాయి. మినిష్టర్‌గారిని ఒక్కటే కోరుతున్నాను, మీరు రోలింగ్ స్టాక్ ఇవ్వండి . ఈరోజు కూడా ఇక్కడ మానీటరింగ్ చేశాం . దీనికి సిగ్గు పడవలసిన అవసరం లేదు, భేషజాలకు పోనవసరం లేదు. ఒక ఆఫీసర్‌ను పెట్టండి, మావాళ్లు డే టు డే ఇన్ఫర్మేషన్ ఇస్తారు, మీ వాళ్లు కూడా ఇస్తారు. ఈ ఇన్ఫర్మేషన్‌ను తెప్పించుకుని, ఎక్కడ సమస్యలున్నా వాటిని పరిష్కారం చేయండి. దానివల్ల రైతులకు కొంతవరకైనా న్యాయం జరుగుతుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు న్యాయం జరుగుతుంది. ఆవిధంగా ఒక మానీటరింగ్ మెకానిజాన్ని ఒక్క డిపార్టుమెంటులోనే గాకుండా liaisoning కోసం ఒక వ్యక్తిని అసెంబ్లీలో పెట్టి ఎప్పటికప్పుడు కంప్లెయింట్స్‌ను అటెండ్ చేసి, సమస్యలను పరిష్కారం చేయాలని మినిష్టర్‌గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈరోజు విద్యుత్, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, కొత్త, కొనుగోలు,అవసరాలు... I am very much satisfied about the issues raised in this august House. ఎందుకంటే ప్రజల అవసరాలను తీర్చడానికి, ప్రభుత్వం చేస్తున్న పనికి అనుబంధంగా

ప్రజాప్రతినిధులుగా చక్కటి సలహాలు, సూచనలు, అవసరాలు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చే విధంగా, వివాదాలు లేకుండా 25 మంది గౌరవ సభ్యులు, including Leader of the Opposition మాట్లాడారో , వీటన్నింటికీ కూడా ఒక్కొక్క సభ్యుడు లేవనెత్తిన అంశాలన్నింటికీ సమాధానం చెప్పే అవకాశం ఉంటే బాగుంటుందని కోరుకునే వాణ్ణి.

మ.2.30

శ్రీ ఎంరబెల్లి దయాకర్‌రావుః చెప్పండి.

SRI PONNALA LAKSHMAIAH: I am prepared to satisfy as to the issues raised in this august House. There is nothing to hide. Please do not disturb me because we are all interested in the welfare of the people. ప్రభుత్వం మొట్టమొదట త్రాగునీటి అవసరాలకు, సాగునీటి అవసరాలకు, ప్రస్తుతం పిల్లల పరీక్షల సమయంలో వారికి అంతరాయం కలుగకుండా ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. ఈ వారం రోజులు వచ్చిన ఇబ్బందులను మరల చెప్పవలసిన అవసరం లేదు. డిమాండుకు సంబంధించి గత సంవత్సరంలో, ఈ సంవత్సరంలో ఎంత తేడా ఉంది? దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుంది? అది ఎలా ఉపయోగపడుతుందో సమీక్షించుకోవాలి. ఈ దేశంలోనే అత్యంత డిమాండ్ ఉన్న రెండవ రాష్ట్రం మనది. 255కు పైగా మిలియన్ యూనిట్సు విద్యుత్ డిమాండ్ ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. డిమాండ్ పెరిగిన మాట వాస్తవము. గత 5 సంవత్సరాలలో డిమాండ్ ఎలా ఉంది? ఇప్పుడెలా ఉంది? 2004లో 155 మిలియన్ యూనిట్సు విద్యుత్ డిమాండ్ ఉంటే ఈ రోజు 255 మిలియన్ యూనిట్సు పెరిగింది. అంటే దాదాపు 60 శాతం పెరిగింది. దానికనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది కాబట్టి ఐదున్నర సంవత్సరాల క్రితం 1.70 కోట్ల మంది వినియోగదారులుంటే ఈ రోజు మరో 50 లక్షల మంది వినియోగదారులు పెరిగారు. అప్పుడు 23 లక్షల పంపుసెట్సు ఉంటే ఇప్పుడు 27 లక్షల పంపుసెట్సుకు ఉచితంగా విద్యుత్ ఇచ్చే సమయంలో .............

(INTERRUPTIONS FROM MEMBERS, TELUGU DESAM PARTY)

Let me clarify. I will answer to all your questions.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. మీరు ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్ మినిస్టర్‌గారు కాదు. ఈ శాఖను సి.ఎమ్.గారు చూస్తున్నారు. మీరేమో ఎంతో చేశామని సమర్థించుకుంటున్నారు. 9 సంవత్సరాలు నేను ఏమి చేశానో నాకు తెలుసు, రాష్ట్రానికి తెలుసు. అది వదలివేయండి. నేను సమస్యల పరిష్కారానికి కొన్ని సూచనలు చేశాను. వాటి గురించి చెప్పండి. కాని మీరేమి చేశారనేదాని మీద అయితే విడిగా డిబేట్ చేద్దాము.

మిస్టర్ స్పీకర్ః అవన్నీ డిమాండ్సులో మాట్లాడుదాము.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అవన్నీ కాకుండా కరెంట్ ఎలా ఇస్తారో చెప్పండి. అనవసరంగా మిమ్మల్ని పొగుడుకోవడానికి ప్రయత్నం చేయవద్దండీ.

MR.SPEAKER: The Minister has not deviated anywhere.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః రాష్ట్రంలోనే కాక దేశంలోనే విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న మాట వాస్తవము. అన్ని రాష్ట్రాలలో విద్యుత్ వినియోగం పెరుగుతుంది. పెరిగిన వినియోగానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. తాత్కాలికంగా 28వ తేదీ వచ్చిన ఇబ్బందులను తొలగించడానికి నా స్టేట్‌మెంట్‌లోనే చాలా స్పష్టంగా తెలిపాను. అయినా, దీని మీద క్లారిఫికేషన్ అడగవలసిన అవసరం లేదని భావిస్తున్నాను. స్పెసిఫిక్ క్వశ్చన్స్‌కు I am prepared to answer. Even though I am the Minister In charge, I am ready to answer all the points and take your suggestions. I also say as to what the Government will do. It is not that I am ignoring your suggestions. డిమాండుకు అనుగుణంగా ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తు చేయకపోతే మా బాధ్యత నుండి తప్పుకున్న వాళ్లమవుతాము. ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళతాయి. మన రాష్ట్రంలో 6 శాతం కొరత ఉంది. దానిని సవరించవలసిన అవసరం ఉంది. దేశంలో సగటున పది శాతం కొరత ఉంది. ఉత్తర్‌ప్రదేశ్‌లో 22 శాతం, పారిశ్రామికీకరణ చెందిన, అత్యంత వినియోగం ఉన్న మహారాష్ట్రలో 18.2 శాతం విద్యుత్ కొరత ఉంది. ప్రతి వేసవి కాలంలో దీని గురించి మాట్లాడుతున్నాము. వారన్నట్టుగా దాని జోలికి పోను. గతంతో పోలిస్తే తగ్గించే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేసింది. ఈ ఒక్క సంవత్సరమే 1210 మెగావాట్సు విద్యుత్‌ను ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. గత ఐదు సంవత్సరాలలో 3700 మెగావాట్సు విద్యుత్ ఉత్పత్తి తీసుకురావడానికి మేము కృషి చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా .........

(అంతరాయం)

MR.SPEAKER: Minister Garu, do not look that side. Do not listen to them.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః 25 మంది సభ్యులు మాట్లాడారు. నేను ఒక్కడిని నిలబడ్డాను. నేను ఇన్‌ఛార్జ్ మంత్రిగా పని చేస్తున్నాను. అయినా ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ధైర్యంగా వివరిద్దామని ప్రయత్నం చేస్తుంటే మధ్యలో అడ్డుకుంటే ఎలా? మీకు వినడానికి ఇష్టం లేదు.............

(అంతరాయం)

అన్నీ చెబుతాను. ఎంత పర్సెంటేజ్ ఉంది, ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చాము, ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ ఎన్ని రోజులలో పూర్తి చేశామనే వివరాలన్నీ ఇస్తాము. నా దగ్గర దాపరికం లేదు. ఉన్న సమాచారం అంతా ఇస్తాను. ఇలా మాట్లాడితే ఎలా?

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావుః అసలు కరెంట్ ఇస్తారా, ఇవ్వరా చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః ఉత్పత్తి గణనీయంగా పెంచాము. విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతుంది. మన రాష్ట్రంలోనే తక్కువ కొరత ఉన్న విషయాన్ని అందరూ గుర్తించవలసిన అవసరం ఉంది. అయినా మంచినీటి సరఫరాలకు, సాగునీటి సరఫరాలకు, విద్యార్థుల పరీక్షల సమయంలో రాత్రిపూట కొరత లేకుండా

సరఫరా చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. పట్టణాలలో రెండు గంటలు, మండల కేంద్రాల్లో, జిల్లా కేంద్రాల్లో నాలుగు గంటలు, పరిశ్రమలకు ఒక రోజు హాలిడే ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని తాత్కాలికంగా మరమ్మత్తులు చేస్తున్నాము. ఐపిపిలను వెంటనే పూర్తి స్థాయిలో ఈ రోజునుండి ఉత్పాదనకు వచ్చే విధంగా చూస్తున్నాము. నిన్న మొన్నటి వరకు రెండు యూనిట్సు వచ్చిన విషయాన్ని నా స్టేట్‌మెంట్‌లో చాలా స్పెసిఫిక్‌గా చెప్పాను. ఇంకా 300 మెగావాట్సు కొంటున్నామని తెలియచేస్తున్నాను. అవసరమైన మేరకు రాష్ట్ర ప్రభుత్వం కొనడానికి చర్యలు తీసుకుంటుంది. 25 మంది గౌరవ సభ్యులు అనేక విషయాలు మాట్లాడారు. దేశంలో జిఎస్‌డిపి గ్రోత్ రేట్ ఎంత ఉంది, రాష్ట్ర గ్రోత్ రేట్ ఎంత ఉంది, విద్యుత్ డిమాండ్ ఎంత ఉందనే విషయాలు చెప్పలేనని కాదు. ఆ వాస్తవాలన్నీ గుర్తించాము. మన రాష్ట్రం ఈ ప్రతిపాదనల వల్ల దాదాపు 40వేల మిలియన్ యూనిట్సు వినియోగం నుండి ఐదు సంవత్సరాలలో 65 వేల మిలియన్ యూనిట్సు వినియోగానికి పెరిగిందని గుర్తుంచుకోవాలి. పరిశ్రమలతోబాటు కనీసవసరాలు తీర్చే ప్రయత్నాలు చేస్తున్నాము. ఒక్కొక్కరు చెప్పిన దానికి ఇయర్‌వైజ్ డిమాండ్ ఉంది. ఎనర్జీ రిక్వైర్డ్ 2003-04 లో 48వేల మిలియన్ యూనిట్స్, ఈ రోజు 64వేల మిలియన్ యూనిట్స్ పెరిగింది. అంటే దాదాపు 16వేల మిలియన్ యూనిట్సు మాత్రమే పెరిగింది. అంటే కేవలం 6 శాతం మాత్రమే విద్యుత్ కొరత ఉంది.అది కూడా తాత్కాలికంగా నిలుపుదల చేసిన ప్రాజెక్టు వల్ల మాత్రమే కాని శాశ్వత ప్రాతిపదికన కాదు. ఆరు శాతం లైవ్ లేదనే విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. అగ్రికల్చర్ ఫీడర్సు విషయంలో రావుల చంద్రశేఖర్ రెడ్డిగారు మహబూబ్‌నగర్ గురించి చాలా విషయాలు చెప్పారు. వారన్న దానిలో కొంత సత్యం ఉంది. పూర్తిగా అవాస్తవం కాదు. 593 ఫీడర్సులో రెండు స్పెల్స్‌లో ఇవ్వవలసిన కరెంటును అప్పుడప్పుడు పది రోజులలో ఇంటరప్షన్స్ రావడం వల్ల మిగతా సమయంలో పూర్తి స్థాయిలో ఇచ్చే విధంగా తీసుకున్నాము. మార్చి 1వ తేదిన 593 ఫీడర్సులో మహబూబ్‌నగర్‌లో మొదటి ఫేజ్‌లో 161, రెండవ ఫేజ్‌లో 432 ఇచ్చి మూడు, నాలుగవ స్పెల్సులో ఏమి లేకుండా చేశాము. మార్చి 2వ తేదిన ఫస్ట్ స్పెల్‌లో 59కి మాత్రమే ఇచ్చే అవకాశం వచ్చింది. రెండవ స్పెల్‌లో 394 ఇచ్చాము, మూడవ స్పెల్‌లో 98, నాలుగవ స్పెల్‌లో 48 చొప్పున ఏడు గంటలు కరెంట్ ఇచ్చామని చెబుతున్నాను.

మ 2.40

కేవలం నిన్న 6వ తేదీన మాత్రమే ........

( అంతరాయం )

వినకపోతే ఎట్లయ్యా? మీరు చెప్పిందంతా విన్నాను. 6వ తేదీన మాత్రమే 24 ఫీడర్‌లలో 7 గంటల కరెంటు ఇవ్వాలనేటటువంటి పరిస్థితులు వున్నాయి. ఇది నేను కేవలం ఇక్కడ కూర్చొని అంకెలు చెప్పడం కాదు. గౌరవ ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు 2000 సంవత్సరంలో, 2002 సంవత్సరంలో ఎంఆర్ఐ సిస్టంను సబ్ స్టేషన్‌ల మాదిరిగా ఫీడర్ల వారీగా ఏర్పాటు చేసిన సంగతి దృష్టిలో పెట్టుకొని ఆ సమాచారం పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్న నేపథ్యంలో చేసే పనికి అక్కడక్కడా అవాంతరాలు వస్తే తప్పనిసరిగా ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఉదాహరణకు స్టేట్‌వైడ్ ఫీడర్స్‌లో ఇవాళ దాదాపు ఎంత పర్సెంటేజ్ 7 గంటలు రావడంలేదనేది మీ ముందు చెబుతున్నాను. ఫస్ట్ మార్చి నాటికి కేవలం .02 పర్సెంట్ 7 గంటల కరెంటు రాలేదు. 2వ తేదీన 1.48 శాతం 7 గంటల

కరెంటు రాలేదు. 3వ తేదీన 5.6 పర్సెంట్ మాత్రమే రాలేదు. 4వ తేదీన 5.54కు వచ్చింది. అదే రెండు యూనిట్స్ ప్రొడక్షన్‌లోకి వచ్చిన నేపథ్యంలో 5వ తేదీన 1.08, 6వ తేదీన 1.058 శాతం నూటికి ఒక్క ఫీడర్‌లో కొంత కొరత వున్న మాట వాస్తవాన్ని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇక్కడ ఉద్యోగస్తులు లేరు, వీళ్ల నియామకాలు లేవు అనే విషయాన్ని గౌరవ సభ్యులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంవత్సరం జెన్‌కోలో దాదాపు కొత్త ఉద్యోగాలు 1987, అదే విధంగా కొత్త ఉద్యోగాలు 800 మంది, 2729 మందిని రిక్రూట్ చెయ్యడానికి, నియమించడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ట్రాన్స్‌కోలో 1680 మందిని, మొత్తం ట్రాన్స్‌కోకు, జెన్‌కోకు కలిపి 4,467 మందిని నియమించే అవకాశాలు ప్రభుత్వం చేస్తుంది. ఈ ప్రక్రియ అమలవుతున్న విషయంను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా సభ్యులు చాలా విషయాలు అడిగారు. ఇక్కడ ఈ జెనరేషన్, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ విషయంలో అన్నీ వివరాలు కావాలంటే సభకు తెలియజేస్తాను. డిస్ట్రిక్-వైజ్ సబ్ స్టేషన్ ఏవైతే వున్నాయో లో వోల్టేజీ లేకుండా కరెంటు సరఫరా, నాణ్యత, నాణ్యమైన కరెంటు సరఫరా చెయ్యడానికి పెద్దయెత్తున PNDV చేస్తున్న విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ సంవత్సరం 2004 నుండి ........

( అంతరాయం )

మీరు వాస్తవాలు వినడానికి వీలులేకుండా ఏదో మాయ చేసి, బురద చల్లి సరే ప్రతిపక్షంలో వున్నారు కాబట్టి ప్రజల పక్షాన నిలుస్తున్నట్లు మాట్లాడదామని అనుకుంటే నేనేం చేస్తాను? ప్రజలు ఏం నిర్ణయించారో కూడా మీకు తెలుసు. దాని గురించి నేను ఆ వివరాలలోకి పోవడం లేదు. ఈ సంవత్సరం ట్రాన్స్‌మిషన్ మీద 2,815 కోట్ల రూపాయలు, డిస్ట్రిబ్యూషన్ మీద 9,566 కోట్ల రూపాయలు మొత్తం ఈ 5 సంవత్సరాలలో 11,981 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే అంతకు ముందు దాదాపు పదేళ్లలో 6,180 కోట్ల రూపాయలు అధ్యక్షా సగటున సంవత్సరానికి గత కాలంలో 618 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ఈ ప్రభుత్వం సగటున దాదాపు 800 కోట్ల రూపాయలు పైచిలుకు టియన్‌డి మీద ఖర్చు పెడుతున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. సబ్ స్టేషన్‌లు గానీ, EAC గానీ ఇక్కడ కనుక తీసుకున్నట్లయితే దాదాపు 400 కెవిఏ లైన్‌లు, ఆరు 400 కెవిఏ సబ్ స్టేషన్‌లు, 220 కెవిఏ సబ్ స్టేషన్‌లు, ఇరవై అయిదు 132 కెవిఏ సబ్ స్టేషన్‌లు, అరవై తొమ్మిది 33 కెవిఏ సబ్ స్టేషన్‌లు, 1488 ఈ 5 సంవత్సరాల కాలంలో తీసుకున్నట్లయితే ఇది గణనీయంగా పెంచిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 10 సంవత్సరాల కాలంలో 881 సబ్ స్టేషన్‌లు కడితే 5 సంవత్సరాల కాలంలో 1488 సబ్ స్టేషన్‌లు, 1994 నుండి ఆనాడు 1266 మాత్రమే వున్నాయి. గత కాలంలో 881 అయితే ఈసారి 1488, అదే విధంగా డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌ఫార్మర్‌లు 1994 నాటి వరకు 1,19,000 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ వుంటే 2004 నాటికి రెండు లక్షలా మూడు వేలు ఆ పది సంవత్సరాలలో చేస్తే, ఈ 5 సంవత్సరాల కాలంలో 3 లక్షలా 88 వేల 397 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ అమర్చిన విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంకా చెయ్యవలసింది వుంది. పూర్తిగా చేశామని నేను చెప్పడం లేదు. కానీ మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో వుంది. అందుకే వచ్చే 4 సంవత్సరాలలో 12,787 కోట్ల రూపాయలతో 1400 సబ్ స్టేషన్‌లు నిర్మించడానికి కార్యక్రమం రూపం దాల్చింది. ఈ కార్యక్రమం ఈ 4 సంవత్సరాలలో అమలుచేయబోతున్నామనే విషయాన్ని నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. రోలింగ్ ట్రాన్స్‌ఫార్మర్స్ విషయంలో చాలామంది గౌరవ సభ్యులు ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పుడు APCPDCLలో 6003 వుంచడం జరిగింది. సదరన్ పవర్ డిస్కంలో 3,990, ఈస్టర్న్ పవర్ డిస్కంలో 2,628, నార్తరన్ పవర్ డిస్కంలో 5,679 సుమారు 18,300 ట్రాన్స్‌ఫార్మర్‌లు కేవలం రోలింగ్ స్టాక్ కొరకే వుంచబడిందనే సంగతిని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పటి వరకూ దీనికి నెంబర్ ఆఫ్ కేసెస్ పెండింగ్, ఇంకా డీటైల్స్ కావాలంటే 24 గంటలలో

ఎన్ని డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేరు చేశారు, 24 గంటల కంటే ఎక్కువ సమయం ఎన్ని డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లు వున్నాయనే సంగతి కూడా నేను తెలియజేస్తున్నాను. మీకు ఏ రకంగా అయితే ప్రజల మేలు గురించి, రైతుల మేలు గురించి ఉద్దేశపూర్వకంగా ఇక్కడ ప్రస్తావిస్తున్నారో ఆ విషయాలలో ప్రభుత్వానికి అంతకంటే ఎక్కువ బాధ్యత వుంది. కాబట్టి ఇంత పెద్దయెత్తున నిధులు కేటాయించిందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. జయప్రకాష్‌నారాయణ గారు కొన్ని ముఖ్యమైన విషయాలు ప్రస్తావించారు.

( అంతరాయం )

అంతే, మనం చెప్పేవి చెబుతాం, అవతల పెడతాం అంతేకదా. అధ్యక్షా, నేను ఓపికగా 25 మంది మాట్లాడుతూ వుంటే ముఖ్యమైన విషయాలన్నీ రాసుకున్నాను. ఇందులో నేను మాయ చేసింది లేదు, లేకుంటే జాదూ చేసేది లేదు. దానికి సమాధానం చెబుతూ వుంటే మీకు ఓపిక లేకుండా వుంటే ఈ రాష్ట్రంలో విద్యుత్ విషయంలో ప్రభుత్వం ఏం చేస్తుందో తెలుసుకున్న తరువాత ప్రజలకు ఇంకా చేయమని చెబితే బాగుంటుందని ఈ రకంగా ఏదో మాయ చేసి పోదామంటే బాగుండదు. ఎక్స్‌పర్ట్ కమిటీ విత్ జైశీలన్, ఎక్స్.ఛైర్మన్ సిడబ్ల్యుసి, ఇటీజ్ రిపోర్టెడ్ జనవరి 2010. యస్‌యస్‌పి శ్రీశైలంలో ఈ రకంగా లాంగ్ టైం గురించి మాట్లాడారు. మొన్న 1998లో వచ్చిన ఫ్లడ్స్ గానీ, ఆ తరువాత 10 వేల సంవత్సరాలలో వచ్చిన మొట్టమొదటిసారిగా వచ్చిన ఫ్లడ్స్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దానికి సంబంధించి చర్యలు తీసుకుంటుంది. గతంలో తీసుకున్న చర్యలకు ఇప్పుడు వచ్చిన వరదలకు అధికంగా వుందని మరింత మేలైన ఇటువంటి ఉపద్రవాలు రాకుండా చేయవలసిన అవసరం వుంది. ఫ్లడ్స్ వచ్చి కూడా జల విద్యుదుత్పాదన తగ్గుతుందనే విషయం కూడా వాస్తవమే. 700టియంసిలు 5 రోజులలో వచ్చింది. ఇది 450 టియంసిలు 5 రోజులలో బయటకు పంపించే అవకాశం వుంది. అందువల్ల ఈ జల విద్యుత్పాదన విషయంలో సంశయాలు తీర్చడానికి ప్రభుత్వం సిద్ధముగా వుంది. ఫీడర్స్‌కు మీటర్స్ పెట్టాలనే విషయం గురించి అన్నారు. అక్కడ ఫీడర్స్‌కు కూడా విద్యుత్ వినియోగం మీద మీటర్స్ అమర్చడం జరిగింది. దానిని మానిటర్ చేస్తూనే 7 గంటల కరెంటు ఏయే ఫీడర్‌లలో తక్కువగా వినియోగిస్తున్నామో దానికి అదనంగా ఇచ్చే ఏర్పాటు యంఆర్ఐ సిస్టం ద్వారా ఇప్పటికే అమలులో వుందనే విషయం కూడా తెలియజేస్తున్నాను. వైజాగ్ విషయంలో ఇటువంటి ప్రస్తావన రాలేదు. 100 శాతం ఇటువంటి ప్రస్తావన ప్రభుత్వ పరిశీలనలో అవుట్‌సైడ్ ఇచ్చేది. 20 శాతం అవుట్‌సైడ్ సేల్ విషయంలో ఇప్పటికే దాని మీద ప్రభుత్వం నిలిపివేసిన విషయం కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. శేషారావు గారు, మధుసూదన్ గారు, సత్యనారాయణ గారు కొన్ని సూచనలు ఇచ్చారు. యస్. సత్యనారాయణ గారు థెఫ్ట్ గురించి, మిస్ యూజ్ గురించి మంచి సూచనలు చేశారు. టియన్‌డి విషయంలో కనుక తీసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో గణనీయంగా 32 శాతం వున్న ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ గత సంవత్సరం అత్యంత తక్కువగా చరిత్రలో 18.6 శాతం వరకూ తగ్గించిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నాను.

మ.2.50

అధ్యక్షా, ఇంకా పొదుపు చేయవలసిన అవసరం ఉంది. ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ లాస్‌ను తగ్గించవలసిన అవసరం ఉంది. దీని మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలుపుతున్నాను. ఎక్స్‌పెన్సీవ్ పవర్ పర్చేస్ డీటెయిల్స్ వారికి అందజేయడానికి నాకు అభ్యంతరం లేదు. అడిషనల్ పవర్ పర్చేస్‌కి సంబంధించి 2006-07 లో 640 కోట్ల రూపాయలు, 2007-08 కి సంబంధించి 1955 కోట్ల రూపాయలు,

2008-09 కి సంబంధించి 5500 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యింది. ఈ సంవత్సరానికి 500 మెగావాట్ల పవర్‌ను కొనే విధంగా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. శ్రీ టి.జి. వెంకటేష్ గారు విండ్ పవర్ గురించి ప్రస్తావించారు. ఈ విషయంలో APERC చర్యలు తీసుకుంటుంది. కేశవ్ గారు అనంతపూర్ జిల్లా గురించి చాలా విషయాలు ప్రస్తావించారు. విద్యుత్ కొరత ఉన్న ప్రాంతాల గురించి స్పెసిఫిక్‌గా ఇచ్చినట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము. రెండు స్పెల్స్‌లో ఇచ్చే కరెంట్‌ను అవసరమైన మేరకు ఈ వారంలో మూడు, నాలుగు స్పెల్స్‌లో ఇస్తూ ఏడు గంటల వరకూ కరెంట్ సరఫరా చేస్తున్నామనే సమాచారం నా దగ్గర ఉంది. మొదట నిర్దేశించిన ప్రకారం ఈ ప్రాంతంలో రెండు స్పెల్స్‌లో కరెంట్‌ను ఇవ్వలేకపోయాము. దీని గురించి వేరే విధంగా చెప్పవలసిన అవసరం లేదు. నాలుగు స్పెల్స్‌లో దానిని సరిదిద్ది ఏడు గంటల కరెంట్‌ను ఇవ్వడం జరిగింది. అదే విధంగా జీవో 135 గురించి మాట్లాడారు. అనంతపురంలో ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ సప్లై చేశారని అడిగారు. 2136 ట్రాన్స్‌ఫార్మర్స్‌ని ఈ 11 నెలలలో సప్లై చేశామని తెలియజేస్తున్నాను. ఇందులో థర్డ్ ఫేజ్‌కి సంబంధించి 1769 ట్రాన్స్‌ఫార్మర్స్, సింగిల్ ఫేజ్‌కి సంబంధించి 367 ట్రాన్స్‌ఫార్మర్స్ సప్లై చేశాము. కేశవ్ గారు గారు మాట్లాడుతూ అవుట్‌సైడ్ డిస్కమ్స్ అమ్ముతున్నారని అన్నారు. అవుట్‌సైడ్ మనం అమ్మడంలేదని తెలియజేస్తున్నాను. రోజూ 300 మిగావాట్ల పవర్‌ని పర్చేస్ చేస్తున్నాము.

అధ్యక్షా, కన్నబాబు గారు సెకెండ్ ఫేజ్ గురించి అడిగారు. దీంట్లో 500 మెగావాట్ల పవర్ ఆంధ్రప్రదేశ్‌కు అలకేట్ చేయడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారు ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ గురించి మాట్లాడారు. ఆ విషయం గురించి చెప్పాము. దాదాపు 7943 కోట్ల రూపాయలను పది సంవత్సరాలలో ఖర్చు చేస్తే ఈ అయిదు సంవత్సరాలలో 1220 కోట్ల రూపాయలు, వచ్చే నాలుగు సంవత్సరాలలో 1228 కోట్ల రూపాయలతో టి అండ్ డి చేస్తున్నాము. అదే విధంగా CGS అలకేషన్ గురించి అడిగారు. దీనికి సంబంధించి 7590 మెగావాట్లకు గాను ఇప్పటికీ 1962 ½ మెగావాట్ల కరెంట్‌ను మనకు అలకేట్ చేశారు. అడిషనల్ అలకేషన్ కూడా ఉంది. మొత్తం 2047 మెగావాట్ల పవర్‌ను రాష్ట్రానికి అందజేశారు. అదే విధంగా అక్బరుద్దీన్ గారు, వెంకటరమణ గారు, అన్నపూర్ణ గారు, ముత్యం రెడ్డి గారు, కేశవ్ గారు, దయాకర్ రావు గారు కూడా మాట్లాడారు. దయాకర్ రావు గారు నా మీద ప్రేమతో జనగాం నియోజకవర్గం గురించి మాట్లాడారు. వారికి ధన్యవాదాలు. అదే విధంగా రంగారెడ్డి గారు, కన్నబాబు గారు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాను. అదే విధంగా శైలజానాథ్ గారు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ గురించి మాట్లాడారు. ఎస్.సి, ఎస్.టి హాస్టల్స్‌లోని విద్యుత్‌సరఫరా అంతరాయం గురించి ప్రస్తావించారు. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని తెలుపుతున్నాను. గౌరవసభ్యులు నరసింహులు గారు మాట్లాడుతూ నేను ఆ నియోజకవర్గం నుండే వెళ్తానని, అక్కడ పరిస్థితి చూస్తున్నారా అని అన్నారు. నల్గొండ జిల్లాలో లో ఓల్టేజ్ లేకుండా ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చారని అడిగారు. ఏది ఏమైనా రోలింగ్ స్టాకే పద్దెనిమిది వేలు ఉందన్న సంగతి గుర్తుంచుకోవాలని తెలుపుతున్నాను. ఎక్కడైనా అధికార వైఫల్యం వల్ల, సమాచార లోపం వల్ల రైతులకు, వినియోగదారులకు ఇబ్బంది కలిగే విధంగా పరిస్థితులు ఉన్నట్లయితే ఆ విషయాలను గౌరవసభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తామని మనవి చేస్తున్నాను. అదే విధంగా గౌరవసభ్యులు వేణుగోపాలాచారి గారు, పోచారం శ్రీనివాస రెడ్డి గారు, అక్బరుద్దీన్ గారు, విరాసత్ రసూల్ ఖాన్ గారు కూడా మాట్లాడారు. ఓల్డ్‌సిటీలో ప్రత్యేకంగా ఈ సమస్య ఉందని ప్రస్తావించారు. ఈ విషయంలో అధికారులతో ఒక కమిటీని వేయడం జరిగింది. త్రాగునీటి అవసరాలను, ప్రజలకు విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని డిస్కమ్ వారు ప్రత్యేక శ్రద్ధను చూపిస్తున్నారు. పవర్ జనరేషన్ కెపాసిటీ గురించి కేటగిరీ వైజ్‌గా డీటెయిల్స్ అడిగారు. నా దగ్గర పూర్తి సమాచారం ఉంది. 2004 సంవత్సరంలో 4400 మిలియన్ల విద్యుదుత్పాదన

చేయడం జరిగింది. ఈరోజు అది అరవై నాలుగు వేలకు పెరిగిందని చెబుతున్నాను. అట్లాగే సబ్సిడీ డీటెయిల్స్ గురించి అడిగారు, తప్పనిసరిగా ఇస్తాను. ఏడు గంటల విద్యుత్‌సరఫరా, ఫైనాన్షియల్ బర్డెన్ గురించి కూడా గౌరవసభ్యులు అడిగారు, తప్పనిసరిగా ఆ వివరాలు అందజేస్తాను.

అధ్యక్షా, పవర్ పర్చేస్ గురించి ఇప్పుడే చెప్పాను. ఏ విషయాలను దాచవలసిన అవసరం లేదు. అన్ని రాష్ట్రాల కంటే ఈ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్‌సరఫరా విషయంలో ప్రత్యేకశ్రద్ధ కనబరుస్తుంది కాబట్టే 25 లక్షల పంపుసెట్లకు ఉచితంగా విద్యుత్‌సరఫరా చేస్తున్నామని, విద్యుత్ బకాయిలు మాఫీ చేస్తున్నామని తెలుపుతున్నాను. అయిదు సంవత్సరాల నుండి విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. పరిశ్రమలకు 9.2 శాతం విద్యుత్‌ఛార్జీలను తగ్గించడం జరిగింది. పంటలను కాపాడడానికి, తాగునీటి అవసరాలను తీర్చడానికి ఎక్కడా రాజీ పడకుండా విద్యుత్‌సరఫరా చేస్తున్నామని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఎవరూ ఆందోళన పడవలసిన అవసరం లేదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అక్కడక్కడా వ్యవస్థ వల్ల వచ్చే లోపాలను, సమాచార లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వం తప్పనిసరిగా చర్య తీసుకుంటుందని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం రైతు పంటలను కాపాడుతుందని, త్రాగునీటి అవసరాలను తీరుస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇంకా చాలా విషయాలు చెప్పాలి. ఆ విషయాల జోలికెళ్తే వివాదాలు వస్తాయి. నీటిపారుదలకు, విద్యుత్ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మంత్రి గారి సమాధానం బాధ్యతారాహిత్యంగా ఉంది. విద్యుత్ సమస్య పొంచి ఉందని, నలభై అయిదు రోజులు కష్టాలు తప్పవు, ప్రమాదం ఉంది, షార్టేజ్ ఉందని నిన్న ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. మంత్రి గారు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు. ఏడు గంటల కరెంట్‌ను బ్రహ్మాండంగా ఇస్తున్నామని అన్నారు. దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది ప్రభుత్వం యొక్క బాధ్యతారాహిత్యం. ఈ శాఖకు మంత్రి లేడు. ఇది ఇంపార్టెంట్ పోర్ట్‌ఫోలియో. రైతుల అభివృద్ధికి ముఖ్యంగా కరెంట్ కావాలి. అలాంటి పోర్ట్‌ఫోలియోకి మంత్రి లేకపోవడం ఈ ప్రభుత్వం యొక్క మొదటి తప్పు. పవర్ షార్టేజ్ గురించి, లో ఓల్టేజ్ గురించి, వ్యవసాయ పంటలు ఎండిపోతున్నాయని ఈ హౌస్‌లో చర్చించుకోవడం దురదృష్టకరం. చాలా బాధాకరం. ఈ విషయంలో 15 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. ఇంతవరకూ ఎప్పుడూ డిస్కస్ చెయ్యలేదు. 2004 సంవత్సరం నుండి మనం చర్చించలేదు. ఈ ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయ్యింది. అయిదు గంటల కరెంట్ ఇస్తున్నామని మంత్రి గారు ఒప్పుకున్నారు. ఒకొక్క స్పెల్‌లో ఒకొక్క గంట కరెంట్ ఇస్తే ఎట్లా? పొలాల్లో మెషీన్‌ని ఆన్ చెయ్యడం, పొలంలోకి వెళ్లడం, మళ్లీ మెషీన్‌ని ఆఫ్ చెయ్యడం జరుగుతుంది. పారిన పొలమే పారుతుంది. కాంగ్రెస్ ఎం.ఎల్.ఏలు బల్లలు గుద్దుతున్నారు. అక్కడకి వెళ్లి చూడండి మీ వీపులు గుద్దుతారు. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసుకొని, లోపాలను కరెక్ట్ చేసుకుంటే మేము అభినందిస్తాము. మా మెంబర్స్ ఈ విషయంలో రాజకీయం చెయ్యలేదు.

(AT THIS JUNCTURE, DR. J. GEETHA REDDY WAS ON HER LEGS)

లీడర్ ఆఫ్ ది హౌస్ ఓపికగా కూర్చోవాలి. వారు చాలా వినాలి. జహీరాబాద్‌లో కూడా ఈ సమస్య ఉంది.

మ.3.00

మేం చాలా స్పష్టంగా కొన్ని సూచనలు చేశాం. కానీ ఈ ప్రభుత్వం మా సూచనలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. గ్రామీణ ప్రాంతాలల్లో కరెంటు లేక ప్రజలు చాలా బాధలు పడుతున్నారు. పంట పొలాలు ఎండిపోతున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మోటార్లు కాలిపోతున్నాయని, ట్రాన్స్‌ఫార్మర్లను అదనంగా పెట్టండని, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను 24 గంటల్లో రీప్లేస్ చేసే మెకానిజం ఎస్టాబ్లిష్ చేయండని, రోలింగ్ స్టాక్ పెంచండి అని మేమంటే ఈ ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఎనర్జీ ఆడిటింగ్ అని ఇపుడు సభలో చెబుతున్నారు. తాతకు దగ్గులు నేర్పించినట్లు మంత్రివర్యులు నాకు ఎలక్ట్రిసిటీ గురించి చెబుతున్నారు, నేర్పిస్తున్నారు. రాష్ట్రంలో ఎనర్జీ ఆడిటింగ్‌కు మీటర్లు పెట్టించింది నేనే. ట్రాన్స్‌కోలనుంచి డిస్కంలవరకు ఎనర్జీ ఆడిటింగ్ మేం పెట్టాం.

MR.SPEAKER : Chandrababu Naidu garu, please conclude. You are on protest.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మేమే ఎనర్జీ ఆడిటింగ్ పెట్టాం. నేరుగా పరిశీలించడానికి ఆకస్మిక పర్యటనకు మహబూబ్‌నగర్ జిల్లాకు వెళదాం. ఏ సబ్ స్టేషన్‌కు అయినా సరే, ఎక్కడికైనా సరే. అయిదు గంటలు కరెంటు ఇచ్చి ఉంటే నేను దేనికైనా సిద్ధంగా ఉన్నాను. మంత్రిగారి నియోజకవర్గం జనగాంకు అయినా వెళదాం. అక్కడ కూడా అయిదు గంటలు ఇచ్చిన పాపాన పోలేదు. అక్కడున్న మీటర్లు చూస్తే తెలుస్తుంది.

MR.SPEAKER : Please conclude.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఈ ప్రభుత్వం రైతులకు అవసరమైన కరెంటు ఇవ్వడంలో పూర్తిగా ఫెయిల్ అయ్యింది. పరీక్షల కాలం కావడంతో విద్యార్థులు చదువుకోలేక అవస్థలు పడుతున్నారు. ఈ విషయాన్ని ఎవరూ కాదనలేని పరిస్థితి వచ్చింది. తాగడానికి నీరు కావాలంటే వాటర్ స్కీంలకు విద్యుత్ కావాలి. అది కూడా మీరు సరఫరా చేయలేకపోయారు.

MR.SPEAKER : Please conclude.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : రైతుల పట్ల, ప్రజల పట్ల మీ చేతగానితనంతో నిర్లక్ష్యంగా వ్యవహరించి ఈరోజు రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్‌గా గాక అంధప్రదేశ్‌గా తయారుచేసి చీకటి రాజ్యంగా చేశారు. ఇపుడు కూడా మీరు వినే పరిస్థితిలో లేరు. మేం ఒకటే కోరుతున్నాను. మీకు కనువిప్పు కావాలి, మీరు ప్రాక్టికల్‌గా ఆలోచించాలి. విద్యుత్ శాఖకు ప్రత్యేకంగా మంత్రిని నియమించండి. అవసరమైన అధికార్లను నియమించుకోండి. ట్రాన్స్‌కో, డిస్కంలు కొనుగోలు చేసిన విద్యుత్‌కు డబ్బులు చెల్లించక బకాయిలు పడ్డారు. ప్రస్తుతం బడ్జెట్‌లో ఈ రంగానికి 4500 కోట్ల రూపాయలు మాత్రమే పెట్టారు.

MR.SPEAKER : Please conclude.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మీరు విద్యుత్ కొనే పరిస్థితిలో లేరు. విద్యుత్ ఉత్పత్తి చేసే పరిస్థితిలో అంతకంటే లేరు. రైతులకు, తాగునీటి పథకాలకు అవసరమైన కరెంటు ఇచ్చే పరిస్థితిలో అసలే లేరు. ఇటువంటి పరిస్థితి చాలా బాధాకరం. ఒక పక్క కరవు, ఇంకొక పక్క కరెంటు కొరతతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనికి నిరసనగా తెలుగుదేశం పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(తెలుగుదేశం సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు)

*శ్రీ కె.చిరంజీవి (తిరుపతి): అధ్యక్షా, ఈరోజు విద్యుత్ అత్యంత ప్రాధాన్యత సంతరించుకొన్నది. సామాన్యుల దగ్గర నుంచి, రైతుల దగ్గర నుంచి ప్రతి ఒక్కరికి ఈరోజున విద్యుత్ అవసరముంది.

(ప్రభుత్వ విప్ శ్రీ ఎస్.శైలజానాథ్ నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ప్రొటెస్ట్ ఈజ్ డెమోక్రటిక్ రైట్. ప్రొటెస్ట్ గురించి రూల్స్‌లో ఉండదు. దయచేసి కూర్చోండి.

శ్రీ కె.చిరంజీవి : విద్యుత్ లేకపోతే మనుగడే లేదు. విద్యుత్ అత్యంత ముఖ్యమైనదని అందరికి తెలుసు. నిన్న ఈ విషయమై నేను ట్రాన్స్‌కో సీఎండీ ఆఫీసు వద్ద నిన్న నిరసన వ్యక్తం చేశాను. మేం నిరసన వ్యక్తం చేసింది రాజకీయ లబ్ధి కోసం కాదు. ప్రజలలో నిరసన వెల్లువెత్తుతున్నది కాబట్టి వారి తరపున మేం అలాంటి ఉద్యమం చేశాం. పరిస్థితులు అలా ఉన్నాయి. నిన్న మేం ట్రాన్స్‌కో సీఎండీ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించి వస్తూ లిఫ్టులో 15 నిమిషాలు స్టకప్ అయ్యాం. పదిహేను నిమిషాలు కరెంటు లేకపోతే అక్కడ ఉక్కిరిబిక్కిరయ్యాం. ఈ సమస్యతో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని వర్గాల ప్రజలు విద్యుత్ లేక అదే రకమైన ఉక్కిరిబిక్కిరితో బాధలు అనుభవిస్తున్నారనే మాట వాస్తవం. ఇది ఎవరూ కాదనలేని సత్యం. ఎంత సేపటికి మేం చేశాం, మీరు చేయలేదని కాకుండా ఎవరు ఏమి చేశారో చెప్పాలి. గతంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీని మీరేమి చేయలేకపోయారని సమర్థించుకోవడం తప్ప మీరు ఏమి చేయలేకపోతున్నారో అది చేయడానికి ఏమి అడ్డంకులున్నాయో, అవన్నీ చేయడానికి మీరు సమాయత్తమవుతామని చెప్పడం లేదు. ప్రజలు రోడ్డున పడి ధర్నాలు చేస్తున్నారు, నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అలాంటివారిని సమాధానపరచే విధంగా మంత్రివర్యులు చెప్పి ఉంటే బాగుండేది. ఎవరి లిమిటేషన్స్ వారికున్నాయి. అత్యంత ప్రధానమైన శాఖకు ప్రత్యేకంగా మంత్రి లేకపోవడం విద్యుత్ రంగం పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అని మాకు అనిపిస్తున్నది. ఈ పరిస్థితిని ప్రజలు ఆమోదించలేకపోతున్నారు. ప్రస్తుతం విద్యార్థులు వార్షిక పరీక్షలకు తయారవుతున్నారు. విద్యార్థులు, గృహిణులు, వ్యవసాయదారుల బాధ అంతా ఇంతా కాదు. ఈ రకంగా మేం చెప్పేది ఏమంటే, గత ఎన్నికలకు ముందు ఏ విధంగా విద్యుత్ కొనుగోలు చేసి అందించారో, అదే విధంగా విద్యుత్ కొనుగోలు చేసి అయినా సరే గృహ వినియోగానికి, విద్యా సంస్థలకు, ఆసుపత్రులకు నిరంతరాయంగా విద్యుత్ కొరత లేకుండా చూడాలని కోరుతున్నాను. వ్యవసాయదారులకు 7 గంటలు విద్యుత్ ఇస్తామన్నారు కానీ నాలుగైదు గంటలకు మించి ఎక్కడా ఇవ్వడంలేదు. అది కూడా పలు దఫాలుగా ఇస్తున్నారు. విద్యుత్ ఎపుడు ఇస్తారా అని రైతులు ఎదురు చూస్తూ అవస్థలు పడుతున్నారన్న విషయం మీకందరకూ తెలుసు. ఎంత మాట్లాడినా సరే, ప్రతి ఒక్కరూ తిరిగి ఈ విషయమై మాట్లాడవలసిన పరిస్థితి వస్తుంది. అలాంటి పరిస్థితి రాకుండా జాగ్రత్త వహించాలని, లోవోల్టేజి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను. లోవోల్టేజి వలన కరెంటు మోటార్లు కాలిపోతున్నాయి, తద్వారా రైతులకు తీరని నష్టం కలగడంతో రైతులు తట్టుకోలేకపోతున్నారు. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు ప్రత్యేకంగా సింగిల్ ఫేజ్ ఇవ్వడంవలన నిరుపయోగంగా ఉంది. త్రీఫేజ్ లైన్ అందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేయాలని కోరుతున్నాను.

MR.SPEAKER : Please conclude.

---

* An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ కె.చిరంజీవి : అధ్యక్షా, రెండే రెండు పాయింట్లున్నాయి. ప్రభుత్వ రంగంలో, ప్రైవేట్ రంగంలో నిర్మాణంలో ఉన్న అన్ని విద్యుత్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకొని అందుకు బడ్జెట్‌లో అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని నేను డిమాండ్ చేస్తున్నాను. జెన్‌కో, ట్రాన్స్‌కోల పనితీరు మెరుగుపరచాలి. ఈ సంస్థలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. డిస్కంలు విద్యుత్ కొనుగోలు చేసినందుకు చెల్లించవలసిన మొత్తం ఎనిమిది వేల కోట్ల రూపాయలని అందరికీ తెలిసిన విషయమే. బకాయిలు ఈ విధంగా పెరిగిపోతున్నాయి. ఈ అప్పును ఏవిధంగా తీర్చాలో దూరదృష్టితో వ్యవహరించి ఈ పరిస్థితిని అధిగమించేలా ప్రభుత్వం ఆలోచించి తగిన చర్యలు తీసుకోవాలి. బకాయిలు ఈ విధంగా ఉంటే రాబోయే సంవత్సరాలలో విద్యుత్ అవసరాలు తీర్చలేక విద్యుత్ కొనుగోలు చేయలేని పరిస్థితి వస్తుంది. వీటన్నింటికి ప్రభుత్వం సరైన సమాధానం చెప్పలేని పరిస్థితిలో మేం ఈ విషయంపై నిరసన వ్యక్తం చేస్తున్నాం.

శ్రీ గుండా మల్లేష్ : అధ్యక్షా, మన మంత్రివర్యులు చాలా బ్రహ్మాండమైన సమాధానం చెప్పారు. సమాధానం విషయంలో సందేహం లేదు. వారికి ఆ సమర్థత ఉంది. ఆ విషయం మా గుండెలకు తెలుసు. ఇవాళ పొట్టకొచ్చిన పంట విద్యుత్ కొరత వలన ఎండిపోయే దారుణమైన పరిస్థితి ఉంది. సింగిల్ ఫేజ్ ఉండే ప్రాంతంలో అసలు కరెంటు రావడంలేదు. లోవోల్టేజి వలన కరెంటు మోటార్లు కాలిపోతున్నాయి. రైతులకు వ్యవసాయానికి విద్యుత్ అందడం లేదు. హాస్టళ్లలోని పిల్లలు కరెంటులేక చదువుకోలేకపోతున్నారు. ఆసుపత్రులలో కరెంటు లేకపోవడంతో రోగులు అల్లాడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఇచ్చిన సమాధానం సముచితంగా లేదు. చాలా సత్యదూరంగా ఉంది. మంత్రి గారిపై మాకు ప్రేమ ఉంది కానీ ఆయన చెప్పిన వాటి మీద మేం నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాం.

(సీపీఐ సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు)

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, విద్యుత్ సరఫరా మీద మొత్తం సమాజం అభివృద్ధి ఆధారపడి ఉంది. ఇవాళ పారిశ్రామిక రంగంగానీ.........

MR.SPEAKER : You are on protest.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, నన్ను ఒక్క నిమిషం మాట్లాడనివ్వండి.

మిస్టర్ స్పీకర్ : నేనూ అదే చెబుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రంలో దాదాపు కోటి ఎకరాల వ్యవసాయం విద్యుత్ పంపుసెట్ల ద్వారా జరుగుతున్నది. కాబట్టి ప్రత్యేకంగా మేం అడుగుతున్నాం కాబట్టి, వీరు ఇట్లానే అడుగుతున్నారని కాకుండా కరెంట్‌తో అనేకం ముడిపడి ఉన్నాయి కాబట్టి ప్రభుత్వం విద్యుత్‌కు అధిత ప్రాధాన్యత ఇచ్చి అవసరమైన మేరకు సబ్ స్టేషన్లు పెట్టి అవసరమైన కరెంటు సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాలి. అవసరమైతే పక్క రాష్ట్రాలనుంచి కొనుగోలు చేయడానికి ప్రయత్నం చేయాలని మేం చాలా స్పష్టంగా అడిగాం. గౌరవ మంత్రిగారు చెప్పిన సమాధానం ఎలా ఉందంటే Operation success, but patient died అన్న పద్ధతిలో ఉంది తప్ప అవసరాలను తీర్చే పద్ధతిలో కనిపించడంలేదు. అందుకు నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ జె.రంగారెడ్డిగారు సభనుండి వాకౌట్ చేశారు)

*డా.ఎన్.జయప్రకాశ్ నారాయణ : అధ్యక్షా, నేను ఒక విషయమే మనవి చేస్తాను. పక్షపాతాలకు అతీతంగా రాష్ట్ర భవిష్యత్తును రక్షించుకోవాలంటే విద్యుత్‌కు మీటర్లు ఉండాలి. మీరు కావాలంటే ఉచితంగానే ఇవ్వండి, లేదా యూనిట్‌కు పది పైసలు పెట్టండి. కానీ ఓట్ల కోసం రాష్ట్ర భవిష్యత్తును బలిపెడుతున్నామనే మాట కఠోరమైన వాస్తవం. ఎన్ని సార్లు చెప్పిన కూడా విననట్లుగా నటిస్తున్నారు. తెలియకపోతే చెప్పవచ్చు కానీ పూర్తిగా వాస్తవాలు తెలుసు. నూటికి నూరు పాళ్లు తెలుసు. అక్కడ కూర్చున్నవారికి తెలుసు. ఇక్కడ కూర్చుని బయటికి వెళ్లినవారికి తెలుసు. మన అధికారంకోసం రాష్ట్రాన్ని పాతిపెట్టడానికి సిద్ధపడుతున్నాం. రాష్ట్ర యువత భవిష్యత్తు నాశనం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఇరవై నాలుగు గంటలూ గ్రామాలకు విద్యుత్ అందించి అక్కడ పారిశ్రామికీకరణ పెంచినట్లయితే రాష్ట్రం బాగుపడుతుంది. గుజరాత్‌లో చేసిన రీతిన మీటర్లు పెట్టి ఎంతో కొంత ఛార్జ్ చేసినట్లయితే విద్యుత్ వృథా చేయకుండా అరికట్టవచ్చు.

మ.3.10

గుజరాత్‌లో చేసినట్లుగా మీటరింగ్ పెట్టి ఎంతో కొంత ఛార్జ్ చేసినట్లైతే వృథా చేయకుండా అరికట్టి ఈ రాష్ట్ర భవిష్యత్తును కాపాడే పరిస్థితి ఉంటుంది. దాని కోసం అది వాస్తవం అని తెలిసినా కూడా మంత్రి వర్యులు గానీ, ప్రభుత్వం గానీ మాట మెదపలేక పోతున్నారు. అందుకు తీవ్రమైన నిరసన వ్యక్తం చేస్తూ ఈ రాష్ట్రంలో ప్రజలు, ముఖ్యంగా యువత, రైతులు వారి భవిష్యత్తును గమనిస్తారని ఆశిస్తూ నేను కూర్చుంటున్నాను.

MR.SPEAKER : Minister garu, would you like to react ?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, కొరత కొద్దిగా ఉందనే విషయాన్ని నేను మొదటే గుర్తు చేశాను. వచ్చే నలభై రోజుల్లో ఈ కొరత వల్ల కొద్దిగా సమస్యలున్నాయనే విషయాన్ని దాచకుండా ప్రజలకు తెలిసే విధంగా, తెలిసినంతలో ఏయే కార్యక్రమాలు చేస్తున్నామో కూడా చాలా స్పష్టంగా చెప్పాను. దాన్ని ఆసరాగా తీసుకొని చంద్రబాబు నాయుడు గారు భూతద్దంలో పెట్టి ప్రభుత్వం ఫెయిల్ అయిందని పదేళ్లు వెనక్కు తీసుకు వెళ్లిందని పాపం చాలా కన్నీరు కారుస్తున్నారు. కానీ ఆ కన్నీరు నిజమైన కన్నీరు కాదు. మొసలి కన్నీరు. ఎందుకంటే ప్రజలు తిరస్కరించి తన ఉద్దేశాలు, తను చెప్పినవి ఏవీ కూడా సక్రమంగా అమలు చేయలేని పరిస్థితుల్లో రెండవ సారి దిక్కుతోచని స్థితిలో అక్కడ (ప్రతిపక్ష స్థానంలో) కూర్చుని ఇంకేమి చెప్పాలో తెలియక ఆ మాట మాట్లాడుతున్నారు. నేను రాజకీయం చేయదలచుకోలేదు. కానీ ఒక్కటి. ఈ రాష్ట్రంలో వ్యవసాయం దండుగ అన్న పెద్ద మనిషి ఇవాళ చాలా ప్రేమ వ్యక్తపరుస్తున్నారు.

2004 సంవత్సరం నాటికి 23 లక్షల పంపుసెట్లు ఉన్న ఈ రాష్ట్రంలో, ఇప్పుడు 27 లక్షల పై చిలుకుకి పెరిగినప్పటికీ, అనధికారికంగా మరో లక్షన్నర పంపుసెట్లు ఉన్నప్పటికీ, అన్నింటికీ ఉచిత విద్యుత్తు అందిస్తూ ఈ రాష్ట్రంలో గణనీయమైన రీతిలో పంటలను పండించే కార్యక్రమాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం గత 5 సంవత్సరాలుగా చేస్తూ ఉంటే అది పక్కన పెట్టి 10 ఏళ్ల కిందకు పోయిందని మాట్లాడితే జనం ఏమంటారు? అవకాశం వచ్చింది కాబట్టి, అపోజిషన్ లీడర్ కాబట్టి, మీరు సమయమిస్తారు కాబట్టి టీవీలున్నాయి కాబట్టి మాట్లాడింది ప్రజలకు

* An asterisk before the name indicates confirmation by the Member.

చేరుతుందనే ఆలోచన తప్ప వాస్తవాలు మాట్లాడుదామని లేదు. మంచి సలహాలు ఇద్దామనే ఆలోచన లేదు. ఇవాళ నిరసన చెప్పి పోయిన వాళ్లు ఎటువంటి వాళ్లు? 44 వేల మిలియన్ల విద్యుదుత్పాదన 2004వ సంవత్సరంలో జరిగితే, దేశమంతటా అంతకు ముందు పది సంవత్సరాల్లో వ్యవసాయ ఉత్పత్తి రేటు 3.66 శాతం ఉంటే, పరిశ్రమలు 5.96 శాతం ఉంటే, సర్వీసు సెక్టారు 7.79 శాతం ఉంటే గత 5 సంవత్సరాల్లో సగటు వ్యవసాయ వృద్ధి రేటు 6.62 శాతానికి తీసుకు రావడం, పరిశ్రమల వృద్ధి రేటు 10.86 శాతానికి తీసుకు రావడం, సర్వీసు సెక్టారు 9.70 శాతానికి తీసుకు రావడం వూరికే ఆషామాషీ కార్యక్రమాలతో అవుతుందా? దానంతటదే పెరుగుతుందా? దానికి తగ్గట్టుగా కరెంటు ఉత్పత్తి చేయాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు అనుగుణంగా ఉత్పత్తిలో ఈ వృద్ధి సాధించాం. ఉపాధి రంగంలో కూడా గణనీయమైన మార్పులు వచ్చిన సంగతి పక్కన పెట్టి 10 సంవత్సరాలు వెనక్కు పోతున్నామని ఊరికే ఇక్కడ మాట్లాడి పోతే ఏమి లాభం? అది ప్రజలు గుర్తిస్తారు. దాని జోలికి నేను పోను.

కరెంటు ఛార్జీలు భారంగా ఉన్నాయని మీరు పెంచవద్దని, దయనీయ స్థితిలో రాష్ట్ర రైతాంగం ఉందని, కరువుల వల్ల నష్టపోతున్నారని, అసలే కరువు వల్ల అప్పులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న కుటుంబాలు 2200 ఉన్నాయని ఇటువంటి పరిస్థితుల్లో కరెంటు ఛార్జీలు పెంచవద్దని మేమందరం ప్రజాస్వామ్యయుతంగా 92 మంది శాసన సభ్యులం నిరవధిక నిరాహార దీక్ష 11 రోజులు చేస్తే ఆనాడు అధికారంలో ఉన్న మీరు (శ్రీ చంద్రబాబు నాయుడు) ఏమి చేశారు? వ్యవసాయం దండుగ అన్నారు. తరువాత కాల్పులు జరిపి నలుగుర్ని పొట్టన పెట్టుకొని మూడు వందల పైచిలుకు ఉద్యమ కారులను క్షతగాత్రులను చేసిన సంగతి ఆయన మరచిపోయి 10 సంవత్సరాలు వెనక్కు పోయామనంటే ఏమన్నా అర్థముందా? ఈ ఛార్జీలు భూతద్దంలో చూపిస్తున్నారు. ఇంకొక విషయం ఈ రాష్ట్రంలో పారిశ్రామికంగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పెట్టుబడులు రావాలనే ఉద్దేశంతో, ఉపాధి కల్పనే లక్ష్యంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో అన్ని రాష్ట్రాల కంటే అత్యధిక తక్కువ రేటు పారిశ్రామిక రేటేదైతో ఉందో, 2004వ సంవత్సరంలో ఉన్న ఛార్జీలను 9.1శాతానికి తగ్గించి ఇచ్చిన సంగతి ఈ సందర్భంగా గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. ఈ రకంగా ఉత్పత్తిని పెంచుతూ గణనీయంగా విద్యుదుత్పాదనను పెంచుతూ వచ్చే 5 సంవత్సరాల్లో మరింత ఎక్కువ విద్యుదుత్పత్తిని పెంచే దిశలో రాష్ట్రం అగ్రగామిగా ఉండటానికి దాదాపు రూ.20 వేల కోట్లతో ఈ ప్రాజెక్టులు అమలులో ఉన్న విషయాన్ని తెలియచేస్తున్నాను. గౌరవ నాయకులు చిరంజీవి గారు ఇవాళ కొంత రాజకీయం చేశారు. లిఫ్టులో 15 నిమిషాలు ఆగారు. కానీ కరెంటు లేక కాదు.

మిస్టర్ స్పీకర్ : పవర్ కట్ అన్ని తరగతుల వారికీ ఉందని రుజువు అయింది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అది ఓవర్‌లోడ్ అయి స్ట్రక్ అయిన సంగతి మీ దృష్టికి తీసుకు వస్తున్నాను తప్ప వేరే ఉద్దేశం లేదు. అదేవిధంగా ఇవాళ నిరసన చెప్పిన వాళ్లు ఎవరైతే ఉన్నారో పంటలు ఎండిపోకుండా రైతాంగానికి 7 గంటలు...... ఈ వారం రోజుల్లో కొంత ఇబ్బంది ఏర్పడింది, రెండు దఫాలుగా ఇచ్చే పరిస్థితి లేనందు వల్ల మూడు దఫాలుగా, నాలుగు దఫాలుగా ఇచ్చి సవరించామనే విషయాన్ని తెలియచేసుకుంటున్నాను. అదే విధంగా 7 గంటల కరెంటు సరఫరాలో ఎటువంటి రాజీ ప్రభుత్వానికి లేదని దీన్ని కొనసాగిస్తామని, త్రాగు నీటి అవసరాలకు, విద్యార్థుల పరీక్షల సమయంలో సాయంకాలం కరెంటు కోత లేకుండా ఉండే విధంగా అవసరమైన మేరకు కరెంటు కొనుగోలు చేసైనా ఈ నలభై రోజుల ఉపద్రవాన్ని అధిగమించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందులో రాజీపడబోమనే విషయాన్ని తెలియచేసుకుంటున్నాను.

దేశంలో కొరత ఉన్న రాష్ట్రాల్లో 12 వ రాష్ట్రంగావుంది. అంటే 6 శాతం మాత్రమే కొరత ఉంది. ఈ 6 శాతం కొరతను కూడా భవిష్యత్తులో తగ్గించడానికి చేసే ప్రయత్నంలో భాగంగా ఈ ప్రభుత్వం పెద్దయెత్తున రూ.20 వేల కోట్ల పెట్టుబడులతో వచ్చే 5 సంవత్సరాల్లో  దాదాపుగా ఉత్పాదన కేంద్రాలు పనిచేయడానికి చర్యలు తీసుకొంటామని మీ దృష్టికి తీసుకు వస్తూ చిన్న అంతరాయానికి, చిన్న ఇబ్బందికి రాజకీయంగా భూతద్దంలో పెట్టి చూపించే పరిస్థితి ఉండకూడదని, ఒక్క ఎకరా పొలం కూడా ఎండిపోకుండా ఉండటానికే ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందనే విషయాన్ని తెలియచేస్తూ, 7 గంటలు తప్పనిసరిగా సరఫరా చేయడానికి అవసరమైతే మూడు, నాలుగు దశల్లోనైనా అడ్డంకులు లేకుండా సరఫరా చేస్తామని సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. ప్రతిపక్షాల నిరసనకు అర్థం లేదని, ఈ నిరసన కేవలం రాజకీయమైనదేనని తెలుపుతున్నాను. అదేవిధంగా మీటరింగ్ మాత్రం ఖచ్చితంగా ఫీడర్-వైజ్  చేస్తున్న విషయాన్ని కూడా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. దీని వలన ఎంత వినియోగం అయిందనేది స్పష్టంగా ఎవాల్యుయేషన్ కొరకు, మానిటరింగ్ కొరకు ఉపయోగపడుతుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తూ సెలవు తీసుకొంటున్నాను.

MR.SPEAKER  :  The House is adjourned to meet again at 9.00 am tomorrow.

(The House then adjourned at 03.17 pm  to meet again at 9.00 am i.e. Thursday, the 11th March, 2010)